Dwaraka

నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

బుధవారం | 24 జనవరి 2018 | హైదరాబాద్

సంపుటి 11 | సంచిక 89 | పేజీలు 12+12+12 | వెల: రూ. 5.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, శిశిర రుతువు, మాఘ మాసం, శుక్ల పక్ష తిథి : షష్ఠి మ.12.36, రేవతి తె.4.59, వర్జ్యం సా.4.58 నుంచి 6.34 వరకు

రాహుకాలం: మ.3.00 నుంచి 4.30 వరకు; దుర్ముహూర్తం: ఉ.8.24 నుంచి 9.12 వరకు, తిరిగి రా.10.46 నుంచి 11.36 వరకు, సూర్యోదయం : ఉ.6.53 గం; సూర్యాస్తమయం: సా. 6.02 గం.

అపార అవకాశాలు

మా ఆర్థిక వ్యవస్థ భేష్



దావోస్ వేదికపై భారత ప్రధాని

• 20 ఏళ్ల తరువాత ప్రపంచ ఆర్థిక సదస్సులో భారత ప్రధాని • ఇప్పుడు ఇండియా ఆర్థిక వ్యవస్థ 6 రెట్లు పెరిగిందన్న మోడీ • 1997లో భారత ప్రధాని దావోస్ వచ్చారు • అప్పట్లో భారత ఆర్థిక వ్యవస్థ 400 బిలియన్ డాలర్లుగా ఉండేది • గడచిన రెండు దశాబ్దాల్లో ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు • మానవ సమాజాన్ని సరైన మార్గంలో నడిపించడం మనందరి ముందున్న సవాల్ • మనమంతా భూమిపుత్రులమనే మాటను గుర్తు పెట్టుకోవాలి • సైబర్ పరిజ్ఞానం చెడు పనులకు వినియోగించకూడదు • భారత్ ఎప్పుడూ శాంతినే కోరుకుంటుందని పునరుద్ఘాటన • వసుధైక కుటుంబం అనేది భారతీయ తాత్విక చింతన • సమ్మిళిత అభివృద్ధి అనేది భారతీయుల ఆశయం • దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సులో ప్రధాని మోడీ



దావోస్: దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రసంగించారు. 20 ఏళ్ల తరువాత ప్రపంచ ఆర్థిక సదస్సులో భారత ప్రధాని మాట్లాడడం ఇదే తొలిసారి. మానవ సమాజాన్ని సరైన మార్గంలో నడిపించడం మనందరి ముందున్న సవాల్ అని అన్నారు. ప్రపంచ దేశాలు అభివృద్ధి పథంలో పయనించేలా ఈ సదస్సు దోహద పడు తుందని చెప్పారు. పరస్పర ఆధారిత సమాజ అభివృద్ధిలో ఆర్థిక వేదిక సదస్సు చుక్కానిలా వ్యవహరిస్తోందని వ్యాఖ్యానించారు. గడచిన రెండు దశా బ్దాల్లో ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని మోడీ అన్నారు. సాంకేతి కంగా ఎంతో అభివృద్ధి జరిగి, ఇంటర్నెట్, బిగ్ డేటాలతో ప్రపంచమంతా అనుసంధానమవుతోందని అన్నారు. మన మాట, పని అన్ని విషయాలను సాంకేతికత ప్రభావితం చేస్తోందని చెప్పారు. 1997లో భారత ప్రధాని దావోస్ వచ్చారని, అప్పట్లో భారత ఆర్థిక వ్యవస్థ 400 బిలియన్ డాలర్లుగా ఉండేదని తెలిపారు. ఇప్పుడు దాదావు ఆరు రెట్లు పెరిగిందని అన్నారు. భిన్నమతాలు, సంస్కృతులు, భాషలు

మిగతా 6లో

అరుదైన కలయిక



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఎకనామిక్ ఫోరంలో తెలుగు నేతలు సందడి చేశారు. కనిపించిందే తడవుగా నవ్వుతూ ఒకరినొకరు సరదాగా పలకరించుకున్నారు. అనంతరం కెమెరాలకు పోజులిచ్చారు. ముఖ్యంగా ప్రాంతాలు విడిపోయిన తర్వాత తమ తమ రాష్ట్రాల్లో ఒకరినొకరు పలకరించుకునేందుకు కూడా తీరికలేనంతగా గడిపేస్తున్న వారు ఓ సుదూర ప్రాంతంలోని వేదిక ద్వారా తారసపడటంతో వారి మధ్య నవ్వులు విరిశాయి. యోగక్షేమాల సమాచారం బదిలీ అయింది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ తనయుడు మంత్రి తారక రామారావు (కేటీఆర్) డబ్ల్యూఈఎఫ్‌లో ప్రధాన ఆకర్షణగా కనిపించారు. వారు ఒకరినొకరు పలకరించుకొని కబుర్లు పెట్టుకుంటూ ఫొటోలకు పోజులిచ్చారు. అంతేకాదు, నారా చంద్రబాబు తనయుడు లోకేశ్, ఎంపీ గల్లా జయదేవ్ కూడా కేటీఆర్‌ను కలిసి సరదాగా ఫోటోలు దిగారు.

బాధ్యతలు స్వీకరించిన రావత్



11లో

నిఫ్టీ 11 / సెన్సెక్స్ 36 వేలు

భారత స్టాక్ మార్కెట్ ఆల్‌టైం రికార్డు



5లో

• తొలిసారిగా 11 వేల మార్క్‌ను తాకిన నిఫ్టీ • ఉత్సాహంగా పెట్టుబడులు పెడుతున్న విదేశీ ఇన్వెస్టర్లు • 36 వేల మార్క్‌ను దాటి ముందుకు వెళుతున్న సెన్సెక్స్ • రికార్డులను తిరగరాస్తున్న దేశీయ సూచీలు • ఆనందంలో మదుపర్లు • ఆరంభం నుంచే లాభాల జోరు

ఎంపి గవర్నర్‌గా ఆనంది బెన్



11లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

'తెలంగాణ'ను పరిచయం చేస్తా

• తొలిసారి దావోస్ సదస్సులో తెలంగాణ రాష్ట్రం • రాష్ట్రం తరపున ప్రసంగించిన ఐటీ మంత్రి కేటీఆర్ • ప్రారంభ ప్లీనరీలో మాట్లాడిన మంత్రి • ప్రముఖ కంపెనీలతో భేటీ



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః అయిదు రోజుల పాటు దావోస్లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సమావేశాల్లో తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచానికి పరిచయం చేస్తానని తెలంగాణ పరిశ్రమలు, ఐటి, మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు తెలిపారు. మంగళవారంనాడు జరిగిన ప్రారంభోత్సవ ప్లీనరీ సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీతో పలు దేశాల అధినేతలు, రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ప్రపంచంలోని ప్రముఖ కంపెనీల సియివోలు, చైర్మన్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మంగళవారం నుంచి 26 వ తేది వరకు జరగనున్న ఈ సమావేశాల్లో మంత్రి కేటీఆర్ పలు సెషన్లలో ప్రసంగించనున్నారు. 25న జరగనున్న సెషన్ లో 'లెవెరేజింగ్ డిజిటల్ టు డెలివర్ వాల్యూస్ టు సొసైటీ' అంశంపైన కేటీఆర్ ప్రసంగిస్తారు. దీంతోపాటు అదే రోజు కేంద్ర మంత్రి సురేష్ ప్రభు పాల్గొననున్న రౌండు టేబుల్ కాన్ఫరెన్సు సమావేశంలో 'ప్రమోటింగ్ డిజైన్ ఇన్ ఇండియా' అనే అంశంపైన మాట్లాడతారు. తెలంగాణ ఏర్పడిన మూడున్నరేళ్లలో వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సదస్సులకు అహ్వానం తెలంగాణ రాష్ట్రానికి వస్తున్నప్పటికీ, ఈ సారి తొలిసారిగి


మిగతా 6లో

పవన్ కల్యాణ్, కేసీఆర్ మధ్య

లోపాయకారి ఒప్పందం

కాంగ్రెస్ సీనియర్ నేత విహెచ్ ఆరోపణ

• అంతా బాగుంటే రాజకీయాల్లోకి ఎందుకు • పవన్‌కు వీహెచ్ ప్రశ్న



హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలుగు రా ష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, కేసీఆర్‌లు, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌తో లోపా య కారి సర్దుబాటు చేసుకున్నారని కాంగ్రెస్ సీని యర్ నేత, ఏఐసీసీ కార్యదర్శి వీహెచ్ ఆరోపి ంచారు. మంగళవారం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ కోసం పోరాడిన వారిని ప్రజల్లోకి వెళ్లనీయడం లేదని, అదే తెలంగాణ ఉద్యమాన్ని వ్యతిరేకించిన వారికి మా త్రం రెడ్‌కార్పెట్ వేస్తున్నారని విమర్శించారు. ఎమ్మార్పీఎస్ జాతీయాధ్యక్షుడు మందకృష్ణమాదిగ, టీ-జాక్ చైర్మన్ కోదండరామ్‌లను ప్రజల్లోకి వెళ్లకుండా అడ్డుకోవడానికి వారేమైనా తెలంగాణ ద్రో హులా? అని వీహెచ్ ప్రశ్నించారు. తెలంగాణలో అంతా బాగుంటే పవన్‌కళ్యాణ్ యాత్ర చేయడం దేనికని నిలదీశారు. చంద్రబాబు, కేసీఆర్‌తో పవన్ సర్దుబాటు చేసుకుని, రెండు రాష్ట్రాల్లో రాజకీయయాత్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.

అంతే ఇంతే!



డబుల్ బెడ్‌రూం ఇండ్లు, రైతు ఆత్మహత్యలు, మూడెకరాల భూమిపై సర్కార్‌ను ప్రశ్నించకుంటే ఆయన్ని చలోరే చల్ అందాం!

కోస్తాలో జగన్ అడుగు

• చిత్తూరు దాటి నెల్లూరులోకి ప్రవేశించిన జగన్ పాదయాత్ర • ప్రజల ఘన స్వాగతం! • పునబాక వద్ద నెల్లూరులోకి ప్రవేశించిన జగన్ • పూలవర్షం కురిపించిన ప్రజలు

హైదరాబాద్: దాదావు 70 రోజులుగా సాగుతున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ ప్రజా సంకల్పయాత్ర ఈ ఉదయం నెల్లూరు జిల్లాలోకి ప్రవేశించింది. శ్రీకాళహస్తికి సమీపంలోని పెళ్లకూరు మండలం వునబాక వద్ద జగన్ పాదయాత్ర నెల్లూరు జిల్లాలోకి ప్రవేశించగా, ప్రజల నుంచి అపూర్వ స్వాగతం లభించింది. జగన్ పై ప్రజలు పూలవర్షం కురిపి ంచారు. 70 రోజుల క్రితం కడప జిల్లా ఇడుపులపాయలో ప్రారంభమైన జగన్ యాత్ర, ఆపై కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాల్లో దాదావు 900 కిలోమీటర్లకు పైగా సాగింది. ప్రజలతో మమేకమవుతూ, వారి సమ స్యల గురించి తెలుసుకుంటూ, ప్రతి రోజూ బహిరంగ సభల్లో ప్రసం గాలు చేస్తున్న ఆయన, వీలు చిక్కినప్పుడల్లా, చంద్రబాబు ప్రభుత్వంపై విమ ర్శల వర్షం కురిపిస్తూనే ఉన్నారు. మరో ఏడాదిలో రాజన్న రాజ్యం వస్తుం దని జగన్ భరోసా ఇస్తున్నారు. 45 ఏళ్లు నిండిన పేదలకు రూ. 2 వేలు పింఛన్, సంపూర్ణ మద్య నిషేధం దిశగా అడుగులు తదితర హామీలను 'నవరత్నా లు'గా ప్రకటించారు. కాగా, జగన్ పాదయాత్ర, నెల్లూరు జిల్లాలో సుమా రు 20 రోజులకు పైగా సాగనుందని పార్టీ వర్గాలు వెల్లడించాయి.



జిఎస్‌టితో ఉపాధి

ఉద్యోగాలు పెరుగుతాయన్న వెంకయ్య నాయుడు

• జీఎస్టీతో పన్ను చెల్లింపులు పెరుగుతాయి • దేశమంతా ఒకే పన్ను విధానం • ప్రతి పౌరుడు పన్ను చెల్లించడం బాధ్యతగా భావించాలి • మూడేళ్లలో భారత్ వృద్ధిరేటు చైనాను మించి పోతుంది • 60శాతం ఉన్న యువతీ, యువకులకు ఉపాధి కల్పించాలి • బ్లాక్ ఎంతో వైట్ ఎంతో తేల్చాల్సింది రిజర్వు బ్యాంకే • ఉపరాష్ట్రపతి వెంకయ్య

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః దేశ స్వాతంత్ర్యం అనంతరం ప్రభుత్వం తీసుకున్న అతిపెద్ద పన్ను సంస్కరణగా 'వస్తు సేవల పన్ను (జీఎస్టీ)వల్ల పన్ను చెల్లింపులు పెరుగుతాయని ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు అన్నారు. జీఎస్టీ వల్ల రాష్ట్రాలు వేసే అనేక రకాల పన్నులూ, కేంద్రం వేసే పన్నుల స్థానంలో దేశమంతా ఒకే పన్ను చెల్లించే వ్యవస్థ ఏర్పడిందని ఆయన అన్నారు. మంగళవారంనాడు 'ఫైనాన్స్,టాక్సేషన్, మార్కెటింగ్' రంగాలలో సమకాలీన వసూళ్లు' అన్న అంశంపై నగరంలోని కేశవమెమోరియల్ విద్యాసంస్థలో ఏర్పాటు చేసిన రెండు రోజుల జాతీయ స్థాయి సెమినార్‌ను ప్రారంభించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొంభైయవ దశాబ్ధంలో వచ్చిన సరళీకరణ వల్ల మన

మిగతా 6లో

సూర్య
హైదరాబాద్
బుధవారం
24 జనవరి 2018
2

రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వస్తే
మత్స్యకారులకు రిజర్వేషన్లు కల్పిస్తాం

విశాఖ ఇన్ చార్జ్ విజసాయిరెడ్డి

విశాఖపట్నం,సూర్యబ్యూరో: రాష్ట్రంలో మత్స్యకారులకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పిస్తామని వైసీపీ సీనియర్ నాయకుడు, విశాఖ ఇన్ఛార్జి విజయ్‌సాయిరెడ్డి పేర్కొన్నారు. మత్స్యకారుల ఎస్టీ సాధనసమితి ఆధ్వర్యంలో జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద మత్స్యకారులు నిర్వహిస్తున్న రిలే దీక్షల శిబిరాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి తీసుకువస్తే ఎస్టీ, ఎస్సీలు మాదిరిగా మత్స్యకారులకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

మద్దతుగా వైసీపీ నేతలు విజయసాయిరెడ్డి,ధర్మాన

తమను ఎస్టీ జాబితాలో చేర్చాలంటూ జిల్లాలో మత్స్యకారులు రిలే దీక్షలు చేపట్టారు. వీరి దీక్షకు వైసీపీ నేతలు విజయసాయిరెడ్డి, ధర్మాన ప్రసాదరావు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్స్యకారులకు మెరుగైన రిజర్వేషన్ల కోసం పార్లమెంట్‌లో పోరాడతామని విజయసాయిరెడ్డి చెప్పారు. ఎస్టీ జాబితాలో చేర్చే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. మత్స్యకారుల పట్ల సీఎం చంద్రబాబు అవహేళనగా మాట్లాడటం దారుణమని, మత్స్యకారుల పట్ల సీఎం ద్వేషం బయటపడిందని ధర్మాన అన్నారు.

రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు

సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు సీతారాం

పోలవరం,సూర్యబ్యూరో: భీమవరంలో జరిగే సీపీఎం రాష్ట్ర 25వ మహాసభ సమస్యలపై పోరాట వేదిక కానుందని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు సీతారాం అన్నారు. మంగళవారం పోలవరంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఫిబ్రవరి 10, 11, 12 తేదీల్లో జరిగే ఈ సభల్లో రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి పోరాటాలు రూపొందించనున్నామని ఆయన పేర్కొన్నారు.

ఆంధ్రా, తెలంగాణ వేరు కాదు

- తెలుగు తల్లికి ఆఖరి శ్వాస వరకు రుణపడి ఉంటా
- తెలుగు రాష్ట్రాల్లో బాధ్యతతో కూడిన రాజకీయాలు చేస్తా
- అవినీతికి వ్యతిరేకంగా పోరాటం
- ఆంధ్రా జన్మనిస్తే తెలంగాణ పునర్జన్మనిచ్చింది
- తెలంగాణ ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటానికి సిద్ధం
- కేసీఆర్ అంటే నాకు చాలా ఇష్టం
- తెలంగాణ నాలుగేళ్ల పసిబిడ్డ
- కరీంనగర్‌లో పార్టీ కార్యకర్తల సమావేశంలో పవన్ కల్యాణ్

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో నిబద్ధత, బాధ్యతతో కూడిన రాజకీయాలు చేస్తానని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. అవినీతికి వ్యతిరేకంగా జనసేన పార్టీ పోరాటం చేస్తుందని వెల్లడించారు. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల కార్యకర్తలతో పవన్ సమావేశమయ్యారు. కరీంనగర్‌లోని శుభం గార్డెన్స్‌లో జరిగిన ఈ సమావేశంలో పవన్ ప్రసంగించారు. తెలంగాణ నేల తల్లికి ఆఖరి శ్వాస వరకు రుణపడి ఉంటానని అన్నారు. ఏ పార్టీ లైనా సిద్ధాంతాలు లేకుండా ముందుకు వెళ్లలేవని.. జనసేన సిద్ధాంతాలను ఏడు సిద్ధాంతాలుగా విభజించామని పేర్కొన్నారు. కులాలను కలిపే ఆలోచనా విధానం అనేది పార్టీ సిద్ధాంతమని వెల్లడించారు.

తెలంగాణా అంటే ఇష్టం, ప్రేమ: ఏ ఒక్కరితో శత్రుత్వం పెట్టుకోదలుచుకోలేదని చెప్పారు. పవన్ ప్రసంగం ఆయన మాటల్లోనే.. నేను పెరిగింది ఎక్కువగా తెలంగాణలోనే. తెలంగాణ భావోద్వేగం నాలో ఉంది కనుకే.. తెలంగాణ అంటే చాలా ఇష్టం.. ప్రేమ.. ప్రాణం కూడా. తెలంగాణ యాస, భాష, సంస్కృతిని నా సినిమాల్లో ప్రోత్సహిస్తా. సంస్కృతికి గౌరవం ఇవ్వకపోతే ఎవరికైనా బాధ కలుగుతుంది. తెలంగాణ యాస, భాషను గౌరవించి ఉనికిని బలంగా చాటిచెప్పాలి. బతుకమ్మ, సమ్మక్కసారలమ్మ, సదర్ ఉత్సవాలను కాపాడుకోవాలి. ఆంధ్రా, తెలంగాణ వేరు కాదు. దేశం కోసమే నా తాపత్రయం. తెలంగాణను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్క నాయకుడిపై ఉంది. తెలంగాణ ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటానికి సిద్ధం. సమస్యలు తెలియజేస్తా.. పరిష్కారం చూపిస్తా. అవినీతి లేని సమాజం కోసం యువత సిద్ధం కావాలి.

మడమ తిప్పే మనిషిని కాను: నేను మడమ తిప్పే మనిషిని కాదు. మాట ఇస్తే తిరిగి వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు. జనసేనను వేరే పార్టీలో విలీనం చేయాల్సి వస్తే నేను మీ ముందు ఎలా ఉంటాను. 2019లో తెలంగాణలోనూ జనసేన పార్టీ పోటీ చేస్తుంది. తెలంగాణ యువత, ఆడపడుచుల ఆకాంక్షే.. జనసేన ఆకాంక్ష. తెలంగాణ ఆశయాల కోసం జనసేన నిలబడుతుంది. నాకు అండగా ఉండండి. మీ కుటుంబంలో ఒకడిగా చూడండి. నాకు పునర్ జన్మ ఇచ్చిన తెలంగాణ తల్లికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నా అని పవన్ కల్యాణ్ అన్నారు



కేసీఆర్ అంటే నాకు చాలా ఇష్టం కరీంగనర్: కాంగ్రెస్ నేతలంతా నా అన్నదమ్ములేనని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. తెలంగాణ నాలుగేళ్ల పసిబిడ్డ అని ఆయన చెప్పారు. .తెలంగాణను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని, తెలంగాణను జాగ్రత్తగా కాపాడాలనే ఆచితూచి మాట్లాడతానన్నారు. కేసీఆర్ అంటే నాకు చాలా ఇష్టమని పవన్ చెప్పారు. రాజకీయాల్లో ఉండి ప్రజల కోసం పోరాడేవారిని ప్రేమిస్తానని చెప్పారు. ప్రపంచ తెలుగుమహాసభల సందర్భంగా ఆంధ్రవారిని పిలవలేదని బాధ కలిగింది. తెలంగాణ కవులు, కళాకారుల ఉనికిని గట్టిగా చాటాలనే ఆంధ్రా కవులను తెలుగు మహాసభలకు పిలవలేదనుకుంటా. తెలంగాణ, ఏపీలో ప్రత్యేక పరిస్థితులు ఉన్నాయి. నిజమైన అభివృద్ధి, అవినీతి రహిత సమాజం ఒకరోజులో సాధ్యంకాదు. పాతికేళ్ల సుదీర్ఘ యుద్ధానికి అందరూ సిద్ధం కావాలి. మీ వెంట నేనున్నా... మాట ఇస్తే వెనక్కి తగ్గను. 2019 ఎన్నికల్లో తెలంగాణలో జనసేన పోటీ చేస్తుంది. తెలంగాణ ఆడబిడ్డల ఆకాంక్షే... జనసేన ఆకాంక్ష. తెలంగాణ యువత నాకు అండగా నిలబడాలి. నాకు డబ్బు అవసరం లేదు. ప్రజా అభిమానాన్ని మించిన సంపద ఏదీ లేదు అని పవన్ కల్యాణ్ వివరించారు.

ఆంధ్రా జన్మనిస్తే తెలంగాణ పునర్జన్మనిచ్చింది: ఆంధ్రా నాకు జన్మనిస్తే తెలంగాణ పునర్జన్మనిచ్చిందన్నారు. కొండగట్టు ఆంజనేయుడు నన్ను కాపాడారని పవన్ గుర్తుచేశారు. తెలంగాణ నేలతల్లికి జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. జై తెలంగాణ అంటే ఒళ్లు పులకరిస్తుందని పవన్ అన్నారు. వందేమాతరం లాంటి నినాదమే జై తెలంగాణ అని ఆయన వ్యాఖ్యానించారు.



పవన్ బసచేసిన హోటల్ వద్ద ఉద్రిక్తత

జనసేన అధినేత పవన్‌కల్యాణ్ బసచేసిన హోటల్ వద్దకు పెద్దసంఖ్యలో అభిమానులు తరలివస్తున్నారు. దీంతో ఈ ఉదయం అభిమానుల మధ్య తోపులాట చోటు చేసుకుంది. ఈ కారణంగా హోటల్ అద్దాలు పగిలాయి. సిబ్బందికి గాయాలయ్యాయి. దీంతో అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. పవన్‌కు భద్రత కల్పించాల్సిన వ్యక్తిగత భద్రతా సిబ్బంది తక్కువగా ఉండటంతో అభిమానులను నిలువరించలేకపోతున్నారు. హోటల్ నుంచి పవన్ రేకుర్తిలోని శుభం కల్యాణమండపంలో జరిగే కార్యకర్తల సమావేశానికి బయలుదేరివెళ్లారు.

జాతీయ పండుగగా గుర్తించడంలో కేంద్రం నిర్లక్ష్యం

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి



హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ కుంభమేళగా ప్రసిద్ధిగాంచిన మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తించాలని కేంద్రానికి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి విమర్శించారు. మేడారం జాతరకు ఒక్క తెలంగాణ నుంచే కాకుండా పొరుగు రాష్ట్రాల నుంచి కూడా లక్షలాది భక్తులు తరలివస్తున్నారని చెప్పారు. భక్తుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు కడియం శ్రీహరి తెలిపారు. మేడారం జాతర ఏర్పాట్లును మంత్రులు కడియం శ్రీహరి, చందూలాల్, ఇంద్రకరణ్‌రెడ్డి, మహేందర్‌రెడ్డిలు మంగళవారం పరిశీలించారు. అనంతరం ఐటీడీఏ అతిథిగృహంలో అధికారులతో సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ మేడారంలో శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ట్రైబల్ మ్యూజియం, హరిత కాటేజీలు నిర్మించినట్లు చెప్పారు. అదేవిధంగా తాత్కాలిక గుడారాలను ప్రజలకు అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు. ఈ నెల 26 నాటికి మేడారం పనులన్నీ పూర్తవుతాయన్నారు.

దళితులను మోసం చేయడానికి ప్రభుత్వంపై జగన్ దుష్ప్రచారం

మంత్రి జవహర్



అమరావతి,సూర్యబ్యూరో: ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌పై మంత్రి జవహర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితులను మోసం చేయడానికే ప్రభుత్వంపై జగన్ దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. వైఎస్ కుటుంబానికి చంద్రబాబు కుటుంబానికి అసలు పోలికే లేదన్నారు. నారావారిపల్లెలో చంద్రబాబు తన సొంత భూములను ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలకు ఇచ్చారని పేర్కొన్న మంత్రి దళితులను బెదిరించి వారి భూములను లాక్కున్న చరిత్ర వైఎస్‌ది అని వ్యాఖ్యానించారు. ఇడుపులపాయ ఎస్టేట్‌లోని అసైన్డ్ భూములను దళితులకు అప్పగించాలని జగన్‌ను డిమాండ్ చేశారు. జగన్ దళితులకు క్షమాపణలు చెప్పిన తరువాతే వారి గురించి మాట్లాడాలన్నారు. అసైన్డ్ భూముల బదిలీచట్టాన్ని సవరించింది వైఎస్ కాదా అని మంత్రి జవహర్ ప్రశ్నించారు

రాష్ట్ర ప్రజలు జగన్‌ను నమ్మే స్థితిలో లేరు

మంత్రి అచ్చెన్నాయుడు



శ్రీకాకుళం,సూర్యబ్యూరో: వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. మంగళవారం మంత్రి మాట్లాడుతూ జగన్ పాదయాత్రకు స్పందన లేకపోవడంతో ఇప్పుడు ప్రత్యేకహోదా జపం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రత్యేకహోదా ఇస్తే బీజేపీతో కలిసి పోటీ చేస్తామన్న జగన్.. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికలప్పుడు ఎందుకు మాట్లాడలేదని అచ్చెన్నాయుడు ప్రశ్నించారు. జగన్‌కు స్థిరత్వం విలువలు రాజకీయ లక్షణాలు లేవని, రాష్ట్ర ప్రజలు జగన్‌ను నమ్మే స్థితిలో లేరని మంత్రి అన్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ పాదయాత్ర చేయడం తప్పేమీ కాదని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు.

కాపులను బీసీల్లో చేర్చడం సంతోషమే బీసీలుగా ఆమోదించడానికి ప్రభుత్వం చర్యలు

కాపు ఉద్యమ నేత,మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం



ప్రకాశం,సూర్యబ్యూరో: కాపులను బీసీల్లో చేర్చడం సంతోషమే అయినప్పటికీ పూర్తి స్థాయిలో బీసీలుగా ఆమోదించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టా లని కాపు ఉద్యమ నేత, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం అన్నారు. మంగళ వారం ప్రకాశం జిల్లా, వేటపాలెం మండలం పందిళ్లపల్లిలో ఇటీవలే రోడ్డు ప్రమాదానికి గురైన చీరాల ఎమ్మెల్యే ఆమంచి కృష్ణ మోహన్ సోదరుడు స్వాములును పరామర్శించారు. అనంతరం ముద్రగడ మీడియాతో మాట్లాడు తూ రాష్ట్ర ఉద్యోగాలతో పాటుగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలోనూ కాపులకు బీసీ రిజర్వేషన్లు పొందేలా ప్రభుత్వం కేంద్రానికి సిఫార్సు చేయాలని అన్నారు.

సీఎం అంటే కామన్ మ్యాన్ పవన్ తెలుగు ప్రజలకు కామన్ మ్యాన్

జనసేన అభిమాని వివరణ

విశాఖపట్నం,సూర్యబ్యూరో: జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను సీఎం అని అంటున్నారని, ఎందుకలా అంటున్నారంటే సీఎం అంటే కామన్ మ్యాన్ అని కామన్ మ్యాన్‌కు సంబంధించి ప్రతిఒక్క సమస్యపై స్పందిస్తున్నారని, అందుకే పవన్ తెలుగు రాష్ట్రాల ప్రజలకు కామన్ మ్యాన్ (సీఎం) అని జనసేన అభిమాని ఒకరు వివరణ ఇచ్చారు. మంగళవారం పవన్ అభిమాని మాట్లాడుతూ పవన్ రాజకీయ యాత్రపై స్పందించిన ప్రజారాజ్యం (పీఆర్పీ) పార్టీకి యువరాజ్యం తరపున పవన్ కల్యాణ్ తన ప్రచారంలో వెనుకనెట్టేయబడ్డ తెలంగాణ, అణగదొక్కబడుతున్న తెలంగాణ అని మొదట అన్నది పవన్ అని అన్నారు. ఈ విషయం ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోవాలని ఆయన అన్నారు. తెలంగాణ ఇచ్చినందుకు పవన్ 11 రోజులు భోజనం మానేయలేదని, రాష్ట్ర విభజన తీరుకు నిరసనగా ఆయన అన్నం తినలేదని తెలుగు రాష్ట్రాల ప్రజలు ఈ విషయం తెలుసుకోవాలని అభిమాని పేర్కొన్నారు. జనసేన పార్టీ ఎన్నికల్లో పోటీ చేయొచ్చు చేయకపోవచ్చు కొన్ని స్థానల్లోనే పోటీ చేయవచ్చు కానీ ప్రజల సమస్యలు తెలుసుకుని ప్రభుత్వాలకు తెలియజేసే పార్టీ ఏదైనా ఉందా? అని అభిమాని ప్రశ్నించారు. 42 పార్టీలున్న కేరళలోనే ఎన్ని సమస్యలు ఉన్నా ఇప్పటి వరకు ఏ పార్టీ స్పందించలేదని అన్నారు. సమస్యలపై ప్రశ్నించే పార్టీ ఏదైనా ఉందంటే అది జనసేన పార్టీ అని ఆయన అన్నారు. దానికి ఇప్పుడు కొత్త తరహాగా యువతను మమైకం చేసి, అధికారం కోసం కాకుండా, సమస్యలపై స్పందించాలని పవన్ మొదటి నుంచి చెబుతూ వస్తున్నారని ఆ అభిమాని పేర్కొన్నారు.

పోలమాంబ ఉత్సవాలు ప్రారంభం

అమ్మవారిని దర్శించుకున్న మంత్రి సుజయ్ కృష్ణ

మక్కువ,సూర్యబ్యూరో: మక్కువ మండలం శంభర గ్రామంలో పోలమాంబ ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. జాతరలో ప్రధాన ఘట్టమైన తిరుమానోత్సవం మంగళవారం ఘనంగా ప్రారంభమవ్వనుంది. గ్రామ పురవీధుల్లో తిరుమాను అట్టహాసంగా సాగింది. పార్వతీపురం ఐటీడీఏ పీవో లక్ష్మీ, ఆర్డీవో సుదర్శన దొర, ఏఎస్పీ దీపికల ఆధ్వర్యంలో ఏర్పాట్లు సాగుతున్నాయి. గనుల శాఖామంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈయన వెంట పార్వతీపురం ఎమ్మెల్యే చిరంజీవులు, పలువురు నాయకులు పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేపట్టారు. బుధవారంతో ఉత్సవాలు ముగియనున్నాయి. తెలుగు రాష్ట్రాలతో పాటు ఒడిస్సా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు చెందిన భక్తులు దర్శించుకున్నారు.

కార్యకర్తలకు రమణ భరోసా

ఘనంగా లోకేశ్ పుట్టినరోజు వేడుకలు



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: తెలంగాణాలో తెలుగుదేశం పార్టీని పూర్వవైభవం దిశగా తీసుకొచ్చేందుకు ప్రతి కార్యకర్త, ప్రతి నాయకుడు కంకణం కట్టుకొని పనిచేయాలని టీడీపీ తెలంగాణ పార్టీ అధ్యక్షుడు ఎల్.రమణ పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ ట్రస్ట్‌భవన్‌లో తెలంగాణ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు నాలుగో విడత శిక్షణా శిబిరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ టీడీపీ అధ్యక్షుడు ఎల్. రమణ, సీనియర్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన రమణ.. అధినేత చంద్రబాబు ఆదేశాల మేరకు పార్టీ బలోపేతానికి కృషిచేద్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రజాసమస్యలపై నిరంతరం పోరాడుదామన్నారు. పొత్తుల గురించి ఎన్నికలప్పుడే ఆలోచిద్దామని కార్యకర్తలనుద్దేశించి చెప్పారు. కార్యకర్తలు అధైర్యపడాల్సిన అవసరం లేదని.. భవిష్యత్ అంతా టీడీపీదేనన్నారు. పార్టీలో కీలకపదవులు అనుభవించి తమ భవిష్యత్‌కోసం వేరే పార్టీలలోకి వెళ్తున్న నాయకులను ఏ మాత్రం పట్టించుకోవద్దని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. పార్టీ ప్రారంభించిన పల్లెపల్లెకు తెలుగుదేశం కార్యక్రమంలో ప్రతి కార్యకర్త పాల్గొని తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధితో పాటు ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని కోరారు.

ఘనంగా లోకేశ్ బర్త్‌డే : తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ పుట్టిన రోజును తెలంగాణ తెలుగుదేశం పార్టీ నేతలు ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.రమణ కేక్‌కట్‌చేసి పుట్టిన రోజు వేడుకలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీకి చెందిన సీనియర్‌నేతలు పాల్గొన్నారు.

స్వామిగౌడ్‌తో నేపాల్ ప్రతినిధుల బృందం భేటీ

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: శాసనమండలి ఛైర్మన్ స్వామిగౌడ్‌తో నేపాల్ ప్రతినిధుల బృందం భేటీ అయింది. భేటీ సందర్భంగా స్వామిగౌడ్ నేపాల్ ప్రతినిధుల బృందానికి తెలంగాణ ప్రభుత్వ పనితీరును, కౌన్సిల్లో జరిగే చర్చల వివరాలను, చట్ట సభలు సమర్థంగా పనిచేస్తున్న తీరును వివరించారు. నేపాల్ నుంచి అధ్యయన బృందం తెలంగాణకు రావడం సంతోషకరమన్నారు. బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించి దేశంలోనే తెలంగాణను నెం.1గా నిలుపుతామన్నారు. 60 ఏళ్లుగా సమైక్యరాష్ట్రంలో ఎంతో కోల్పోయినట్లు చెప్పిన మండలి ఛైర్మన్ అందరి ఆకాంక్షలు నెరవేర్చేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని వెల్లడించారు. బాల్య వివాహాలు అరికట్టేందుకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు ఉపయోగపడుతున్నాయన్నారు. త్వరలోనే నేపాల్లో పర్యటించి అక్కడి పరిస్థితులు అధ్యయనం చేస్తామని స్వామిగౌడ్ పేర్కొన్నారు.



తెలంగాణపై నేపాల్ బృందం ప్రశంసలు

తెలంగాణ అభివృద్ధిపై నేపాల్ ప్రతినిధుల బృందం ప్రశంసలు కురిపించింది. రాష్ట్ర పర్యటన సందర్భంగా నేపాల్ బృందం రాష్ట్రంలో అమలౌతున్న ప్రభుత్వ విద్యావిధానాన్ని పరిశీలించింది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, ఉపాధ్యాయుల బోధనా పద్దతులు అద్భుతంగా ఉన్నాయని కొనియాడింది. బాలకార్మిక వ్యవస్థ, బాల్య వివాహాలు రూపుమాపడానికి తెలంగాణ ప్రభుత్వం పెట్టుకున్న లక్ష్యాలు త్వరగా నెరవేరాలని ఆకాక్షించింది. తెలంగాణలో విద్యావ్యవస్థ పటిష్టతకు తీసుకున్న కార్యక్రమాలను నేపాల్‌లో అమలు చేయాలని కోరనున్నట్లు నేపాల్ ప్రతినిధులు పేర్కొన్నారు.

ఎన్నికల్లోపు ప్రత్యేక హోదా వస్తే,
రహస్య ఒప్పందం ఆరోపణలు నిజమైనట్టే

- జగన్, బీజేపీ కలిస్తే మంచో, చెడో కాలమే నిర్ణయిస్తుంది
- మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్

హైదరాబాద్,సూర్యబ్యూరో: వైసీపీ అధినేత వైఎస్ జగన్, ఓ జాతీయ చానల్‌కు ఇంటర్వ్యూ ఇస్తూ చేసిన వ్యాఖ్యలు తనలో ఎన్నో అనుమానాలను రేకెత్తించాయని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ వ్యాఖ్యానించారు. బీజేపీకి మద్దతు గురించి జగన్ వ్యూహాత్మకంగా మాట్లాడినట్టు తనకు కనిపించిందని మంగళవారం మీడియాతో ఆయన అన్నారు. ఏపీకి ప్రత్యేక హోదాను మోదీ ఇవ్వబోరన్న ఉద్దేశంలో జగన్ ఉన్నట్టుగా కనిపించలేదని అభిప్రాయపడ్డ ఆయన, 2019 ఎన్నికల్లోపు రాష్ట్రానికి ప్రత్యేక హోదాను ప్రకటించి, ఆపై ఎన్నికలకు వైసీపీ తో కలసి బీజేపీ వెళ్లినట్లయితే, బీజేపీతో జగన్ రహస్య ఒప్పందం చేసుకున్నారన్న ఆరోపణలు నిజమైనట్టేనని భావించాల్సి వుంటుందని ఉండవల్లి పేర్కొన్నారు. ఇక జగన్, బీజేపీ కలిస్తే, ఏపీకి మంచి జరుగుతుందా? చెడు జరుగుతుందా? అన్న విషయాన్ని కాలమే నిర్ణయిస్తుందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీతో కలవలేని పరిస్థితిలో జగన్ ఉన్నాడని తెలిపిన ఆయన, ఆ పరిస్థితి కాంగ్రెస్ అధిష్ఠానం వైఖరి వల్లే వచ్చిందని వెల్లడించారు. విభజన హామీలు అమలు కావడం లేదని, అధికారంలోకి వచ్చిన నాలుగేళ్ల తరువాత చంద్రబాబు తెలుసుకున్నారని, ఇప్పుడు సుప్రీంకోర్టుకు వెళతానంటున్న ఆయన, ముందు రాష్ట్రానికి అన్యాయం ఎవరు చేశారన్న విషయాన్ని తేటతెల్లం చేయాలని డిమాండ్ చేశారు. దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఓ మాట ఇస్తే, దానిపైనే నిలబడే వ్యక్తని, ఆయన పోలికలే వైఎస్ జగన్ కూ వచ్చాయని కాంగ్రెస్ మాజీ నేత ఉండవల్లి అరుణ్ కుమార్ వ్యాఖ్యానించారు. ఆయన, జగన్ ఏదైనా చెబితే చేసి తీరుతారని అన్నారు. వైఎస్‌కు ఉన్న ఆ గుణమే, ఆయన్ను ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిపిందని తెలిపారు. పాదయాత్ర ప్రారంభించిన తరువాత, జగన్ కు ప్రజా మద్దతు అనూహ్యంగా పెరిగిపోయిందని అభిప్రాయపడ్డ ఆయన, సీఎం పదవిని చేపట్టేందుకు జగన్ కు పూర్తి అర్హతలు ఉన్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్ని విభాగాల్లోనూ విఫలమయ్యారని, బీజేపీతో పొత్తు పెట్టుకుని కూడా కీలకమైన ఏ ఒక్క విభజన హామీనీ ఆయన సాధించలేక పోయారని విమర్శలు గుప్పించారు. ప్రత్యేక హోదా, విశాఖకు రైల్వే జోన్ సహా ఎన్నో కీలక హామీలను కేంద్రం నెరవేర్చకపోయినా, చంద్రబాబు కిక్కురుమనడం లేదని నిప్పులు చెరిగారు. తాజాగా విడుదలైన ఓ నివేదికను గుర్తు చేస్తూ, ప్రజల మధ్య ఆర్థిక అంతరాలను తొలగించేందుకు చంద్రబాబు ప్రభుత్వం ఏమీ చేయడం లేదని ఆరోపించారు.

విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసిన సీఎం కేసీఆర్

- కేజీటూపీజీ హామీ ఏమైంది?
- ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలోను విఫలం
- టీ-పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణలో విద్యావ్యవస్థను ముఖ్యమంత్రి కేసీఆర్ సర్వనాశనం చేశారని టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్‌రెడ్డి మండిపడ్డారు. కేసీఆర్ హామీ ఇచ్చిన కేజీ టూ పీజీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. మంగళవారంగాంధీభవన్‌లో తెలంగాణ స్టేట్ టీచర్స్ ఫెడరేషన్ (టి.ఎస్.టి.ఎఫ్) డైరినీ, క్యాలెండర్ ఉత్తమ్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడటంలో కీలక పాత్ర పోషించిన టీచర్స్ సమస్యలను పరిష్కరించడాన్ని ముఖ్యమంత్రి మర్చిపోయారని ఆయన మండిపడ్డారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసేంతవరకు కాంగ్రెస్ వారికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఉద్యోగుల హెల్త్ కార్డులు పనిచేయకున్నా సర్కార్‌కు ఏమాత్రం పట్టడం లేదని ఉత్తమ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రతి ఉద్యోగికి కార్పొరేట్ వైద్యం అందిస్తామన్నారు. కేసీఆర్ అసమర్థత వల్లే ఇప్పటికీ ఖాళీలు భర్తీ కావడం లేదన్నారు. టీఆర్‌ఎస్



ప్రభుత్వం ప్రైవేటు రంగంలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించలేకపోయిందని, అందుకే కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నిరుద్యోగ భృతిని ఇవ్వాలని నిర్ణయించిందని ఉత్తమ్ తెలిపారు. రాష్ట్రంలో లక్షలాది మంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం నిరీక్షిస్తుంటే ఒక్క డిఎస్సీని కూడా వేయకుండా రాష్ట్ర ప్రభుత్వం తాత్సారం చేస్తోందని ఉత్తమ్ విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో దాదాపు రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉంటే ఇప్పటి వరకు కేవలం 7 వేల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేశారన్నారు. తెలంగాణ పోరాటంలో నిరుద్యోగులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారని వారంతా ఉద్యోగాల కోసం వేచి చూస్తుంటే కేసీఆర్ వారి జీవితాలతో చెలాగాటం ఆడుతున్నారని ఆయన విమర్శించారు. అలాగే మంగళవారం డిఎడ్ అభ్యర్థులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కలిసి తమ సమస్యల పరిష్కారానికి అసెంబ్లీలో చర్చించాలని వినతిపత్రం అందజేశారు. అలాగే ఓలా, ఉబర్ క్యాబ్ వల్ల తమకు ఉపాధి పోతుందని, పోలీసులు, ప్రభుత్వం తమను వేధిస్తోందని ఉత్తమ్‌ను కలిసి ఆటో డ్రైవర్లు వివరించారు. లైసెన్స్ ఫీజులను భారీగా పెంచారని, తగ్గించేందుకు ఒత్తిడి తీసుకురావాలని తెలంగాణ ఆటో వర్కర్స్ అసొసియేషన్ సభ్యులు కోరారు. ఈకార్యక్రమంలో టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ భట్టి విక్రమార్క, ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, ఫెడరేషన్ గౌరవాధ్యక్షులు మాజీ మంత్రి సునీతాలక్ష్మారెడ్డి, టిపిసిసి కోశాధికారి గూడురు నారాయణ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆసియా మౌలిక సదుపాయాల కల్పనకు ఆర్థికసాయం

(అమరావతి సూర్య ప్రతినిధి) : ఒకే పట్టణంలో నివసిస్తున్న వారిలో కొందరికి రక్షిత నీరు, మరికొందరికి భూగర్భజలాలు(పవర్ బోర్లు) పంపిణీ చేస్తూ పురపాలికలు చేతులు దులిపేసుకుంటున్నాయి. దీంతో ప్రజల్లో అసంత ప్తి వ్యక్తమవుతున్నా ఏం చేయలేని దుస్థితిలో ఇప్పటి దాకా పురపాలక సంఘాలు ఉంటున్నాయి. పట్టణం అంతటికీ ఒకేసారి రక్షిత నీళ్లు సరఫరా చేయటానికి సరిపడా నిధులు లేక అంచలంచెలుగా పైపులైన్ల నిర్మాణం చేపట్టి రక్షిత నీళ్లు అందిస్తామని చెప్పుకొంటూ వస్తున్న పాలకులకు తాజాగా తీపికబురు దక్కంది. ఇకమీదట ఇలాంటి వ్యత్యాసాలకు తావుండదు. ఒకేసారి పట్టణం మొత్తానికి రక్షిత నీటి సరఫరాకు ఎంత వ్యయం అవసరమో ఆమేరకు నిధులు తామిస్తామని అందుకు పట్టణం యూనిట్‌గా ఎంపిక చేయాలని కేంద్రం రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. ఈ పథకంలో భాగంగా ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 45 పురపాలక సంఘాలు ఎంపికయ్యాయి. అందులో ఒక్క రాజధాని జిల్లాల్లోనే 10 ఉండటం గమనార్హం. వీటికి సంబంధించి పురపాలక-ప్రజారోగ్య ఇంజినీరింగ్ విభాగం సమగ్ర నివేదికలు తయారుచేసి అందజేసే పనిలో ఉంది. గుంటూరు ప్రజారోగ్య ఇంజినీరింగ్ సర్కిల్ పరిధిలోకి వచ్చే కృష్ణా, గుంటూరు జిల్లాల్లోని ఎంపికైన పట్టణాల్లో సమగ్ర ప్రణాళిక నివేదికలు(డీపీఆర్) తయారుచేసి ఈఎన్‌సీకి అందించే పనిలో ప్రజారోగ్య ఇంజినీరింగ్ ఉన్నతాధికారులు ఉన్నారు. మరోవైపు ఈ పట్టణాలకు ఆర్థిక సాయం అందజేయనున్న ఆసియా మౌలిక వసతుల కల్పన బ్యాంకు(ఏషియన్ ఇన్‌ఫ్రా ఇన్వెస్టిమెంట్ బ్యాంకు) ప్రతినిధులు సోమవారం విజయవాడ చేరుకున్నారు. వీరు మంగళవారం కష్ణా జిల్లాలోని తిరువూరు, జగ్గయ్యపేట పురపాలక సంఘాల పరిశీలనకు వెళ్లనున్నారు. కష్ణానది చెంతనే ఉన్నా కృష్ణాజిల్లాలో జగ్గయ్యపేట, నందిగామ గుంటూరు జిల్లాలో తాడేపల్లి, మంగళగిరి, మాచర్ల, పిడుగురాళ్ల, వినుకొండ పట్టణాలకు ఇప్పటికీ రక్షిత నీరు అందటం లేదు. ఆయా పట్టణాలకు కొంతమేరకు రక్షిత నీరు అందిస్తూ మరికొంత పట్టణానికి పవర్‌బోర్లు వేసి వాటి ద్వారా నీళ్లు సరఫరా చేసి ప్రజల గొంతు తడువుతున్నారు. భూగర్భ జలాలను మోతాదుకు మించి తోడేయటం వల్ల ఎక్కడిక్కడ ఎండకాలంలో బోర్లు ఎండిపోయి చివరకు అవి ఒట్టిపోతున్నాయి. దీంతో ఆ సమయంలో పట్టణవాసులకు గుక్కెడు నీళ్లు దొరకటం కష్టమవుతోంది. అన్నింటికి మించి ఆ నీళ్లను తాగి వినుకొండ, పిడుగురాళ్ల వంటి పట్టణాల్లో చాలా మంది ఫ్లోరైడ్ల బాధితులుగా మారుతున్నారు.

నీటిని వృథా చేయొద్దు !

- ప్రజల భాగస్వామ్యంతో 'భగీరథ'
- ఆర్థిక, సామాజిక వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు
- ప్రభుత్వ ప్రధానకార్యదర్శి ఎస్పీ సింగ్

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: ప్రజల క్రియాశీల భాగస్వామ్యంతో మిషన్ భగీరథను సమర్థవంతంగా నిర్వహించవచ్చని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్ అన్నారు. తెలంగాణ గ్రామీణ ఆర్థిక, సామాజిక వ్యవస్థలో మిషన్ భగీరథతో విప్లవాత్మక మార్పు రావడం ఖాయమన్నారు. భగీరథలో ప్రజల భాగస్వామ్యంపై ఎర్రమంజిల్ లోని గ్రామీణ తాగునీటి సరఫరా ఇంజనీర్ ఇన్ చీఫ్ కార్యాలయంలో జరిగిన ఒక్కరోజు వర్క్ షాప్ ను ఎస్పీ సింగ్ ప్రారంభించారు. సర్పంచులు, జిల్లా పంచాయితీ అధికారులతో పాటు వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఈ వర్క్ షాప్ లో పాల్గొన్నారు. వర్క్ షాప్ లో ప్రారంభోపన్యాసం చేసిన ఎస్పీ సింగ్, రెండు నదులు మధ్య ఉన్నా కూడా తెలంగాణలో తీవ్రమైన నీటి కొరత ఉంటుందన్నారు. భౌగోళిక స్వరూపంతో పాటు ఇతర అంశాలు ఇందుకు కారణమన్నారు. ఫలితంగా లక్షలాదిమందికి తాగునీరు అందడం లేదన్నారు. ఈ పరిస్థితిని మార్చడానికే తెలంగాణ ప్రభుత్వం మిషన్ భగీరథను ప్రారంభించిందన్నారు. ఈ ప్రాజెక్టు ఫలాలు మొదటి ఎస్సీ,ఎస్టీ లకే అందుతాయన్నారు. కుల, మత, వర్గ, పేద, ధనిక భేదాలు లేకుండా ప్రతీ ఒక్కరికి సమానంగా సురక్షిత మంచినీటిని అందించాలన్న భగీరథ సంకల్పం ఇవాళ దేశానికి రోల్ మోడల్ గా మారిందన్నారు. ఇలాంటి ప్రాజెక్టులో భాగం కావడాన్ని గర్వంగా భావిస్తున్నానని చెప్పారు. ఒకప్పుడు 20 లీటర్ల మంచినీరు సరాఫరా చేయడం గొప్ప విషయమని కాని భగీరథతో గ్రామాల్లో ప్రతీ ఒక్కరికి రోజుకు 100 లీటర్లు ఇవ్వబోతున్నామన్నారు. ఇందుకోసం ప్రపంచంలోనే అత్యాధునిక నీటి సరాఫరా వ్యవస్థను ఏర్పాటుచేస్తున్నామన్నారు. ఎన్నో వ్యయప్రయాసాల కోర్చి తాగునీటిని ప్రభుత్వం అందిస్తోందని, వృథా చేయకుండా వాడుకునే బాధ్యత ప్రజల మీదనే ఉందన్నారు. నీటి వృథాతో పారిశుధ్ద్య సమస్యలు వస్తాయని అలా కాకుండా చూసుకోవాలన్నారు. ఇప్పటికే భగీరథ పనులు దాదాపుగా పూర్తి కావొచ్చాయన్న ఎస్పీ సింగ్, 19 ఇంటెక్ వెల్స్ లో అన్నింటి నిర్మాణం పూర్తందన్నారు. 50 నీటి శుద్ధి కేంద్రాల్లో 46 నిర్మాణం పూరి అయ్యాయని, పైప్ లైన్ వేయడం 91 శాతం అయిపోయిందన్నారు. ఈ వారం పది రోజుల్లో మిగతా పైప్ లైన్ వేయడం కూడా పూర్తవుందన్నారు. ఆ తర్వాత రాష్ట్రంలోని 24,225 గ్రామాలకు దశలవారీగా బల్క్ గా నీటిని అందిస్తామన్నారు. మార్చ్ 15 నాటికి రాష్ట్రంలోని చివరి గ్రామానికి కూడా నీళ్లు అందేలా చూస్తామన్నారు. ఆ తర్వాత గ్రామాల్లో అంతర్గత నీటి సరాఫరా వ్యవస్థ పనులపై దృష్టి పెడతామన్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఈ పనులు జోరుగా అవుతున్నాయని, ఈ సంవత్సరం చివరి నాటికి ప్రతీ ఒక్క ఇంటికి నల్లాతో నీటిని సరాఫరా చేస్తామన్నారు ఎస్పీ సింగ్. ఆ తర్వాత మాట్లాడిన యునిసెఫ్ హైదరాబాద్ చీఫ్ రస్దియా ప్రతీ ఒక్కరికి సురక్షిత మంచినీరు ఇవ్వాలన్న తెలంగాణ ప్రభుత్వ నిర్ణయాన్ని యునిసెఫ్ ఇప్పటికే అభినందించిందని గుర్తుచేశారు. సురక్షిత మంచినీటితో ప్రజల జీవనప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. క్వాలిటీ ఆఫ్ వాటర్ ఈజ్ క్వాలిటీ ఆఫ్ లైఫ్ అన్నారు. తెలంగాణ సమాజంపై మిషన్ భగీరథ కలిగించే సానుకూల ప్రభావంపై చాలా తక్కువ మందికే అవగాహన ఉందన్నారు. అందుకే సెస్ తో కలిసి తాము సర్వే చేస్తున్నామన్నారు. ఇప్పటికే బేస్ లైన్ సర్వే పూర్తయిందని, త్వరలోనే ఫలితాలను చెవుతామన్నారు రస్దియా. ఆ తర్వాత సెస్ డైరెక్టర్ గాలెబ్ మాట్లాడారు. మిషన్ భగీరథ పథకం తెలంగాణ సమాజానికి చాలా అవసరమన్నారు. ప్రస్తుతం గ్రామాల్లో ఉన్న తాగునీటి సౌకర్యాలు, ప్రజల స్థితిగతులను తెలుసుకునేందుకు చేసిన బేస్ లైన్ సర్వే ఫలితాలు చూశాక తాను ఈ మాటను అంటున్నానన్నారు. బేస్ లైన్ సర్వే కోసం 30 జిల్లాల్లోని 12 వేల ఇండ్ల నుంచి శాంపిల్స్ సేకరించామన్నారు. వీటితోపాటు ప్రభుత్వ ఆసుపత్రులు, విద్యాసంస్థలు, అంగన్ వాడీ కేంద్రాలు, పంచాయితీల్లో కూడా సర్వే నిర్వహించామన్నారు. ఎస్సీ, ఎస్టీ ఆవాసాలతో పాటు పేదలు ఉండే ప్రాంతాల్లో సరైన తాగునీటి సరాఫరా వ్యవస్థ లేదన్న సంగతి బేస్ లైన్ సర్వేతో తెలిసిందన్నారు. ఇంతేకాదు డయేరియాతో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని, ఈ సమస్యలన్నింటికి మిషన్ భగీరథనే పరిష్కారమన్నారు. త్వరలోనే పూర్తి స్థాయి నివేదికను విడుదల చేస్తామని గాలబ్ చెప్పారు. ఆ తర్వాత మాట్లాడిన ఆర్‌డబ్ల్యూఎస్ ఈ.ఎన్.సి సురేందర్ రెడ్డి మిషన్ భగీరథ ప్రారంభించినప్పుడు చాలా మందికి అపోహలు ఉండేవని, వాటన్నింటిని పటాపంచలు చేస్తూ త్వరలోనే ప్రతీ గ్రామానికి బల్క్ గా నీటిని అందించబోతున్నామని చెప్పారు. తమ అధికారులు, వర్క్ ఏజెన్సీ, కూలీల పట్టుదలతోనే భగీరథ ఇవాళ ఈ స్థాయికి వచ్చిందన్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో క్వాలిటికి అధిక ప్రాధాన్యత ఇచ్చామని, నీటి సరాఫరాలోనూ తమకు క్వాలిటినే ప్రథమం అన్నారు. ఇక ప్రతీ ఒక్కరికి సమానంగా నీళ్లు అందేలా ఆధునిక పరిజ్ఞానాన్ని భగీరథతో ఉపయోగిస్తున్నామని చెప్పారు. వివిద దేశాల్లో అమలవుతున్న నిర్వహణ పద్దతులను అధ్యయనం చేస్తున్నామని, త్వరలోనే మిషన్ భగీరథకు మంచి నిర్వహణ విధానాన్ని రూపొందిస్తామన్నారు. నిర్వహణలో ప్రజల భాగస్వామ్యాన్ని కోరుకుంటున్నామన్న ఈ.ఎన్.సి, సొంత ఆర్థిక వనరులతో మిషన్ భగీరథను నిర్వహించేలా ప్రణాళికలను రూపొందిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ బ్యాంక్ ఇంటర్నేషనల్ డెవలప్ మెంట్ కన్సల్టెంట్ జేవిఆర్ మూర్తి, యునిసెఫ్ వాష్ స్పెషలిస్ట్ రాజునల్లి, ప్రైస్ వాటర్ కూపర్స్ ప్రతినిధి ఆనంద్ కుమార్, మారీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మురళి రామిశెట్టి, టాటా ట్రస్ట్ వాటర్ మిషన్ హెడ్ దివ్యాంగ్ వాఘేలా, ఫ్రెష్ వాటర్ యాక్షన్ నెట్ వర్క్ సౌత్ ఏషియా (ఎఫ్ఏఎన్ఎస్ఏ) రీజినల్ కో ఆర్డినేటర్ స్నేహలత, ప్రభుత్వ సలహాదారులు జ్ఞానేశ్వర్, ప్రాజెక్ట్ డైరెక్టర్ రాములునాయక్, చీఫ్ ఇంజనీర్లు కృపాకర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, విజయపాల్ రెడ్డి, విజయ్ ప్రకాశ్, కన్సల్టెంట్లు నర్సింగరావు, నందారావు, జగన్, మనోహర్ బాబు, సురేష్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి తో పాటు ఇతర అధికారులు ,సర్పంచులు, పాల్గొన్నారు.





చంద్రబాబు హయాంలోనే రైతుల సంక్షేమం

మంత్రి అమరనాథరెడ్డి



పాకాల,సూర్యబ్యూరో: చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి అమరనాథరెడ్డి పేర్కొన్నారు. మంత్రి అమరనాథరెడ్డి మాట్లాడుతూ రైతుల ప్రయోజనాలకోసం రూ.24వేల కోట్లతో రుణమాఫీ చేసిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. జిల్లాలోనూ పంట నష్టపరిహారం కింద రూ.168కోట్లు ప్రభుత్వం అందజేసిందన్నారు. బిందు సేద్యాన్ని ప్రోత్సహించడంలో భాగంగా ఎస్సీ, ఎస్టీలకు 100%, ఇతర వర్గాలకు 90% రాయితీ లభిస్తోందన్నారు. రైతులకు ప్రభుత్వ రాయితీపై పలు వ్యవసాయ పనిముట్లను అందజేస్తున్నామని చెప్పారు. అన్ని పంటలకు గిట్టుబాటు ధరలు అందించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. అన్ని ప్రాంతాలు సస్యశ్యామలంగా ఉండాలనే లక్ష్యంతో హంద్రీ-నీవా ద్వారా ఈ ప్రాంత మెట్ట పొలాలకూ నీటిని అందిస్తామన్నారు. చంద్రబాబు ముందుచూపు కృషితో రాష్ట్రం అభివృద్ధి వైపు అడుగులేస్తోందన్నారు.

నేడు పరిటాల రవీంద్ర 13వ వర్ధంతి

రామగిరి,సూర్యబ్యూరో: మండలంలోని వెంకటాపురంలోబుధవారం పరిటాల రవీంద్ర 13వ వర్ధంతి నిర్వహించనున్నారు. ఈ మేరకు ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. స్త్రీ,శిశు సంక్షేమశాఖ మంత్రి పరిటాల సునీత, ఆమె తనయుడు పరిటాల శ్రీరామ్, కుటుంబ సభ్యులు కొండన్న, ఎల్.నారాయణ చౌదరి, ధర్మవరపు బాలాజీ తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. వంటశాల, తాగునీటి కొళాయిలు, భోజనాల ప్రదేశాలను పరిశీలించారు. ఎవరికీ ఆహ్వానం అందకపోయినా అభిమానులు స్వచ్ఛందంగా తరలిరానుండడంతో వారికి ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. వర్ధంతిరోజు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేస్తున్నారు. మంత్రి సునీత మాట్లాడుతూ పరిటాల రవీంద్ర వర్ధంతి రోజును అభిమానులు ఎన్నటికీ మరవరని, అందుకే వారికి ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అభిమానులు జాగ్రత్తగా వచ్చి ఘాట్‌కు నివాళులర్పించి భోజనాలు చేసి వెళ్లాలని ఆమె కోరారు.

అవినీతిపరుడైన వైస్ జగన్‌తో బీజేపీ కలిసే ప్రసక్తే లేదు

మంత్రి కామినేని శ్రీనివాస్



విజయవాడ,సూర్యబ్యూరో: ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తే బీజేపీతో కలుస్తా నంటూ వైసీపీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి కామినేని శ్రీనివాస్ స్పందించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ అవినీతిపరుడైన వైఎస్ జగన్‌తో బీజేపీ కలిసే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. టీడీపీ, బీజేపీ కలిసినందుకే ప్రజలు మద్దతిచ్చారని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందని మంత్రి కామినేని తెలిపారు. మంత్రి కామినేనితో ఫార్మాడీ విద్యార్థి సంఘం నేతలు భేటీ అయ్యారు. ఫార్మాడీ వైద్యశాఖలో లేదు. సాంకేతిక విద్యాశాఖ పరిధిలో ఉందని ఈ సందర్భంగా మంత్రి అన్నారు. ఉద్యోగాల కల్పనకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

జగన్ కావాలనే మైండ్‌గేమ్ ఆడుతున్నారు

బీజేపీ ఎమ్మెల్సీ మాధవ్

విశాఖపట్నం,సూర్యబ్యూరో: పాదయాత్రలో బీజేపీతో కలిసి పనిచేస్తామని జగన్ చెప్పడం హాస్యాస్పదంగా ఉందని బీజేపీ ఎమ్మెల్సీ మాధవ్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అవినీతి పార్టీతో తాము ఎలా కలిసిపనిచేస్తాం అని ఆయన ప్రశ్నించారు. టీడీపీ- బీజేపీ కలిసి పనిచేస్తున్నాయని ఈ రెండు పార్టీలో అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తున్నాయి గుర్తుచేశారు. జగన్ కావాలనే మైండ్‌గేమ్ ఆడుతున్నారని మాధవ్ పేర్కొన్నారు.

నంద్యాలలో చంద్రబాబుకు గుడి

హిజ్రాల సంఘం నాయకుడు విజయకుమార్

కర్నూలు,సూర్యబ్యూరో: వాళ్లంటే అందరికీ హేళనే. వూరికే వారి మీద చిరాకు పడుతుంటారు. అందరిలాగే పుట్టిన మనుషులే అయినా చిన్నచూపు చూస్తుంటారు. విధి ఆడిన ఆటలో ఓడిపోయిన వారంతా బతుకు పోరాటంలో భిక్షాటననే మార్గంగా ఎంచుకున్నారు. అలాంటి వారి ఆత్మాభిమానాన్ని నిలబెడుతూ వారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటోంది. అందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును వారు దేవుడిలా చూస్తున్నారు. అంతేకాదు ఆయనకు గుడి నిర్మించాలనుకుంటున్నారు. సమాజంలోని మూడో వర్గానికి సంక్షేమ పథకాలను ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. హిజ్రాల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసింది. వారికి రేషన్ కార్డు, ఇళ్లు, ప్రతి నెల రూ.1500 పింఛను, చదువుకున్న హిజ్రాలు వ్యాపారం చేసుకోవడానికి బ్యాంకు రుణాలు ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఈ ప్రభుత్వం తమను మనుషులుగా గుర్తించిందని, అందుకే ఆయనకు గుడిని నిర్మించాలనుకుంటున్నామని తెలిపారు. నంద్యాల నుంచి మహానంది వెళ్లే దారిలో గుడి నిర్మించడానికి ఇప్పటికే స్థలం సేకరించినట్లు హిజ్రాల సంక్షేమ సంఘం నాయకుడు విజయ్‌కుమార్ తెలిపారు. ఆలయంలో వెండి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనుకుంటున్నట్లువెల్లడించారు. అందుకోసం ఇప్పటికే చాలా మంది దాతలు ముందుకు వచ్చినట్లు ఆయన తెలిపారు.

విదేశీ పర్యటనతో ఏపీకి ఎలాంటి ప్రయోజనం లేదు



హైదరాబాద్,సూర్యబ్యూరో: సీఎం చంద్రబాబు విదేశీ పర్యటనలతో ఆంధ్ర ప్రదేశ్‌కు ఎలాంటి ప్రయోజనం లేదని వైసీపీ అధికార ప్రతినిధి బత్తుల బ్రహ్మానందరెడ్డి విమర్శించారు. పార్టీ కేంద్ర కార్యాల యంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తాను ఏపీ ముఖ్య మంత్రినని చెప్పుకోవడానికే చంద్రబాబు ఏడాదికి నాలుగైదుసార్లు విదేశీ యాత్రలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. చంద్రబాబు వెంట సీఎం రమేశ్, నారా లోకేశ్ వెళుతున్నారని వారికి ఏమాత్రం పరిజ్ఞానం లేదన్నారు. మనీల్యాండరింగ్ కోసమే విదేశీ పర్యటనలు చేస్తున్నారని, చంద్రబాబు విదేశీ యాత్రలను గాలి పర్యటనలుగా భావిస్తున్నామన్నారు. ఢిల్లీ పర్యటనలతో ఒక్క రూపాయి అయినా తెచ్చారా అని ప్రశ్నించారు. రావాల్సిన నిధులు కూడా రాబట్టలేకపోయారని దుయ్యబట్టారు. ఇచ్చిన హామీల్లో ఒక్కశాతం కూడా అమలు చేయలేకపోయారని మండిపడ్డారు. రాష్ట్రానికి వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయని ఊదరగొడుతున్నారని, వాస్తవ పరిస్థితి దీనికి భిన్నంగా ఉందన్నారు. నాలుగేళ్ల పాలనలో యువతకు ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారని, ఏం చూసి రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయని బ్రహ్మానందరెడ్డి నిలదీశారు.

లోకేశ్ పుట్టిన రోజున కార్యకర్తల పూజలు

తిరుపతి,సూర్యోబ్యూరో: ఆంధ్రప్రదేశ్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకలు తిరుపతిలో ఘనంగా నిర్వహించారు. తమ ప్రియతమ నేత పుట్టిన రోజు సందర్భంగా టీడీపీ శ్రేణులు తిరుమలలో కొబ్బరికాయలు కొట్టారు. టీఎన్ఎస్ఎఫ్ జాతీయ సమన్వయకర్త రవి నాయుడు నేతృత్వంలో తిరుమలలోని అఖిలాండం వద్ద గోవింద నామ స్మరణతో కార్యకర్తలు టెంకాయలు కొట్టారు. రాష్ట్ర యువతకు ఉపాధి కల్పనలో ఆయన మరింత కృషి చేసేలా శక్తినివ్వాలని స్వామి వారిని ప్రార్థించినట్లు వారు మీడియాకు తెలిపారు.

పంట సహాయమే భూ ప్రక్షాళన ముఖ్యోద్దేశం

వ్యవసాయశాఖ కార్యదర్శి పార్థసారథి


హైదరాబాద్, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో భూ ప్రక్షాళన ముఖ్య ఉద్దేశ్యం రైతుకు పంటపెట్టుబడి పథకాన్ని అందించడమేనని వ్యవసాయ కార్యదర్శి సి. పార్థసారథి అన్నారు. మంగళవారం రైతు పంటకు పెట్టుబడి పథకం అమలు నేపథ్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్లు, ఆర్.డి.ఓ.లు, జిల్లా వ్యవసాయ అధికారులతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లో వ్యవసాయ కార్యదర్శి సి. పార్థసారథి, భూపరిపాలన డైరెక్టర్ వి. కరుణ వ్యవసాయ కమిషనర్ డా. ఎం. జగన్ మోహన్ సహా రెవెన్యూ అధికారులు, వ్యవసాయ అధికారులు ఎన్.ఐ.సి. అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ రెవెన్యూ శాఖ అధికారులిచ్చే భూమి డాటాను అనుసరించే రైతులకు పాసు బుక్కులు అందచేయడం జరుగుతుందన్నారు. అలాగే సాగుకు పెట్టుబడి సహకార పథకం అమలు, అలాగే భవిష్యత్తులో రైతులకు అందజేయనున్న ఎటువంటి కార్యక్రమాలకైనా రెవిన్యూశాఖ అధికారులు ఇచ్చే భూమిడాటా కీలకం కానుందని చెప్పారు. రైతులకు అందించనున్న పంటకు పెట్టుబడిని చెక్కు రూపంలో రైతులకు అందించనున్నట్లు పార్థసారథి తెలిపారు. పాసు బుక్కుల్లో సమాచారం, రైతులకు చెక్కులు అందజేసినప్పుడు చెక్కుల్లో పేర్కొనే సమాచారం ఎక్కడా అంతరాలు లేకుండా డాటా పక్కాగా పొందుపర్చాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం వైపు కేంద్ర ప్రభుత్వం, వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు, విధానకర్తలు ఆసక్తితో గమనిస్తున్నారని పేర్కొన్నారు. కాబట్టి రెవెన్యూ శాఖ అందజేసే భూమి డాటా అన్నిటికి కీలకం కానుందన్నారు. మండలాల సంఖ్య, గ్రామాల సంఖ్య, రైతుల ఖాతాల సంఖ్య, భూ విస్తీర్ణం వంటి సమాచారాన్ని చాలా పక్కాగా తయారు చేసుకోవల్సిన అవసరం ఉందన్నారు. గ్రామ సభలు త్వరగా పూర్తి చేసి నూటికి నూరు శాతం డాటా కరెక్టుగా పొందుపర్చాలన్నారు. ఈ డాటా ఆధారంగానే బడ్జెట్ కూడా రూపొందనుందని చెప్పారు. అందువల్ల రైతు పేరుతో సహా భూమి విస్తీర్ణం, ఎవరు అసలు యజమానులు అనే వివరాలు సక్రమంగా ఉన్నప్పుడే చెక్కుల పంపిణీ సులభతరం అవుతుందని ఆయన అన్నారు. ఎ.ఇ.ఓ. స్థాయి నుంచి డి.ఎ.ఓ. స్థాయి వరకు వ్యవసాయ అధికారులను, రెవెన్యూ శాఖ పనిలో భాగస్వామ్యం అయ్యేలా చూడాలని జాయింట్ కలెక్టర్లకు ఈసందర్భంగా ఆయన సూచించారు. రెవెన్యూ శాఖ, వ్యవసాయ శాఖ భుజం భుజం కలిపి ముందుకు సాగాలన్నారు.

జిల్లా జాయింట్ కలెక్టర్లు, ఆర్.డి.ఓ.లు, జిల్లా వ్యవసాయ అధికారులనుద్దేశించి భూపరిపాలన డైరెక్టర్ వి. కరుణ మాట్లాడుతూ భూ సమగ్ర సర్వేకు సంబంధించిన డాటా సేకరణలో సిబ్బంది అంతా చాలా కృషి చేసారని అభినందించారు. ఇప్పటికే రైతులకు సంబంధించిన భూమి సమాచారం 93 శాతం పూర్తయిందని, మిగతా డాటా బేస్ పనిలో భాగంగా డాటాలో తప్పొప్పుల సవరణలు, చేర్పులు, మార్పులు ఈ నెలాఖరు కల్లా పూర్తి చేయాల్సి ఉందని గుర్తు చేశారు.



ప్రత్యేక హోదా కంటే ప్యాకేజీనే మెరుగైనది

- హోదా విషయాన్ని మళ్లీమళ్లీ లేవనెత్తడం సబబు కాదు
- మాజీమంత్రి బీజేపీ నాయకురాలు పురందేశ్వరి



హైదరాబాద్,సూర్యబ్యూరో: ప్రత్యేక హోదాను ఇస్తే, మరో ఆలోచన లేకుండా బీజేపీతో పొత్తు పెట్టుకోవడానికి తాము సిద్ధమని వైసీపీ అధినేత జగన్ తెలిపిన సంగతి తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై మాజీ కేంద్ర మంత్రి, బీజేపీ నాయకురాలు పురందేశ్వరి స్పందించారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ ప్రత్యేక హోదా అనేది ముగిసి పోయిన అంశమని ఆమె అన్నారు. ప్రత్యేక హోదా కంటే ఎక్కువ లాభాలను ఇచ్చే ప్రత్యేక ప్యాకేజీని రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వడం జరిగిందని చెప్పారు. స్పెషల్ స్టేటస్ కంటే స్పెషల్ ప్యాకేజీనే బాగుందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా అన్నారని ఆమె గుర్తు చేశారు. ముగిసిన హోదా అంశాన్ని మళ్లీమళ్లీ లేవనెత్తడం సమంజసం కాదని అన్నారు.

సుజ్లాన్ గ్రూప్‌తో ముఖ్యమంత్రి భేటీ

(అమరావతి సూర్య ప్రత్యేక ప్రతినిధి) : సుజ్లాన్ గ్రూప్ సీఎండీ తుల్సి తంతి ముఖ్యమంత్రితో సమావేశమయ్యారు. ఇప్పటికే రాష్ట్రంలో పవన, సౌర విద్యుత్ రంగాల్లో సుజ్లాన్ గ్రూప్ కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. పవన, సౌర, గ్యాస్ ఆధారిత విద్యుత్ రంగాలలో తమ భవిష్యత్ విస్తరణ ప్రణాళికల గురించి తుల్సి ముఖ్యమంత్రికి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తమ సంస్థకు గ్యాస్ కేటాయింపుల అంశాన్ని పరిష్కరించిన సీఎం దష్టికి సుజ్లాన్ గ్రూప్ తీసుకువచ్చింది. పునరుత్పాదక విద్యుత్ నిల్వ అంశంలో భారీ పరిశోధనలు చేస్తున్నామని ముఖ్యమంత్రికి తుల్సి వివరించారు. ఏపీలో పైలెట్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు సుజ్లాన్ గ్రూప్ ఆసక్తి కనబర్చారు.

ఏసీబీ అడిషనల్

ఏఎస్పీ సునీతారెడ్డి, సిఐ సస్పెండ్

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: ఏసీబీ అడిషనల్ ఏఎస్పీ సునీతారెడ్డిపై సస్పెన్షన్ వేటు పడింది. డీజీపీ నివేధిక ఆధారంగా ప్రభుత్వం ఈ మేరకు సస్పెండ్ చేస్తూ మంగళవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసింది. రాసలీలల వ్యవహారంపై ఏసీబీ ఏఎస్పీ సునీతారెడ్డి ఇంటికి కేపీహెచ్‌బీ పోలీసులు వెళ్లారు. ఆమె స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు. అలాగే సీఐ మల్లికార్జున్‌రెడ్డిని కూడా పోలీసులు ప్రశ్నించిన అనంతరం ఈ వ్యవహారానికి సంబంధించి ఐజీ స్టీఫెన్ రవీంద్ర డీజీపీకి నివేదిక అందజేశారు. నివేదిక ఆధారంగా ఆమెను సస్పెండ్ చేశారు. అలాగే మహిళా అధికారి అయిన సునీతారెడ్డితో రాసలీలల వ్యవహారంలో విచారణ జరిపిన సీఐ మల్లికార్జున్‌రెడ్డిపై ఐజీ స్టీఫెన్ రవీంద్ర వేటు వేశారు. ఇప్పటికే మల్లికార్జున్‌రెడ్డిపై మాదాపూర్ పీఎస్‌లో కేసు నమోదైంది

సునీతారెడ్డి ఇంటికి వెళ్లిన పోలీసులు: రాసలీలల వ్యవహారంపై ఏసీబీ ఏఎస్పీ సునీతారెడ్డి ఇంటికి కేపీహెచ్‌బీ పోలీసులు వెళ్లారు. ఆమె స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు. అలాగే సీఐ మల్లికార్జున్ రెడ్డిని కూడా పోలీసులు ప్రశ్నించారు. ఇదిలా ఉంటే.. ఈ వివాదంపై కల్వకుర్తి సీఐ మల్లికార్జున్‌రెడ్డి వివరణ పేరుతో ఒక వాట్సప్ సందేశం చక్కర్లు కొడుతోంది. అందులో... తమకు వివాహేతర సంబంధం లేదని, అధికారికంగానే పెళ్లి చేసుకుందామని అనుకున్నామని మల్లికార్జునరెడ్డి అన్నట్లు ఉంది. ఆదివారం రాత్రి సునీతరెడ్డిని ఇంటి వద్ద డ్రాప్ చేయడానికి వెళ్లానని అందులో పేర్కొన్నారు. సునీతతో నాకు ఐదేళ్లుగా పరిచయం ఉంది. ఆమె విడాకులకు కూడా దరఖాస్తు చేసుకున్నారు. విడాకులు మంజూరయిన తర్వాత పెళ్లి చేసుకోవాలనుకున్నాం. సునీతారెడ్డి భర్తకు ఈ విషయాలన్ని చెప్పాను అని మల్లికార్జున్ రెడ్డి అన్నట్లు వాట్సప్ సందేశంలో ఉంది. తన భార్యతో సఖ్యంగా లేనని, త్వరలోనే మీడియా ముందుకు ఇద్దరం వచ్చి పూర్తి వివరాలు వెల్లడిస్తామని మల్లికార్జున్ అన్నట్లు అందులో పేర్కొన్నారు. సీఐ మల్లికార్జున్‌రెడ్డి తన భార్య సునీతా రెడ్డిని ట్రాప్ చేశాడని సురేందర్‌రెడ్డి అన్నారు. గతంలో వివాహేతర సంబంధం గురించి ఇద్దరినీ ప్రశ్నించానని, ఇక మీదట అలా చేయమని హామీ ఇచ్చారని చెప్పారు. మళ్లీ మూడు నెలల నుంచి వాళ్లిద్దరూ దగ్గరయ్యారని సురేందర్‌రెడ్డి అన్నారు. సీఐ చేతిలో మరో యువతి మోస పోకుండా ఉండడం కోసమే ఇద్దరిపై నిఘా పెట్టి రెడ్ హ్యాండెడ్‌గా సునీతారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి పట్టుకోవడం జరిగిందని అన్నారు. ఏఎస్పీతో వివాహేతర సంబంధం ఏర్పరుచుకోవడాన్ని ఉన్నతాధికారులు తీవ్రంగా పరిగణించడంతో ఇద్దరిపై వేటు పడింది.



సంపాదకీయం

editpage@suryaa.com

"ప్రశ్నిస్తా.. నిలదీస్తా అంటూ రాజకీయాల్లోకి వచ్చిన పవర్‌స్టార్ ఇవుడు తానే ఓ పెద్ద ప్రశ్నగా మారారు. ప్రజాసమస్యలపై గళం విప్పుతున్న ఆయన ప్రతిపక్షాలనే ఎందుకు టార్గెట్ చేస్తున్నారో తెలియడం లేదు. ఏపీ, తెలంగాణలో అధి కార పార్టీలను ఎందుకు పొగడ్తల్లో ముంచెత్తుతున్నారు ? వచ్చే ఎన్నికల్లో జనసేన అధికారపార్టీలతోనే కలిసి సాగనుందా ? 2019 ఎన్నికల్లో జనసేన పోటీచేస్తుందని ఇప్పటికే ప్రకటించిన పవన్ కళ్యాణ్.. వ్యవహర శైలి అభిమా నులకు కూడా మింగుడు పడని విధంగా ఉంది. ఏపీ, తెలంగాణలో అధికార పార్టీలపై పవన్ ప్రశంసలు ఇవుడు రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారా యి. గత ఎన్నికల్లో టీఆర్ఎస్‌పై ఘాటు విమర్శలు ఇవుడు ఆ పార్టీని పొగడ్తల్లో ముంచెత్తడం ఆసక్తికరంగా మారింది. ప్రగతిభవన్‌లో సీఎంతో సమావేశం అయిన సందర్భంగా తెలంగాణ ప్రభుత్వాన్ని ఆకాశాని కెత్తారు. 24గంటల విద్యుత్ ఇవ్వడాన్ని మెచ్చుకున్నారు. సీఎంను కలిసి న్యూ ఇయర్ విషెస్ చెప్పిన జనసేన అధినేత.. కేసీఆర్ పాలను తెగ పొగిడారు. 2019 ఎన్నికల బరిలో జనసేన నిలవాలంటే.. పవన్ రాజకీయంగా మరింత చురుగ్గా పోరాడాలి. గ్రామస్థాయిలోనూ పార్టీ నిర్మాణాన్ని పటిష్టం చేసుకోవాలి. జనసేన నిలబడాలనుకుంటే ఇప్పటివరకూ తను చెప్పిన కొద్ది సిద్ధాంతాలను పక్కన పెట్టక తప్పదన్న అభిప్రాయానికి వచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. జనసేనకు అండగా ఉండే వర్గాలకు ముందుగా భరోసా కల్పించడం, ఆ తర్వాత సీనియర్ రాజకీయ నేతలను పార్టీలోకి తీసుకుని, వారి సలహాలు, సూచనలతో ముందు కెళ్లడం వ్యూహాల్లో భాగమని తెలుస్తోంది."

పవన్ రాజకీయ పయనమెటు?

ప్రశ్నిస్తా.. నిలదీస్తా అంటూ రాజకీయాల్లోకి వచ్చిన పవర్‌స్టార్ ఇవుడు తానే ఓ పెద్ద ప్రశ్నగా మారారు. ప్రజాసమస్యలపై గళం విప్పుతున్న ఆయన ప్రతిపక్షాలనే ఎందుకు టార్గెట్ చేస్తున్నారో తెలియడం లేదు. ఏపీ, తెలంగాణలో అధి కార పార్టీలను ఎందుకు పొగడ్తల్లో ముంచెత్తుతున్నారు ? వచ్చే ఎన్నికల్లో జనసేన అధికారపార్టీలతోనే కలిసి సాగనుందా ? 2019 ఎన్నికల్లో జనసేన పోటీచేస్తుందని ఇప్పటికే ప్రకటించిన పవన్ కళ్యాణ్.. వ్యవహర శైలి అభిమా నులకు కూడా మింగుడు పడని విధంగా ఉంది. ఏపీ, తెలంగాణలో అధికార పార్టీలపై పవన్ ప్రశంసలు ఇవుడు రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారా యి. గత ఎన్నికల్లో టీఆర్ఎస్‌పై ఘాటు విమర్శలు చేసిన పవన్ కళ్యాణ్.. ఇవుడు ఆ పార్టీని పొగడ్తల్లో ముంచెత్తడం ఆసక్తికరంగా మారింది. ప్రగతిభవన్‌లో సీఎంతో సమావేశం అయిన సందర్భంగా తెలంగాణ ప్రభుత్వాన్ని ఆకాశాని కెత్తారు. 24గంటల విద్యుత్ ఇవ్వడాన్ని మెచ్చుకున్నారు. సీఎంను కలిసి న్యూ ఇయర్ విషెస్ చెప్పిన జనసేన అధినేత.. కేసీఆర్ పాలను తెగ పొగిడారు. దీని ని చూస్తుంటే రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో టీఆర్ఎస్‌తో కలిసి సాగడానికే పవన్ నిర్ణయించుకున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. అయితే తెలం గాణలో పవన్‌కి అభిమానులు ఉన్నా.. సొంతంగా పోటీచేసి గెలిచే పరిస్థితి లేదు. అందుకే టీఆర్ఎస్‌పార్టీతో దోస్తీకి పవన్ యత్నిస్తున్నారని విశ్లేషకులు చెబుతున్నారు. మరోవైపు 2019 ఎన్నికల్లో టీడీపీతో పొత్తుకు అధికారపార్టీ యత్నిస్తుందన్న ప్రచారం కూడా సాగుతోంది. అందుకే రేవంత్‌రెడ్డి పార్టీని వీడి పోయారనే చర్చలు రాజకీయ వర్గాల్లో ఊపందుకున్నాయి. ఇక ఏపీలో కూడా అధికాపార్టీని వదిలి విపక్ష వైసీపీ, కాంగ్రెస్‌లపై ఒంటికాలిమీద లేస్తున్నారు. ప్రజాసమస్యలపై ప్రశ్నించాల్సి వస్తే... ప్రభుత్వాన్నో, అధికారంలో ఉన్నటీడీపీ నో ప్రశ్నించాలి కాని.. పవన్ విపక్షపార్టీలను టార్గెట్ చేయడం వెనుక రాజకీ య వ్యూహం ఏమిటనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రాబోయే ఎన్నికల్లో టీడీపీ తో కలిసి సాగాలనే యోచనలో ఉన్నారనే ప్రచారం కూడా జరుగుతోంది. దీం తో అటు తెలంగాణ, ఇటు ఏపీలో జనసేనాని పయనం అధికారపార్టీల వైపే సాగుందనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. అధికారం కోసం కాదు.. ప్రజల తరవున పోరాడేందుకు, ప్రశ్నించేందుకు అం టూ ఆయన రాజకీయ రంగ ప్రవే శం చేశారు. ఓ కొత్త రాజకీ య పార్టీ ఏర్ప డినపుడు అది అధికార పార్టీని ఇబ్బం ది పెట్టగలం, భయ పెట్ట గల స్థాయిలో ఉండాలి. ఒకటి అధి కార పార్టీపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉండటంతోపాటు, ఆ పార్టీ వల్ల ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడి ఎవరు వచ్చి వీళ్లను దించ గలుగుతారా అని ఎదురుచూస్తూ ఉండే పరిస్థితులు ఉండాలి. దీనికితోడు కులాలు, మతాలకు అతీతంగా అందరినీ మెప్పించే నాయకుడు కావాలి. ఈ రెండూ ఉంటేనే రాజకీయ ముఖ చిత్రాన్ని మార్చగలుగుతారు. 1983లో ఎన్టీఆర్ ప్రభంజనానికి దోహదం చేసిన ప్రధాన కారణాలు ఇవేనని చెప్పవచ్చు. అయితే పవన్ 2014 ఎన్నికల బరిలో తన పార్టీని నిలప కపోయినా, తెలుగు దేశం, బీజేపీ కూటమికి మద్దతు ప్రకటించి.. రాష్ట్రంలో చంద్రబాబు తిరిగి అధికారం చేపట్టడానికి తన వంతుగా కృషి చేశారు. తరువాత రెండేళ్లపాటు ఏమీ మాట్లాడకుండా రాష్ట్రంలో, దేశంలో జరుగుతున్న రాజకీయ పరిణామా లను నిశితంగా గమనించారు. కేంద్రం నుంచి ప్రత్యేక హోదా ఊసు లేకపోవ డంతో కేంద్రంపై నిరసన గళం విప్పారు. పాచిపోయిన లడ్డూలు చేతిలో పెట్టా రంటూ బీజేపీని తీవ్ర స్వరంతో విమర్శించారు. ప్రజా సమస్యలపై పోరాడతా నని చెప్పిన పవన్ ప్రత్యేక హోదాను డిమాండ్ చేస్తూ.. తిరుపతి, కాకినాడ, అనంతవురం తదితర నగరాల్లో సభలు నిర్వహించారు. అమరావతి ప్రాంత రైతుల కోసం కార్యక్షేత్రంలో దిగిన పవన్.. ఉద్దానం కిడ్నీ బాధితుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించా లని డిమాండ్ చేశారు. పశ్చిమ గోదావ రి జిల్లాలో ఏర్పాటు చేస్తున్న ఆక్వా ఫుడ్ ప్రాజెక్ట్ విషయంలోనూ ఆయన స్పంది ంచారు. ట్విట్టర్ వేదికగా అధికార పక్షాలపై విమర్శలు గుప్పిస్తోన్న పవన్.. ఇప్పటికీ తన పూర్తి సమయాన్ని రాజకీయాలకు కేటాయించడం లేదనే విమర్శలున్నాయి. ఓవైపు సినిమాల్లో నటిస్తూనే మరోవైపు రాజకీయాలను బ్యాలెన్స్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. కానీ ఇలా ఎంతో కాలం కుదరదని ఆయనకు కూడా తెలుసు. ఇటీవలే జనసేన వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. వచ్చే ఎన్నికల నాటికి పార్టీ మేనిఫెస్టోను రూపొం దించడం కోసం ఈ వెబ్‌సైట్ ద్వారా ప్రజల నుంచి సలహాలు స్వీకరించ నున్నా రు. పార్టీ ఏర్పాటై మూడేళ్లు గడిచినా ఇప్పటికీ పూర్తి స్థాయి కార్యవర్గం లేక పోవడం జనసేనకు కాస్త మైనస్‌గా మారింది. ఓ దశలో జనం లేని సేన అం టూ విమర్శలు కూడా వెల్లువెత్తాయి. చాలా కాలం కిందటే.. తెలంగాణలో పార్టీ రాజకీయ వ్యవహారాలను సమన్వయం చేసే బాధ్యతను బొంగునూరి మహేందర్‌రెడ్డికి పవన్ అప్పగించారు. తెలంగాణ ఇన్‌చార్జిగా నేమూరి శంకర్ గౌడ్ ను, సీనియర్ పాత్రికేయుడు హరిప్రసాద్‌ను మీడియా విభాగం హెడ్‌గా నియమించారు. ఆ తర్వాత పార్టీని బలోపేతం చేయడానికి ఆయన పెద్దగా చర్యలేవీ తీసుకోలేదు. 2019 ఎన్నికల బరిలో జనసేన నిలవాలంటే.. పవన్ రాజకీయంగా మరింత చురుగ్గా పోరాడాలి. గ్రామస్థాయిలోనూ పార్టీ నిర్మాణాన్ని పటిష్టం చేసుకోవాలి. ఇదిలావుండగా భిన్నమైన రాజకీయ సంస్కృతికి నాంది పలుకుతానంటున్న పవన్ కల్యాణ్ రాజకీయ పార్టీగా జనసేన నిలబడాలనుకుంటే ఇప్పటివరకూ తను చెప్పిన కొద్ది సిద్ధాంతాలను పక్కన పెట్టక తప్పదన్న అభిప్రాయానికి వచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. జనసేనకు అండగా ఉండే వర్గాలకు ముందుగా భరోసా కల్పించడం, ఆ తర్వాత సీనియర్ రాజకీయ నేతలను పార్టీలోకి తీసుకుని, వారి సలహాలు, సూచనలతో ముందు కెళ్లడం కూడా పవన్ వ్యూహాల్లో భాగమని తెలుస్తోంది. ఇదే నిజమైతే త్వరలోనే జనసేన పార్టీలో చేరికల పర్వం ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ప్లీనరీ తర్వాత జనసేన నుంచి అసలు సిసలు రాజకీయం వెల్లడయ్యే సూచనలు న్నాయి. జనసేన అధినేత పవన్ కల్యాణ్ పార్టీని కింది స్థాయి నుంచి నిర్మించు కునే విషయంలో చురుకుగా ఉన్నారు. జిల్లాల వారీగా శిబిరాలు నిర్వహించి జనసైనికులను ఎంపిక చేసుకుంటున్నారు. సభ్యత్వ నమోదు కూడా ఉత్సాహంగా సాగుతోంది. మార్చిలో ప్లీనరీ నిర్వహించాలనే ఆలోచనలో ఉన్నారు. ప్లీనరీ జరిగినన తరువాత నుంచి పవన్ కల్యాణ్ పూర్తి సమయం రాజకీయాలకే కేటాయిస్తారనే ప్రచారం ముమ్మరంగా జరుగుతోంది.

అత్యుత్సాహమే 'ఆప్' గాలి తీసింది

సత్య ఎంవిఎస్, 833011972

- లాభదాయక పదవులు లెక్కకు మిక్కిలిగా ఇవ్వటం పొరపాటు
- రాష్ట్రపతి చర్యలతో ఉలిక్కి పడుతున్న పార్టీలు
- అంతా కమలనాథుల మాయంటున్న చీపురు పార్టీ నేతలు
- ఏది ఏమైనా మళ్లీ ఉప ఎన్నికలకు సిద్ధమంటున్న ఆప్
- గతంలో అన్ని ప్రభుత్వాల ఇదే తీరుపై పలు సంశయాలు



ఢిల్లీలో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఆమ్ అద్మీ పార్టీ (ఆప్) ప్రభుత్వానికి వరుస షాక్లు తగులునే ఉన్నాయి. తాజాగా ఆ పార్టీకి చెందిన 20 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేస్తూ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ ఆదివారం నాడు నోటిఫికేషన్ జారీ చేయటం ఆ పార్టీని మరింత ఇబ్బందులు పెట్టిందనే చెప్పాలి. ఎమ్మెల్యేలుగా ఉంటూ లాభదాయక పదవుల్లో కొనసాగిన ఇరవై మంది ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని కేంద్ర ఎన్నికల సంఘం రెండు రోజుల క్రితం రామ్నాథ్ కోవింద్ సిఫార్సు చేసింది. ఎన్నికల సంఘం ప్రతిపాదనను రాష్ట్రపతి ఆమోదించడంతో ఏఏపీకి గట్టి షాక్ తగిలింది. పాలకపక్షం అండదండలతో ఎన్నికయ్యే రాష్ట్రపతి ఖచ్చితంగా పాలకపక్షానికి సానుకూల నిర్ణ యం ఆయన తీసుకుంటారని సాధారణంగా అందరూ భావించేదే. అయితే ఎన్నికల కమిషన్ అలా వ్యహరిస్తుందని ఎవరు అనుకోరు. ముఖ్యంగా ఎన్నికల కమిషన్‌కు ఉన్న అధికారాలేమిటో టీఎన్ శేషన్ నిరూపించాక.. ఎవరూ అలా భావించడం లేదు కూడా.

ఈ వేటు పరిణామ క్రమాన్ని ఓ సారి పరిశీలిస్తే... 2015లో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ భారీ మెజారిటీతో విజయం సాధించాక, పార్టీలో పదవుల కోసం పందేరాలు ప్రారంభమయ్యాయి. అసమ్మతి చెలరేగ కుండా చూసే క్రమంలో ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రివాల్ కొంత మంది పార్టీ ఎమ్మెల్యేలను పార్లమెంటరీ కార్యదర్శులుగా నియమించారు. వీరికి మంత్రులతో సమానంగా కార్యాలయం, కారు, ఇతర సౌకర్యాలు కల్పించారు. 2015 జూన్‌లో ఢిల్లీ శాసన సభ్యుల (అనర్హత తొలగింపు) చట్టాన్ని కేజ్రీవాల్ సర్కారు సవరించి, పార్లమెంటరీ కార్యదర్శుల పదవులను ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ పరిధి నుండి తప్పిస్తూ అసెంబ్లీ తీర్మానం కూడా చేయటంతో ఈ నియామకాలపై వివాదం సాగింది. వీరికి జీత భత్యాలు, వసతులు కల్పించడం లేదని ఢిల్లీ ప్రభుత్వం స్పష్టం చేసినా... తీర్మానాన్ని రాష్ట్రపతి ఆమోదించలేదు. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ ఆమోదం లేదనే కారణంగా వీరి నియామకాన్ని హైకోర్టు కొట్టివేసింది. బాధ్యతలు తీసుకోకముందే వారి పదవులు పోయాయి అని హైకోర్టు వ్యాఖ్యానించింది.

ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ పార్లమెంటరీ కార్యదర్శులు లాభదాయక పదవులు నిర్వర్తించిన నేపథ్యంలో వీరిని అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ న్యాయవాది ప్రశాంత్ పటేల్ అప్పటి రాష్ట్రప తి ప్రణబ్ ముఖర్జీకి పిటిషన్ పంపారు .వేతనం, ఇతర సదుపాయాలను అను భవిస్తున్న శాసనసభ్యులు, పార్లమెంటరీ కార్యదర్శులుగాకూడా ఆర్థిక ప్రయో జనం పొందారని, 1997లో కేంద్రం తీసుకొచ్చిన చట్టం ప్రకారం ఒకరు ఆర్థిక ప్రయోజనాలు కలిగిన జోడు పదవుల్లో కొనసాగరాదన్న నిబంధనలను ఉల్లంఘించినందున వీరిని అనర్హులుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ పిటిషన్‌ని కేంద్ర ఎన్నికల సంఘానికి పంపించి తగిన విచారణ చేసి నివేదిక అందించాల ఆదేశాలిచ్చారు రాష్ట్రపతి. దీంతో ఈ విషయంపై ఎన్నికల సంఘం విచారణ జరిపింది. దీంతో ఈ అంశంపై నిర్ణయం తీసుకునే ముందు తమ వాదన వినాలంటూ 20 మంది ఎమ్మెల్యేలు ఎన్నికల కమిషన్ ముందుకు వచ్చా రు. తాము బాధ్యతలే స్వీకరించనప్పుడు, జోడు పదవుల్లో ఉన్నామన్న ఆరోపణ లపై తగిన జవాబిచ్చారు. ప్రభుత్వం అదనంగా కల్పించిన సౌకర్యాలను వదులు కున్నామని, తమపై అనర్హత వేటు వేయవద్దని వాదించారు. మరోవైపు ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. అయితే 21 మంది ఆప్ ఎమ్మెల్యేలు నిబంధనలకు విరుద్ధంగా ఏడాదిన్నర పాటు పార్లమెంటరీ కార్యదర్శుల పదవిలో ఉండటం లాభదాయక పదవులను చేపట్టినట్టేనని, ఫలితంగా ఎమ్మెల్యేలుగా అనర్హులు అవుతారని రాష్ట్రపతికి ఈసీ ప్రతిపాదన పంపింది. ఈ సిఫార్సును వ్యతిరేకిస్తూ ఏఏపీ ఎమ్మెల్యేలు ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలోనే 2016 లోనే ఢిల్లీ ప్రభుత్వం పంపించిన ఈ సవరణ బిల్లును రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ తిరస్కరించారు. ఇది జరిగిన అనంతరం ఢిల్లీ హైకోర్టు కూడా ఇరవై ఒక్క మంది శాసన సభ్యులను పార్లమెంటరీ కార్యదర్శులుగా నియమించటాన్ని కొట్టివేసింది. దీంతో కేజ్రీవాల్ ప్రభుత్వం ఇరకాటంలో పడింది దీంతో వారందరినీ అనర్హులుగా ప్రకటించాలంటూ కాంగ్రెస్, బీజేపీ ఇసిని డిమాండ్ చేస్తూ వస్తున్నాయి.

ఈ క్రమంలోనే 21 మంది ఎమ్మెల్యేలలో 20 మందిని అనర్హులుగా ప్రకటించాలంటూ రాష్టపత్రికి సిఫార్సు చేసింది. వీరిలో ఆప్ ఎమ్మెల్యేగా ఉంటున్న జర్నైల్ సింగ్ గత ఏడాది ఫిబ్రవరిలో తన పదవికి రాజీనామా చేసి, పంజాబ్ అసెంబ్లీ ఎన్ని కల్లో పోటీ చేశారు. దీంతో విచారణ పరిధి నుంచి ఆయనను మినహాయించారు. తాజా అనర్హత వేటుతో 20 మంది శాసన సభ్యత్వం కూడా రద్దవుతుంది. దీని పర్యవసానంగా కేజ్రీవాల్ ప్రభుత్వం పడిపోతుందని బీజేపీ ఒకప్పుడు ఆశించింది. దీనికి తోడు ఇప్పటికే ఆప్ ఎమ్మెల్యేలు పలు అవినీతి, ఇతర కేసులను ఎదుర్కొంటు కోర్టుల వెంబడి తిరుగుతుండటంతో. వీరిలో కనీసంగా 10 మందిపై వేటు పడే అవకాశాలున్నాయని కమలనాథులు ఆశించారు. అయి తే కేసులను ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేల సభ్యత్వం ఇంతవరకు రద్దు కాలేదు. సమీప భవిష్యత్తులో అయ్యే అవకాశమూ కనిపించడం లేదు. అయితే కేవలం రెండు రోజుల్లో పదవి విరమణ చేస్తున్న ప్రధాన ఎన్నికల కమిషన్ జోతి రాష్ట్రపతికి సిపారసు చేయటం వెనుక మోడీ సర్కారు కుతంత్ర ముందన్నది ఆప్ వర్గాల ఆరోపణ. రాష్ట్రపతి తాజా వేటుతో మొత్తం 70 అసెం బ్లీ స్థానాలు ఉన్న ఢిల్లీ అసెంబ్లీలో ఏఏపీ సంఖ్యాబలం 65. ఇప్పుడు 20 మంది పై వేటు పడటంతో 45కు తగ్గింది. అయితే ఇది మేజిక్ ఫిగర్‌కు తగినట్టు ఉంది. నిజానికి రాజ్యాంగ పరిధిలో లాభదాయక పదవులన్న పదానికి తగిన నిర్వచనం చట్టంలో లేదు. అయితే చట్టసభ్యులు జోడు పదవుల అనర్హత పరిధిలోనికి రాని అంశాలపై వివరాలు మాత్రమే ఉన్నాయి. వీటిపై రాజ్యాంగ అధికరణ 103(2) ప్రకారం రాష్ట్రపతిదే తుది నిర్ణయం. ఎన్నికల సంఘ అభిప్రాయం మేరకే ఆయన తుది నిర్ణయంతీసుకోవాలని ఈ అధికరన స్పష్టం చేస్తోంది.

గతంలోతమిళనాడులోని ఎం.జి. రామచంద్రన్ నేతృత్వంలోని అన్నాడిఎంకె ప్రభుత్వం ఆ పార్టీ పార్లమెంటు సభ్యుడు ఆర్. మోహనరంగంని ఢిల్లీలో ప్రత్యేక ప్రతినిధిగా నియమించినప్పుడు రాజ్యసభ సభ్యత్వాన్ని కోల్పోవలసి వచ్చింది. అలాగే రాజ్యసభ సభ్యురాలిగా ఉన్న సినీ నటి జయాబచ్చన్‌ని యుపిప్రభు త్వం ఆ రాష్ట్ర చలన చిత్ర అభివృద్ధి మండలి చైర్‌పర్సన్‌గా నియమించడంపై వ్యక్తమైన అభ్యంతరాలను పరిగజనలోనికి తీసుకున్న అప్పటి రాష్ట్రపతి అబ్దుల్ కలాం 2004లో ఆమె లోక్సభ సభ్యత్వాన్ని రద్దు చేసిన విషయం ప్రస్తావనర్హం. ఈ విషయమై జయబచ్చన్ సుప్రీంకోర్టుని ఆశ్రయించినా 2006లో రాష్ట్రపతి నిర్ణయం సబబేనని తీర్పునీయటం గమనార్హం. ఇదే ఏడాది కాంగ్రెస్ పార్ట అధి నేత్రి సోనియాగాంధీ ఇటు ఎంపిగా, అటు జాతీయ సలహా మండలి చైర్మన్‌గా వ్యవహరించిన తీరుపైనా ఆరోపణలు రావటంతో ఇరు పదవులకు రాజీనామా చేయాల్సి వచ్చిందామె. అంటే ప్రజా ప్రతినిధులు, లాభదాయక పదవుల విషయంలో స్పష్టమైన చట్టాలు లేక పోయినా వివిధ అంశాలలో కోర్టుల ఇచ్చిన తీర్పులే పరిగణలోనికి తీసుకోవాలసి ఉంటుంది. ఈ తరహా సమస్యలు ప్రభుత్వాలకు ఎన్ని సార్లు ఎదురవుతున్నా, న్యాయస్థానాలలో నియామకాలపై మెట్టి కాయలు పడుతున్నా వివిధ రాష్ట్రప్రభుత్వాలు పార్లమెంటు కార్యదర్శుల పదవుల నియామకం వైవు మొగ్గు చూవుతునే ఉన్నాయి. ఇందుకు ప్రధాన కారణం మంత్రి పదవుల కన్నా వాటిని ఆశించే శాసనసభ్యులు ఎక్కువ కావటం. రాష్ట్ర అసెంబ్లలలో 15% మించి సభ్యులకు పదవులు ఇవ్వరాదన్నది రాజ్యాంగంలోని 164(1ఎ) అధికరణ స్పష్టం చేస్తోంది. అంటే మంత్రి పదవి రాని వారంతా అసమ్మతి బాట పట్టటం ఖాయం. దీంతో వారిని బుజ్జగించే యత్నంలో మంత్రి హోదాలోని అన్ని వసతులు ఇచ్చేందుకు ఇది అనుకూలమైన దారి కావటమే. వీటిపై విపక్షాలో, ఇతరులో ఇసినో, కోర్టునో ఆశ్రయిస్తే, తీర్పులు వచ్చేసరికి సమయం పడుతుంది కనుక ఈ తరహా పదవుల పందేరంకు తెరలేపాయి.

రాష్ట్రపతి నిర్ణయంపై ఏఏపీ ఆగ్రహం వ్యక్తం చేస్తుంటే,. మరోవైవు, బీజేపీ, కాంగ్రెస్ దీనిని స్వాగతించాయి. నిజానికి ఈ తరహా పదవులకు శ్రీకారం చుట్టిందే ఈ రెండు పార్టీలు 1990 దశకం చివరిలో బీజేపీకి చెందిన సాహిబ్ సింగ్ వర్మ ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒక ఎమ్మెల్యేను పార్లమెంటరీ కార్యదర్శిగా నియమించుకున్నారు. కాంగ్రెస్‌కి చెందిన షీలాదీక్షిత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముగ్గురు ఎమ్మెల్యేలు పార్లమెంటరీ కార్యదర్శులుగా ఉన్నారు.

ఇటు తెలంగాణలోనూ అటు పశ్చిమబెంగాల్లోనూ జరిగాయి. ఈ విషయంలో ప్రభుత్వాలకుచుక్కెదురు కావటంతో ఆ ప్రతిపాదనలని విరమించుకున్నాయి. ఇక హర్యానా, పంజాబ్, మధ్య ప్రదేశ్, రాజస్థాన్, కర్ణాటక తదితర పద కొండు రాష్ట్రాలలో పార్లమెంటరీ కార్యదర్శులుఉన్నారు. ఈ పార్లమెంటరీ కార్యదర్శుల నియామకంపై పంజాబ్– హర్యానా హైకోర్టులో వ్యాజ్యం నడుస్తు న్నది. గోవా, హిమాచల్ ప్రదేశ్‌లలో ఈ తరహా నియామకాలను ఆయా న్యాయ స్థానాలు కొట్టివేశాయి. కానీ ప్రస్తుత కేసులో ఢిల్లీ శాసనసభ్యుల సంఖ్య 70 అయినందున, రాజ్యాంగం ప్రకారం అక్కడ ముఖ్యమంత్రితో సహా ఏడు గురు మాత్రమే ఉండాల్సి ఉండగా సిఎం కేజ్రీవాల్ చూపిన అత్యుత్సాహానికి ఫలితం రాష్ట్రపతి నిర్ణయంగా కనిపిస్తోంది. మరి ఆప్ ఎన్నికలకు సిద్ధమవుతున్నట్టే కని పిస్తున్నా ఈ తరహా నియామకాలు జరిపిన రాష్ట్రాలలో మాత్రం ఏం కానుందోననే ఆందోళన నెలకొంది.

చరిత్రలో ఈరోజు


జనవరి 24

1757: బొబ్బిలి యుద్ధం జరిగింది.
1886 : యాత్రా చరిత్ర ప్రకారం ఆదివారమునాడు బొబ్బిలి రాజా వారైన వూసపాటి ఆనంద గజపతి రాజు గారి దక్షిణదేశ యాత్ర ప్రారంభించారు.
1950: జనగణమన గీతాన్ని జాతీయ గీతంగా భారత ప్రభుత్వం స్వీకరించింది.
1981: కాంచనమాల తెలుగునటి మరణం.
1966: భారత ప్రధానమంత్రిగా ఇందిరా గాంధీ నియమితులైనది.
1712: ఫ్రెడరిక్ లేదా ఫ్రెడరిక్ ది గ్రేట్ ప్రష్యా రాజు జననం.
1905: భీమవరవు నరసింహారావు, తెలుగు సినిమా సంగీత దర్శకులు, రంగస్థల నటుడు జననం.

బొబ్బిలి యుద్ధం

బొబ్బిలి యుద్ధం ఆంధ్ర ప్రదేశ్ చరిత్రలో ఒక ప్రముఖ ఘట్టం. 1758 జనవరి 24న బొబ్బిలి సంస్థాన సైన్యానికి, ఫ్రెంచి, విజయనగర సంస్థాన సంయుక్త సైన్యానికీ మధ్య జరిగిన యుద్ధమే బొబ్బిలి యుద్ధంగా పేరుగాంచింది. 18 వశతాబ్ది మధ్య కాలంలో బొబ్బిలి జమీందారుగా ఉన్న రాజా గోపాలకృష్ణ రంగారావుకు, విజయనగర సంస్థానం ప్రభువు వూసపాటి పెద విజయరామరాజుకూ మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేంత వైరం ఉండేది. ఫ్రెంచి కమాండర్ ఇన్ ఛీఫ్ బుస్సీ వద్ద తనకున్న పలుకుబడిని ఉపయోగించుకుని, పక్కలో బల్లెంలా ఉన్న తన పొరుగు రాజును ఇక్కడి నుండి తరిమికొట్టాలని పెదవిజయరామరాజు భావించాడు. బొబ్బిలి పాలకులు మిగిలిన జమీందార్లలాగా ఫ్రెంచి వారితో సత్సంబంధాలు నెలకొల్పుకోక, తమ చర్యల ద్వారా ఫ్రెంచి కమాండర్ బుస్సీతో శత్రుత్వాన్ని పెంచుకున్నారు. ఈచర్యలన్నిటి పర్యవసానమే బొబ్బిలి యుద్ధం.

జనగణమన జాతీయగీతం



జనగణమన భారత జాతీయగీతం. నోబెల్ బహుమతి గ్రహీత, రవీంద్రనాథ్ టాగోర్ రాసిన బెంగాలీ గీతంలోని మొదటి భాగం ఇది. 1911లో మొదటి సారిగా పాడిన ఈ గీతాన్ని 1950 జనవరి 24న జాతీయగీతంగా రాజ్యాంగ సభ స్వీకరించింది. ఈ గీతానికి సంగీత బాణీ కూడా టాగోరే సృష్టించాడు. బాణీ కనుగుణంగా ఈ గీతాలాపన చేసేందుకు 52 సెకండ్లు పడుతుంది. అప్పుడప్పుడు మొదటి, చివరి పాదాలను మాత్రమే పాడే పద్ధతి కూడా ఉంది. దీనికి 20 సెకండ్లు పడుతుంది. ఠాగూర్ జనగణమనను 1919లో చిత్తూరు జిల్లాలోలని మదనపల్లెలో ఆంగ్లములోకి తర్జుమా చేశాడని భావిస్తారు. ఈ తర్జుమా ప్రతి నేటికినీ బీసెంట్ థియోసాఫికల్ కాలేజీలోని మదన పల్లెలో యున్నది. మొదటిసారి బహిరంగంగా జనగణమన గీతాన్ని ఆలపించింది మదనపల్లెలోనే.

కాంచనమాల



కాంచనమాల మార్చి 5, 1917 జన్మించి, జనవరి 24, 1981న మరణించారు. తొలితరం నటీమణులలో ఒకరు. ఆంధ్రా ప్యారిస్‌గా పేరుపొందిన తెనాలి పట్టణం ఆవిడ స్వస్థలం. ఆ కాలంలో బాగా పేరు తెచ్చుకున్న నటీమణులలో ఈవిడా ఒకరు. కాంచనమాల తెనాలికి చెందిన గాలి వెంకయ్య అనే యువకుణ్ణి ప్రేమించి పెళ్ళాడారు. చిన్నాన్న దగ్గర సంగీతం నేర్చుకున్న కాంచనమాల ఓ చిన్న పాత్ర ద్వారా సినిమాలో ప్రవేశించారు. కాంచనమాల రూపలావణ్యం, విశాలనేత్రాలు, అందమైన ముఖం చూసి సి. వుల్లయ్య ఆమె చేత వై.వి.రావు నిర్మించిన శ్రీకృష్ణ తులాభారములో మిత్రవింద వేషం వేయించారు. ఆ సినిమాలో తన అందంతో అందరి చూవులని తన వైవుకి తిప్పుకున్నారు ఈమె. ఆ తర్వాత చిత్రం వీరాభిమన్యు (1936)లోనే ఆమె కథానయిక స్థానం దక్కించుకున్నారు. ఆ తర్వాత వరుసగా విప్రనారయణ (1937), మాలపిల్ల (1938), వందేమాతరం (1939), మళ్ళీ పెళ్ళి (1939), ఇల్లాలు (1940), మైరావణ, బాలనాగమ్మ వంటి సినిమాలలో కథానాయిక పాత్ర పోషించారు. విప్రనారాయణలో దేవదేవిగా ఆమె అందం, అభినయం అప్పటి ప్రేక్షకులకు సూదంటు రాయిలా గ్రుచ్చుకుంది.

చీపురుకి మురికి ఆప్ పంచాయితీ



–డా.డి.వి.జి.శంకరరావు,
మాజీ పార్లమెంటు సభ్యుడు
పార్వతీ వురం, విజయనగరం జిల్లా

లాభదాయక పదవులు నిర్వహిస్తున్నం దుకు గానూ ఇరవై మంది ఆప్ శాసన సభ్యులు అనర్హతకి గుర వుతున్నారు.. ఎన్నికల సంఘం సిఫార్సుల మేరకు, రాష్ట్ర పతి తీసుకున్న నిర్ణయం తో.ఈ పరిస్థితి ఏర్పడడంలో ఎన్ని రాజకీయాలు దాగివున్న ప్పటికీ,అసలు దోషం ఆప్ పార్టీ స్వయంకృతమే.చట్ట సభల్లో సభ్యులై ఉండీ, ప్రభుత్వం పరి ధిలోని ఏ రకమైన లాభదాయక పదవినీ చేపట్ట రాదని, చేపడితే అనర్హత వేటు పొంచి ఉంటుందనీ స్పష్టమైన నియమాలను చట్టాల్లో పొందుపరచడం జరిగింది. ఆ రకంగా అధినేత లైనా ఇబ్బందులు పడిన ఉదంతాలు గతంలో ఉన్నాయి. అయినా కేజ్రీవాల్ రిస్కు తీసుకున్నారు, తమ పార్టీలో రాజకీయ అవ సరాల నిమిత్తం. తెలిసే తీసుకున్న నిర్ణయానికి ఆయన భాధ్య త వహించవల్సిందే మరి. పైగా బలమైన రాజకీయ శత్రువు లున్నప్పుడు,ఛాన్స్ ఎలా తీసుకుంటారు?తాను స్వచ్ఛమైన రాజకీయాలే చేస్తాను అని వచ్చిన మనిషి, తానూ ఆ తానులో ముక్కయి పోయారు. ఊడ్చాల్సిన చీవురుకే ఉన్న మురికంతా అంటినట్టు తయారైంది పరిస్థితి. ఎన్నికల కమిషన్ నిప్పు కాక పోవచ్చు.కాకాక్షి న్యాయం అమలు చెయ్యొచ్చు. కానీ అందుకు అవకాశం కల్పించింది తానే కదా.

సమాజాన్ని బాగు చేయాలని వచ్చిన రాజకీయ పార్టీ ఇప్పుడికిప్పుడు ఫక్తు రాజకీయ పార్టీగా మారితే ఎలా ఉంటుందనటానికి ఆప్ ఓ ప్రధాన ఉదాహరనగా భారత రాజకీయ చరిత్రలో నిలచిపోతుందనటానికి తాజాగా జరుగుతున్న పరిణామాలే పెద్ద ఉదాహరణగా నిలుస్తాయనటంలో సందేహం లేదు. ఇప్పటికే శాసనసభ్యుల అనర్హతని అంగీకరించి ప్రజలలో మంచి మార్కులు కొట్టేయాలని ప్రయత్నం చేస్తూనే, ఆయా నియోజవర్గాలలో వాస్తవాలను ప్రచారం చేసేలా రంగాన్ని సిద్ధం చేసింది. దీనికి తోడు అవసరమైతే పార్టీ నేతలలో పెక్కుమంది రాజీనామా చేసేందుకు కూడా సిద్ధం కావాలని కేజ్రీవాల్ పిలుపు నివ్వటంతో ఆదిశగా అంతా సిద్ధమైనట్లు సమాచారం.

దూరవిద్యలో అడ్డదారికి చెల్లు చీటీ!

- ఇంజనీరింగ్‌లోనూ దూరవిద్య ప్రమాదకరం
- ప్రణామాలు లేక నిర్వీర్యమవ్వటం ఖాయం
- ఇప్పటికే చిత్తూరు జిల్లాలో న్యాయ విద్యపై ఆరోపణలు
- నేటికీ సుప్రీం ఆదేశాలు అమలు సందేహమే...
- గుణాత్మక విద్య అందించడంలో అంతా విఫలం





–శ్రీనివాస్ చిరిపోతుల, జయశంకర్ జిల్లా.
ఫోన్ 9603471199

దూరవిద్య విధానం ద్వారా ఇంజినీరింగ్ వంటి సాంకేతిక కోర్సులు అందించరాదని సర్వోన్నత న్యాయస్థానం తాజాగా తీర్పు ఇచ్చింది. దేశంలోని 4విశ్వవిద్యాలయాలు దూరవిద్య ద్వారా అందించిన పట్టాలను కోర్టు రద్దు చేసింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఏకే గోయల్, జస్టిస్ యూయూ లలిత్‌లతో కూడిన ధర్మాసనం ఈ సంచలన తీర్పు వెలువరించింది. రాజస్థాన్‌లోని రాజస్థాన్ విద్యాపీఠ్, తమిళనాడులోని వినాయక మిషన్ రీసెర్చ్ ఫౌండేషన్ సంస్థలు 2001 నుంచి ఇచ్చిన పట్టాలు దీంతో విలువ లేనివిగా మారిపోయాయి. వాటిని వెనక్కు తీసుకొని, సంబంధిత అభ్యర్థులకు ఇచ్చిన పదోన్నతులను ఉపసంహరించు కోవాలని సుప్రీం స్పష్టీకరించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వేలమంది విద్యార్థులు ఆయా సంస్థల్లో ఇంజి నీరింగుతో పాటు పలురకాల కోర్సులు చదివారు. వాటి ఆధారంగా వందల మందికి ఉద్యోగాలిచ్చారు, వేలమందికి పదోన్నతులు కల్పించారు. ఆయా సంస్థలను నిషేధిత జాబితాలో పెట్టాలని గతంలోనే టాండన్ కమిటీ నివేదించినా పట్టించుకోలేదు. కేంద్ర ప్రభుత్వం 1994లో వెలువరించిన ఉత్తర్వులు ప్రస్తుత సమస్యకు కారణమయ్యాయి.

సుప్రీంకోర్టు సరికొత్త తీర్పువల్ల అభ్యర్థులు మళ్ళీ శల్యపరీక్షకు నిలబడాల్సిన అసాధారణ పరిస్థితి తలె త్తింది. యూ జీసీ చట్టం సెక్షన్–23 ప్రకారం ఇకపై ఆయా సంస్థలు పేరును వాడకూడదు. ఈ పరి ణామాల వల్ల కేంద్ర ప్రభుత్వం గతంలో జారీచేసిన ఉత్త ర్వు– 386తో పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పలు శాఖలు ఇచ్చిన జీఓలనూ రద్దు చేయాల్సి ఉం టుంది. రోజు వారీ తరగతులకు హాజరు కాకుండా వివిధ కోర్సుల్లో ఉన్నత విద్య అభ్యసించాలనుకునే వారికి దూరవిద్య విధానం చక్కటి మార్గం. ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం, డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ వంటి సంస్థలు ఈ రంగంలో విశేష సేవలు అందిస్తు న్నాయి. ఇతర విశ్వ విద్యాలయాలూ దూరవిద్య విభాగాలను ఏర్పాటు చేశాయి. తెలంగాణలో ఉన్నత విద్యను పటిష్ఠీకరించేందుకు అవసరమైన చర్యలనూ ఆ రాష్ట్రం తీసుకొంటోంది. కీలకమైన దూరవిద్య విభాగాలపై ప్రభుత్వ స్థాయిలో నియంత్రణ తక్కువగా ఉంది.

వేలమందికి ఉన్నత విద్యను, ఉద్యోగాలు, పదోన్నతులను కల్పించే ఇలాంటి సంస్థల పనితీరుపై ప్రభుత్వ నిఘా పెరగాలి. పౌర సమాజమూ అక్రమాలపై ఓ కన్నేసి ఉంచాలి. అప్పుడే వివాదాలకు అతీతం గా దూరవిద్య వన్నెలీనుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా ఏర్పాటు చేయ నున్న ఆరు ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు భూములు కేటాయిస్తూ ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీచేసింది. వాస్తవానికి విద్యను నిర్వచించడం సులభమైన విష యం కాదు. దేశకాల పరిస్థితులను బట్టి దాని నిర్వచనం కూడా మారుతూ వచ్చింది. విద్యా కార్యక్రమాలు కూడా సమాజ అవసరా లకు అనుగుణంగా మార్పులు చోటు చేసుకుంటున్నాయి. విద్య ప్రజల అవసరాలను ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ, ఆధునికతను సంతరించుకుంటూ ఉత్పత్తిని పెంచుతూ సాంఘిక, జాతీయ సమైక్య తను పెంచేదిగా ఉండాలని రాధాకృష్ణ కమిషన్ 1948లోనే చెప్పింది. సాంఘిక, నైతిక, ఆధ్యాత్మి క విలువలను పెంచేదిగా ఉండాలని కూడా చెప్పింది. అందుకే విద్య ప్రాముఖ్యాన్ని గుర్తించి విద్యను ఉమ్మడి జాబితాలో చేర్చారు. స్వాతంత్రం వచ్చిన దగ్గరి నుంచి విద్యా వ్యవస్థలో చాలా విజయాలు సాధించినప్పటికి గుణాత్మక విద్యను అందించడంలో మాత్రం విఫలమైనట్లుగానే భావించవలసి వస్తుంది.

సూర్య
హైదరాబాద్
బుధవారం
24 జనవరి 2018
5



జపాన్‌ను అధిగమించనున్న భారత్: ప్రైస్ వాటర్ హౌస్ కూపర్స్

న్యూఢిల్లీ: ప్రపంచంలో పెట్టుబడులకు ఆకర్షణీయమైన దేశంగా భారత్ ఐదో స్థానంలోకి వచ్చేయనుంది. ప్రపంచవ్యాప్తంగా వివిధ కంపెనీల సీఈవోలతో నిర్వహించిన సర్వేలో ఈ వివరాలు తెలిశాయి. 2018లో భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా నిలుస్తుందని అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ సైతం స్పష్టం చేసింది. ఆర్థిక రికవరీ వాతావరణం కనిపిస్తుండడంతో ఈ మేరకు అంచనా వేసింది. ప్రైస్ వాటర్ హౌస్ కూపర్స్ ఆడిట్ సంస్థ ఈ సర్వే నిర్వహించింది. అమెరికా, చైనాలు పెట్టుబడుల ఆకర్షణకు మొదటి రెండు స్థానాల్లో ఉంటాయని, అమెరికాలో వృద్ధి మరింత వేగాన్ని సంతరించుకుంటుందని పేర్కొంది. చైనా తన పాప్యులారిటీని పెంచుకుంటుందని, భారత్ తన స్థానాన్ని కొంత మెరుగుపరుచుకుని జర్మనీ, బ్రిటన్ తో సమానంగా పెట్టుబడులను ఆకర్షిస్తుందని సర్వే స్పష్టం చేసింది. దావోస్ లో అంతర్జాతీయ ఆర్థిక పోరం సమావేశం నేపథ్యంలో ఈ నివేదిక విడుదల కావడం గమనార్హం. ప్రస్తుతం ఐదో స్థానంలో ఉన్న జపాన్ ఆరుకు పడిపోనుంది. బ్రెజిల్, మెక్సికో, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా తర్వాతి స్థానాల్లో ఉంటాయి.




23-1-2018 ... మార్కెట్ సమాచారం

సెన్సెక్స్	
ఆరంభం	34,630.72
గరిష్ఠం	35,150.21
కనిష్ఠం	34,621.67
ముగింపు	**36,139.98**
మార్పు (పా)	341.97
మార్పు (శా)	0.93

నిఫ్టీ	
ఆరంభం	10,993.01
గరిష్ఠం	11,092.00
కనిష్ఠం	10,083.45
ముగింపు	**11,083.70**
మార్పు (పా)	117.50
మార్పు (శా)	1.07

ఎన్ఎస్ఈ ఇండియా మార్కెట్ గ్రాఫ్



సెక్టోరల్ ఇండెక్స్‌లు

ఇండెక్స్	ప్రస్తుతం	మార్పు (పా)	మార్పు (శా)
S&P BSE SENSEX 50	11,565.50	+114.08	+1.00
S&P BSE SENSEX Next 50	37,400.35	+346.71	+0.94
S&P BSE 100	11,547.46	+112.80	+0.99
S&P BSE Bharat 22 Index	3,881.53	+60.62	+1.59

అత్యధిక లాభాల్లో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
DELTACORP	388.70	+38.45	+10.98
JINDALSTEL	290.75	+27.10	+10.28
STRTECH	395.50	+27.90	+7.59
HATHWAY	45.15	+3.15	+7.50
DEN	129.15	+8.45	+7.00

భారీ నష్టంలో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
RALLIS	251.90	-19.25	-7.10
CANFINHOME	461.30	-24.30	-5.00
GESHIP	434.55	-21.10	-4.63
VIDEOIND	19.90	-0.90	-4.33
GODREJPROP	845.30	-35.65	-4.05

టాప్ టర్నోవర్

కంపెనీ (కోడ్)	ధర (రూ)	టర్నోవర్	వాల్యూమ్
ZEEL	593.80	946.77	15902382
BHARTIARTL	490.90	146.78	2973299
POWERGRID	196.00	146.75	7537042
HDFCBANK	1951.30	141.87	727190
HDFC	1881.75	127.28	676606

రూపాయి మారకపు విలువ

కరెన్సీ	మారకపు విలువ	కరెన్సీ	మారకపు విలువ
డాలర్	63.8895	యూరో	78.1241
యన్	57.6400	పౌండ్	88.5956

పాశ్చాత్య విధానాలు వృద్ధి విఘాతాలు

● ముక్కలైన ప్రపంచాన్ని ఎవరూ కాపాడలేరు ● అభివృద్ధి చెందుతున్న దేశాలే కీలకం ● ప్రపంచ ఆర్థిక సదస్సులో రాజన్ ● 10 శాతం వృద్ధి రేటును భారత్ సాధించగలదు ● నీతి ఆయోగ్ మాజీ ఉపాధ్యక్షుడు అరవింద్ పనగరియా

దావోస్: అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల సాయం లేకుండా తాము ఎంతో కాలం ముందుకెళ్లలేమన్న విషయాన్ని పాశ్చాత్య దేశాలు గుర్తించాలని భారత రిజర్వు బ్యాంక్ మాజీ గవర్నర్ రఘురాం రాజన్ అన్నారు. ప్రపంచ ఆర్థిక సదస్సు వార్షిక సమావేశానికి హాజరైన రాజన్.. ఏ దేశాన్ని నేరుగా ప్రస్తావించకుండా పాశ్చాత్య విధానాలపై ప్రసంగించారు.

పాశ్చాత్య దేశాల్లో జనాభా పెరుగుతోందన్న విషయాన్ని ఆయా దేశాలు గుర్తించాలి. అంతేగాక.. వారి ఉత్పత్తులకు అభివృద్ధి చెందుతున్న దేశాల నుంచే డిమాండ్ ఎక్కువగా ఉంటుందని గమనించాలి. అభివృాఎద్ధి చెందుతున్న దేశాల అండ లేకుండా పాశ్చాత్య దేశాలు ఎంతోకాలం మనుగడ సాధించలేవు. ఆ విషయాన్ని ఆయా దేశాలు అర్థం చేసుకోవాలి. ఆ దేశాలు సాధించే ప్రయోజనాలను కూడా అభివృాఎద్ధి చెందుతున్న దేశాలతో పంచుకోవాలి. పాశ్చాత్య దేశాల దృాఎక్పథం వీలైనంత త్వరగా మంచిగా మారాలి. లేదంటే ఈ ముక్కలైన ప్రపంచంలో ఏర్పడే సమస్యలను ఎవరూ పరిష్కరించలేరు అని రాజన్ అన్నారు.

ఆదాయ అసమానతల వల్ల ఏర్పడే సమస్యలను పరిష్కరించడానికి సింగపూర్ లాంటి దేశాలు కొన్ని చర్యలు చేపడుతున్నాయని రాజన్ తెలిపారు. మధ్య తరగతి, దిగువ మధ్య తరగతి కలిసి జీవించేలా హౌసింగ్ ప్రాజెక్టులు తీసుకొస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా డ్రైవర్ రహిత కార్ల సాంకేతికపై కూడా రాజన్ ప్రస్తావించారు. టెక్నాలజీ పరంగా అవి మంచివే అయినప్పటికీ.. డ్రైవర్ రహిత కార్లు



ప్రపంచవ్యాప్తంగా అందుబాటులోకి వస్తే.. కొంతమంది ఉపాధి కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు.

కాగా, భారత్‌కు 10శాతం వృద్ధి రేటును సాధించగల సామర్థ్యం ఉందని నీతిఆయోగ్ మాజీ ఉపాధ్యక్షుడు అరవింద్ పనగరియా ధీమా వ్యక్తం చేశారు. న్యూయార్క్‌లోని కొలంబియా యూనివర్సిటీలో జరిగిన ఓ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్ పది శాతం వృద్ధి రేటును సాధించాలంటే అందుకు కార్మిక చట్టాలు, భూసేకరణ చట్టాల్లో ప్రధాన సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రధాని మోదీ ప్రభుత్వం అధికారంలో ఉన్న తొలి మూడేళ్లలో భారత ఆర్థిక వృద్ధి రేటు 7.5 వరకు చేరుకుందన్నారు. కానీ మోదీ ప్రభుత్వం తీసుకున్న పెద్దనోట్ల రద్దు, వస్తు, సేవల పన్ను (జీఎస్‌టీ) వంటి ప్రధాన సంస్కరణల వల్ల వృద్ధి రేటు స్వల్పంగా తగ్గిందని ఆయన తెలిపారు.

ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి భారత్ 6.5 శాతం వృద్ధి రేటును సాధించే అవకాశం ఉందని ఆయన వెల్లడించారు. ఎనిమిది శాతం వృద్ధి రేటును భారత్ సాధించనుందనడంలో ఎటువంటి అనుమానం లేదు. ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ రూపుదిద్దుకుంటోందనే విషయంలో సందేహం లేదు. రెండంకెల వృద్ధిని సాధించాలంటే కార్మిక, భూసేకరణ చట్టాల్లో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అలాగే చైనా వృద్ధి రేటు ఐదు శాతానికి పడిపోతుంది అని ఆయన పేర్కొన్నారు. త్వరలోనే ప్రవేశపెట్టనున్న బడ్జెట్ గురించి కొందరు ఆయనను ప్రశ్నించారు. గత బడ్జెట్‌తో పోలిస్తే ఈ ఏడాది ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌లో చాలా తేడాలు ఉంటాయని పనగరియా తెలిపారు. ఇది సంస్కరణల ఆధారిత బడ్జెట్‌గా ఆయన వర్ణించారు. పెద్ద నోట్ల రద్దు, జీఎస్‌టీ వంటి సాహసోపేత సంస్కరణల అనంతరం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న బడ్జెట్ కావడంతో ప్రస్తుతం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.

పరుగాపని మార్కెట్ బుల్

● 11 వేల మార్క్ ను దాటేసిన నిఫ్టీ! ● తొలిసారిగా 11 వేల మార్క్ ను తాకిన నిఫ్టీ ● ఉత్సాహంగా పెట్టుబడులు పెడుతున్న విదేశీ ఇన్వెస్టర్లు ● 36 వేల మార్క్ ను దాటి ముందుకు వెళుతున్న సెన్సెక్స్ ● రికార్డులను తిరగరాస్తున్న దేశీయ సూచీలు ● ఆనందంలో మదుపర్లు ● ఆరంభం నుంచే లాభాల జోరు




ముంబై: ఇప్పటికే ఆల్ టైమ్ రికార్డుల్లో కొనసాగుతున్న భారత స్టాక్ మార్కెట్ మరింత ఎత్తునకు దూసుకెళ్లింది. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల నుంచి వస్తున్న పెట్టుబడులకు తోడు, మ్యూచువల్ ఫండ్ సంస్థలు, రిటైల్ ఇన్వెస్టర్లు నూతనంగా ఈక్విటీల కొనుగోలుకు దిగుతుండటంతో, మార్కెట్ బుల్ ఎగిరి దుమికింది. ఈ ఉదయం ట్రేడింగ్ ప్రారంభమైన కాసేపటికే ఎన్ఎస్ఈ ఇండియా సూచిక నిఫ్టీ 11 వేల మార్క్ ను అధిగమించగా, బీఎస్ఈ సూచిక సెన్సెక్స్ 36 వేల మార్క్ ను దాటింది. నిఫ్టీ తొలిసారి 11 వేల మార్క్‌ను తాకడం విశేషం. దాదావు అన్ని సెక్టోరల్ ఇండెక్స్ లూ లాభాల్లో కొనసాగాయి.

గత పది రోజులుగా దేశీయ మార్కెట్లు లాభాల బాటలో కొనసాగుతున్నాయి. దీంతో మదుపర్ల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. మార్కెట్ చరిత్రలో తొలిసారి బాంబే స్టాక్ ఎక్స్ఛేంజీ సెన్సెక్స్ 36 వేల మైలురాయిని, జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజీ నిఫ్టీ 11 వేల మైలురాయిని దాటాయి. మంగళవారం ఆరంభం నుంచే సూచీలు రికార్డుల బాట పట్టాయి. బ్యాంకింగ్, టెలికాం, ఐటీ రంగాల షేర్లలో పెట్టుబడులు పెరగడంతో ట్రేడింగ్ మొదలైన కొద్ది సేపటికే నిఫ్టీ 11 వేల బెంచ్‌మార్క్‌ను సెన్సెక్స్ 36 వేల మార్కును దాటాయి. ఇక మార్కెట్ ముగిసే సమయానికి ట్రేడింగ్లో సెన్సెక్స్ 342 పాయింట్ల లాభంతో 36,140 వద్ద, నిఫ్టీ 1శాతం పెరిగి 117 పాయింట్లు ఎగబాకి 11,084 వద్ద స్థిరపడ్డాయి.


డాలర్ రూపాయి మారకం విలువ రూ. 63.81గా కొనసాగుతోంది. ఎన్ఎస్ఈలో వేదాంతా లిమిటెడ్, గెయిల్, ఎస్బీఐ, హిందాల్కో, టాటాస్టీల్ షేర్లు రాణించాయి. ఒక్కో కంపెనీ షేరు విలువ సగటున 3 నుంచి 4శాతం పెరిగింది. ఇక ఐషర్ మోటార్స్, అంబుజా సిమెంట్, జీ ఎంటర్‌టెయిన్‌మెంట్స్, విప్రో, భారతీ ఇన్‌ఫ్రాటెల్ షేర్లు నష్టపోయాయి.

ఆదరణ కలిగిన కంపెనీల్లో ఫెడ్ఎక్స్



న్యూఢిల్లీ: ఫెడ్ఎక్స్ కార్ప్ మరోసారి ప్రపంచంలో అత్యధిక ఆదరణ కలిగిన కంపెనీల జాబితాలో స్థానాన్ని దక్కించుకుంది, ఫార్చ్యూన్ మ్యాగజైన్ ప్రచురించిన సర్వేలో ఈ విషయం వెల్లడైంది. ఈ నివేదికలో ఫెడ్ఎక్స్ 9వ ర్యాంకును సంపాదించింది. ఫైనాన్షియల్ పనితీరు, కార్పొరేట్ పేరుప్రఖ్యాతులకు సంబంధించి ఈ సర్వేలో తొమ్మిది లక్షణాలను పరిగణలోకి తీసుకున్నారు. ప్రపంచంలోనే అత్యధికంగా ఆరాధించే కంపెనీలోల ఒకటిగా ఫెడ్ఎక్స్ మళ్లీ గౌరవాని దక్కించుకుందని కంపెనీ సీఈవో ఫెడ్‌రిక్ డబ్ల్యు స్మిత్ పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న 4లక్షలకుపైగా ఫెడ్ ఎక్స్ టీమ్ సభ్యుల అద్భుతమైన అంకితభావాన్ని ఇది ప్రతిబింబిస్తుందన్నారు.

హెరిటేజ్ ఫుడ్స్ సీఎఫ్ఓకు ఐసీఏఐ అవార్డు




హైదరాబాద్: అగ్రగామి డెయిరీ కంపెనీ హెరిటేజ్‌ఫుడ్స్ లిమిటెడ్ సీఎఫ్ఓ ప్రభాకర్ నాయుడు ఇటీవల 11వ ఐఈఎఐ అవార్డ్-2017 నుంచి అగ్రికల్చరల్ సంబంధిత సర్వీసుల విభాగానికి సంబంధించి ఉత్తమ అవార్డు అందుకున్నారు. ఈ అవార్డును కేంద్ర మంత్రి సురేష్ ప్రభు అందజేశారు. ఈ అవార్డుల కార్యక్రమం ఐసీఏఐ ప్రెసిడెంట్ నీలేష్ వికాంశీ, వైస్ ప్రెసిడెంట్ ఎన్‌డీ గుప్తాల సమక్షంలో జరిగింది. ఈ సందర్భంగా హెరిటేజ్ ఫుడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బ్రాహ్మణి నారా మాట్లాడుతూ తమ సంస్థలో సీఎఫ్ఓ ఎక్సలెన్స్‌ను గుర్తించి ఈ ప్రతిష్టాత్మక అవార్డు అందించినందుకు ఐసీఐఏ ఇన్‌స్టిట్యూట్‌కు కృతజ్ఞతలు. ఈ అవార్డు సంస్థ సిబ్బందికి మరింత ప్రోత్సాహాన్ని అందిస్తుంది. అలాగే వారు మరింత అంకితభావంతో పనిచేసేందుకు దోహదపడుతుందన్నారు.

భారత గ్రాడ్యుయేట్లు బలహీనులు: చైనా

న్యూఢిల్లీ: బిజినెస్ గ్రాడ్యుయేట్లు... భారత్‌కు బలమైన వారు కాదట. వీరు భారత్‌కు బలహీనంగా మారుతున్నట్టు చైనా వ్యాఖ్యానించింది. చాలా మంది బిజినెస్ గ్రాడ్యుయేట్లు అమెరికాలోని టాప్ బహుళ జాతీయ కంపెనీలు గూగుల్, మైక్రోసాఫ్ట్‌ల్లో టాప్ పోస్టుల్లో ఉన్నారని, వారు సొంతంగా మల్టినేషనల్ కంపెనీలు నిర్మించనంత వరకు భారత్‌కు ఎలాంటి ఉపయోగకరం లేదంటూ పేర్కొంది. భారత్‌లో ఎంబీఏ గ్రాడ్యుయేట్లు అత్యధికంగా ఉన్నారని, అది భారత్‌కు ఒకానొక బలమైనప్పటికీ, ఉద్యోగాల పరంగా చూస్తే వారు భారత ఆర్థిక వ్యవస్థకు బలహీనంగా మారుతున్నట్టు చైనీస్ ప్రభుత్వ రంగ న్యూస్ అవుట్‌లెట్ గ్లోబల్ టైమ్స్ తన ఆర్టికల్‌లో తెలిపింది. ఉన్నత స్థాయి టెక్నికల్, మేనేజ్‌మెంట్ స్టాఫ్ ఎక్కువగా విదేశీ కంపెనీలకే సేవలందిస్తున్నారని పేర్కొంది. దీంతో ఆర్థిక వృద్ధిలో భారత్, చైనాను అధిగమించలేకపోతుందని తెలిపింది. ప్రతిభావంతులైన భారత మేనేజర్లతో భారత్ సొంతంగా బహుళ జాతీయ కంపెనీలను ఏర్పాటుచేయాల్సి ఉందని వివరించింది. 'ఆర్థిక వృద్ధిని పెంచుకోవాలంటే, భారత్‌కు ఉన్నత స్థాయి కంపెనీలు కావాలి. సొంతంగా టాప్ మల్టినేషనల్ కంపెనీలను నిర్మించుకోవాలి. భారతదేశం వ్యవస్థాపకతకు మరింత సానుకూల వాతావరణాన్ని కల్పించాలి' అని గ్లోబల్ టైమ్స్ ఆర్టికల్ ప్రచురించింది. సొంత వ్యాపారాలు వృద్ధి చేసుకోవడానికే భారత్, మంచి వాతావరణం కల్పించనప్పుడు, విదేశీ పెట్టుబడిదారులకు మంచి వాతావరణం ఎలా సృష్టిస్తారని ప్రశ్నించింది. ప్రధాని నరేంద్రమోదీ ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెడుతున్నప్పటికీ, విదేశీ పెట్టుబడులు పలు సవాళ్లను ఎదుర్కోవాల్సిందేనని వ్యాఖ్యానించింది. చైనాతో భారత్‌ను పోల్చినప్పుడు, చైనా శరవేగంగా అభివృద్ధి చెందుతుందని తెలిపింది. ఎందుకంటే తమ దేశంలో చాలా మంది ప్రజలు వ్యాపారాలను స్థాపించడం, మార్కెట్ ఆర్థిక సంపదకు తోడ్పడటం, ఆర్థికవృద్ధికి వునాది వేయడం చేస్తున్నారని పేర్కొంది.

గుంటూరులో అగర్వాల్స్ పెడియాట్రిక్ లాంజ్



గుంటూరు: డాక్టర్ అగర్వాల్స్ ఐ హాస్పిటల్ గుంటూరులో ప్రత్యేకంగా పెడియాట్రిక్ లాంజ్‌ను ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ భైరపనేని విజయబాబు, డాక్టర్ మేఘన కూరపాటి తదితరులు పాల్గొన్నారు. ఈ ఎక్స్‌క్లూజివ్ లాంజ్ ద్వారా పెడియాట్రిక్ ఐ సేవలైనటువంటి ఫ్యూజన్ టెస్టింగ్, స్టీరియోప్సిస్ టెస్టింగ్, కన్వర్జన్స్ మరియు డైవర్జెన్స్ టెస్టింగ్, ప్రిజమ్స్‌తో పూర్తిస్థాయి స్క్వింట్ మొదలైనవి అందుబాటులోకి వస్తాయి. ఈ సందర్భంగా మెడికల్ డైరెక్టర్ డాక్టర్ భైరపనేని విజయబాబు మాట్లాడుతూ ప్రత్యేకమైన పెడియాట్రిక్ లాంజ్‌ను గుంటూరు హాస్పిటల్‌లో ప్రారంభించడం మాకు చాలా ఆనందంగా ఉంది. ప్రపంచశ్రేణి పెడియాట్రిక్ సహకారం అందించేందుకు నగరంలో ఈ తరహా కార్యక్రమాలు ప్రారంభంకావాల్సి ఉందన్నారు.

స్పెల్ బీ సీజన్-10 ప్రారంభం

హైదరాబాద్: ప్రముఖ ఐటీసీ బ్రాండ్ నోట్‌బుక్ క్లాస్‌మేట్ తాజాగా రేడియోమిర్చి భాగస్వామ్యంలో స్పెల్లింగ్ పోటీ క్లాస్‌మేట్ స్పెల్ బీ 10 సీజన్‌కు తెరతీసింది. ఈ పోటీ దేశంలోని అత్యుత్తమ స్పెల్లర్లకు తమ సామర్థ్యాలను నిరూపించుకునేందుకు వేదికగా మారనుంది. క్లాస్‌మేట్ స్పెల్ బీ పోటీని 30 నగరాల్లోని మూడు లక్షలమంది విద్యార్థులను చేరుకోనుంది. ఈ పోటీలో పాల్గొనేందుకు విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు పంపుకోవాలి. పోటీలో అత్యుత్తమంగా నిలిచిన విద్యార్థులు తమ ప్రతిభను డిస్కవరీ ఛానల్‌లో ప్రదర్శించేందుకు అవకాశం ఏర్పడుతుందని ఐటీసీ తెలిపింది. ఈ కార్యక్రమం గురించి ఐటీసీ ఎడ్యుకేషన్ అండ్ స్టేషనరీ ప్రొడక్ట్స్ బిజినెస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ శైలేంద్ర మాట్లాడుతూ క్లాస్‌మేట్ విద్యార్థులను ప్రోత్సహించడంలో ముందుంటుందన్నారు.

నేటి నుంచి షియోమీ రిపబ్లిక్ డే సేల్

న్యూఢిల్లీ: తమ అధికారిక వెబ్‌సైట్లో జనవరి 24 నుంచి జనవరి 26 వరకు రిపబ్లిక్ డే ప్రత్యేక సేల్ జరగనుంది. ఈ సేల్లో భాగంగా మొబైల్ ఫోన్లు, పవర్ బ్యాంకులతో పాటు ఇతర మొబైల్ యాక్సెసరీస్‌పై భారీ ఆఫర్లు ప్రకటించనుంది. ఈ సేల్లో రెడ్‌మీ 5ఏ ప్రత్యేక సేల్‌ను కూడా నిర్వహించనుంది. రూ. 4999గా ధరను షియోమీ నిర్ణయించిన సంగతి తెలిసిందే. వీటితో మొబీక్విక్ ద్వారా రూ. 4000కి పైగా చెల్లించి కొనుగోలు చేసిన వారికి 30 శాతం సూపర్ క్యాష్ బ్యాక్ హంగామా ప్లే సబ్‌స్క్రిప్షన్ కూడా అందజేస్తున్నట్లు ఎమ్ఐ.కామ్లో ఉంది. అంతేకాకుండా రూ. 50, రూ. 100, రూ. 200, రూ. 500 డిస్కౌంట్ కూపన్ల అమ్మకాలను కూడా ఈ సేల్‌లో కొనుక్కుని ఉపయోగించుకోవచ్చు. ఇక ధరల విషయానికి వస్తే షియోమీ ఎమ్ఐ ఏ1 – రూ. 13,999, ఎమ్ఐ మిక్స్2 – రూ. 32,999, రెడ్మీ నోట్ 4 – రూ. 9,999, రెడ్మీ 4 – రూ. 6,999, రెడ్మీ వై1 – రూ. 8,999, రెడ్మీ వై1 లైట్ – రూ. 6,999లకు లభించనున్నాయి. ఇవే కాకుండా కార్ చార్జర్లు, బ్యాటరీలు, ఇయర్‌ఫోన్లపై కూడా డిస్కౌంట్లు ఉన్నాయి.


ఫేస్‌బుక్‌తో టీ హబ్ భాగస్వామ్యం



హైదరాబాద్: ఏఆర్, వీర్‌లో నూతన ఆవిష్కరణలకు సంబంధించి నగరంలో జరిగిన ఇండియా ఇన్నోవేషన హబ్ ఆక్సిలేటర్ ప్రోగ్రాం సదస్సులో ఫేస్‌బుక్‌తో టీ హబ్ భాగస్వామ్యం కుదుర్చుకుంది. భారత్‌లో ఏఆర్, వీఆర్ స్టార్టప్‌ల అభివృద్ధికి సంబంధించి చర్చించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీ హబ్ సీఈవో జయ కృష్ణన్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఎంటర్‌టైన్‌మెంట్, గేమింగ్, కమ్యూనికేషన్ రంగాల్లో ఏఆర్, వీఆర్ సాంతకేతికత విరివిగా వినియోగమవుతోంది. భవిష్యత్ భారతంలో ఈ రంగంలో మరిన్ని ఉద్యోగావకాశాలు లభిస్తాయి. అలాగే దీని వినియోగం కూడా మరింతగా పెరుగుతుందన్నారు.

పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకం తగ్గింపు?

● ఆర్థిక శాఖను కోరిన చమురు మంత్రిత్వ శాఖ ● సానుకూల నిర్ణయం తీసుకోనున్న అరుణ్ జైట్లీ ● 9 సార్లు సుంకాలు పెంచిన కేంద్ర ప్రభుత్వం ● కాస్తయినా తగ్గించాలని ప్రజల వినతి



న్యూఢిల్లీ: రోజురోజుకూ పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలకు కళ్లెం వేసేందుకు చమురు మంత్రిత్వ శాఖ చర్యలు ప్రారంభించింది. ఇందులో భాగంగా వీటిపై ఉన్న ఎక్సైజ్ సుంకం తగ్గించాలని ఆర్థిక మంత్రిత్వ శాఖను కోరింది. భాజపా నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వీటి ధరలు గరిష్ఠ స్థాయికి చేరాయి. ముంబయిలో ఏకంగా అన్ని పన్నులతో కలిపి పెట్రోల్ ధర రూ.80కి.. డీజిల్ సైతం రూ.67.30కి చేరింది. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు పెరగడమే ఇందుకు కారణం.

ఈ నేపథ్యంలో రాబోయే బడ్జెట్‌లో వీటిపై ఉన్న ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించాలని ఆర్థిక మంత్రిత్వ శాఖను చమురు మంత్రిత్వశాఖ కోరింది. బడ్జెట్‌కు ముందు వినతుల్లో భాగంగా సుంకం తగ్గింపును పరిశీలించాలని జైట్లీని కోరినట్లు చమురు మంత్రిత్వ శాఖ అధికారులు తెలిపారు. దీనికి సంబంధించిన ప్రతిపాదనలను పంపినట్లు సదరు మంత్రిత్వ శాఖ సెక్రటరీ కె.డి.త్రిపాఠి తెలిపారు. అయితే, ఎంతమేర తగ్గింపును కోరారన్న విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. ప్రస్తుతం పెట్రోల్‌పై రూ.19.48, డీజిల్‌పై 15.33 చొప్పున కేంద్రం ఎక్సైజ్ సుంకాన్ని విధిస్తోంది. దీనికి ఆయా రాష్ట్రాల వ్యాట్ అదనం. దీంతో వినియోగదారునిపై భారం పడుతోంది. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2014 నవంబర్ నుంచి 2016 జనవరి మధ్య తొమ్మిది సార్లు ఎక్సైజ్ సుంకాన్ని పెంచింది. ఆ సమయంలో అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు తక్కువగా ఉన్నప్పటికీ సుంకం పెంపు కారణంగా వినియోగదారునికి ఆ ప్రయోజనం చేరలేదు. గతేడాది అక్టోబర్‌లో ఒక్కసారి మాత్రమే లీటరుకు రూ.2చొప్పున ఎక్సైజ్ సుంకాన్ని కేంద్రం తగ్గించింది. మరి చమురు మంత్రిత్వ శాఖ అభ్యర్థన ఫలిస్తోందో? లేదో తెలియాలంటే బడ్జెట్ వరకు ఆగాల్సిందే!

మండుతున్న ముడి చమురు

'పెట్రో' ధరలిక ఆకాశానికి!

● ఒక్క రోజులో ఒక శాతం పెరిగిన క్రూడాయిల్ ధర ● దేశవాళీ అమ్మకాలపై ప్రభావం పడుతుందంటున్న విశ్లేషకులు ● ఇప్పటికే ముంబైలో రూ. 80 దాటిన లీటరు పెట్రోలు ధర



న్యూఢిల్లీ: ఇప్పటికే ముంబైలో రూ. 80ని, హైదరాబాద్ రూ. 76ను దాటేసిన లీటర్ పెట్రోలు ధర మరింతగా పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. ఇంటర్నేషనల్ మార్కెట్లో ముడి చమురు ధరలు మరింతగా పెరగడమే ఇందుకు కారణం. అంతర్జాతీయ మార్కెట్ క్రూడాయిల్ ధర ఒక్క రోజు వ్యవధిలో 0.96 శాతం పెరిగింది. ప్రస్తుతం బ్యారెల్ ధర రూ. 4084ని చేరింది. ఇటీవలి కాలంలో భారత ముడి చమురు బాస్కెట్ ధర ఈ స్థాయికి చేరడం ఇదే తొలిసారి. ధరలు మండుతున్న ప్రభావం దేశీయంగా చూపనుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఇక మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ లో ఫిబ్రవరిలో డెలివరీ అయ్యే క్రూడాయిల్ ధర బ్యారెల్ కు రూ. 39 పెరిగి, రూ. 4,084కు చేరగా, మార్చి నెలలో డెలివరీ అయ్యే క్రూడాయిల్ ధర రూ. 38 పెరిగి, రూ. రూ. 4,085కు చేరింది. ఇదే సమయంలో కాస్తంత నాణ్యత అధికంగా ఉండే బ్రెంట్ క్రూడ్ ఫ్యూచర్స్ 0.55 శాతం పెరిగింది. ఒపెక్ సభ్య దేశాలు ఉత్పత్తిని నిదానంగా తగ్గిస్తుండటం కూడా క్రూడాయిల్ ధరలు పెరిగేందుకు దోహదపడుతోంది. ఇదే సమయంలో వరల్డ్ స్టాక్ మార్కెట్లు వృద్ధి బాటలో ఉండటం, ఆర్థికాభివృద్ధిపై అంతర్జాతీయ ద్రవ్య నిధి వెలువరించిన గణాంకాలు ఆయిల్ ఇన్వెస్టర్ల సెంటిమెంట్ ను పెంచుతున్నాయి.

ఫార్మసీల కోసం టార్నియా గో-డిజిటల్ ప్రోగ్రాం



హైదరాబాద్: బెంగళూరు ప్రధానకేంద్రంగా పనిచేస్తున్న టెక్నాలజీ కంపెనీ టార్నియా టెక్నాలజీ సొల్యూషన్ లిమిటెడ్ తాజాగా ఏపీ, టీఎస్ రాష్ట్రాలలోని రిటైల్ ఫార్మసీల కోసం గో- డిజిటల్ ప్రోగ్రాంను ప్రకటించింది. ప్రతీ రిటైలర్ ఒక అమెజాన్ మాదిరిగా విక్రయించాలి, వాల్మార్ట్ లాంటి కొనుగోళ్లు జరపాలి అనే నినాదంతో ఈ ప్రోగ్రాంను రూపొందించింది. దీనిలో భాగంగాబ్రిక్ అండ్ మోర్టార్ ఫార్మసీలు డిజిటల్ వేదికపైకి వెళ్లడానికి సహాయం అందిస్తుంది. ఈ వేదిక ద్వారా చిన్నపాటి ఫార్మసీని కూడా కేవలం ఐదు గంటలలో డిజిటల్ ఫార్మసీగా మార్చవచ్చు. ఈ సందర్భంగా టార్నియా కో ఫౌండర్, సీఈవో సురేష్ సత్యమూర్తి మాట్లాడుతూ రిటైలర్స్ తమ వ్యారార అభివృద్ధికి అనలటిక్స్‌పై ఆధార పడుతుంటారు. దేశవ్యాప్తంగా ఉన్న ఫార్మసీలకు టెక్నాలజీ అందించే దిశగా టార్నియా పనిచేస్తుందన్నారు.

మంచులో తన పోజు పెట్టి ఫొటో దిగిన షారుక్

న్యూఢిల్లీ: షారుక్ ఖాన్ అనగానే రొమాంటిక్ లుక్కిస్తూ చేతులు చాచి నిలబడి ఉన్న పోజు గుర్తొస్తుంది... చాలా మంది ఈ పోజుని అనుకరిస్తూ ఫొటోలు దిగుతుంటారు. కానీ షారుక్ ఖాన్ పోజును షారుక్ ఖానే అనుకరిస్తే ఎలా ఉంటుందో చూపిస్తూ ఆయన తన ట్విట్టర్ ఖాతాలో ఓ ఫొటో పోస్ట్ చేశాడు. ప్రస్తుతం ఆ ఫొటో వైరల్గా మారింది. క్రిస్టల్ అవార్డ్స్ వేడుకలో పాల్గొనడానికి స్విట్జర్లాండ్ వెళ్లిన ఆయన అక్కడి మంచులో ఈ ఫొటో దిగి పోస్ట్ చేశాడు. ఆయన నటించిన 'దిల్ వాలే దుల్హానియా లేజాయేంగే' చిత్రం స్విట్జర్లాండ్లోనే జరిగింది. ఆ జ్ఞాపకాలు గుర్తుకు వచ్చి ఈ పోజు పెట్టినట్లు షారుక్ పోస్ట్లో పేర్కొన్నాడు. అక్కడి దావోస్లో జరిగిన 24వ క్రిస్టల్ అవార్డుల వేడుకలో హాలీవుడ్ తారలు ఎల్టన్ జాన్, కేట్ బ్లాంచెట్లతో కలిసి ఆయన అవార్డు అందుకున్నారు. మహిళలు, పిల్లల హక్కులు కాపాడటం కోసం తనదైన కృాషి చేస్తున్న కారణంగా ఆయనకు ఈ అవార్డు అందజేస్తున్నట్లు వరల్డ్ ఎకనామిక్ ఫోరం వెల్లడించింది.



అంతరిక్షంలో వాక్యూమ్ క్లీనర్ ప్రయోగం

లండన్: అంతరిక్షంలో వాక్యూమ్ క్లీనర్ సాయంతో ఎగరడం సాధ్యమేనా? అంటే... అవును, ఎగరొచ్చు.. అని చెప్పచ్చు. అందుకు రష్యన్ వ్యోమగామి ఆంటోన్ ష్కప్లేరోవ్ పోస్ట్ చేసిన వీడియోనే నిదర్శనం. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో వ్యోమగాములు ఎన్నో పరిశోధనలు చేస్తుంటారు. అప్పుడప్పుడు భూమ్మీద కొంతమంది అడిగే ప్రశ్నలకు కూడా వారు ఐఎస్ఎస్ నుంచి సమాధానం చెబుతుంటారు. అలాగే రష్యన్ వ్యోమగామి ఆంటోన్ కూడా వాక్యూమ్ క్లీనర్ మీద అంతరిక్షంలో ఎగరొచ్చా? అని కొంతమంది అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఈ వీడియోను పోస్ట్ చేశారు. వాక్యూమ్ క్లీనర్ మీద కూర్చుని, సూపర్ మ్యాన్ లాగ పోజు పెట్టి ఆంటోన్ ఎగురుతుండటం వీడియోలో చూడొచ్చు. జనవరి 20న ఆంటోన్ ఈ వీడియోను పోస్ట్ చేశాడు. ఈ వీడియో వైరల్గా మారింది. ఇప్పటి వరకు ఈ వీడియోను లక్ష మందికి పైగా వీక్షించారు. అలాగే 2,200కి పైగా రీట్వీట్లు చేశారు.

కాంగ్రెస్‌కు షాకిచ్చేందుకు టీఆర్ఎస్ స్కెచ్

- జిల్లాస్థాయి నేతలపై గులాబీదళపతి గురి
- మాజీ ఎమ్మెల్యేలు, మంత్రుల కారెక్కించేందుకు పథకరచన
- వచ్చే ఎన్నికల నాటికి బలపడాలనుకుంటున్న కాంగ్రెస్
- కాంగ్రెస్ పట్టున్న జిల్లాల్లో దెబ్బకొట్టేందుకు టీఆర్ఎస్ యత్నం


హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ ఇచ్చేందుకు అధికార టీఆర్ఎస్ స్కెచ్ వేస్తోంది. రానున్నా ఎన్నికల నాటికి రాష్ట్రంలో బలపడేందుకు కాంగ్రెస్‌పార్టీ నాయకత్వం ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది. ఈవిషయాన్ని పసిగట్టిన అధికారపార్టీ వాటిని కాంగ్రెస్‌పార్టీకి మరో సారి గట్టి షాక్ ఇవ్వాలని భావిస్తోంది. రానున్నా ఎన్నికల నాటికి బలప డాలని చూస్తున్న కాంగ్రెస్‌పార్టీని కొలుకోకుండా చావు దెబ్బతీసేందుకు గులాబీ దళపతి భారీ ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజల మన్నల్ని చూరగొనడంలో సక్సెసయిన ముఖ్యమంత్రి కేసీఆర్, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతంపై ప్రస్తుతం దృష్టి సారించారు. దానిలో భాగంగా అన్ని రాజకీయ పార్టీలకు చెందిన జిల్లాస్థాయి నేతలను లక్ష్యంగా చేసుకుని పావులు కదుపుతున్నారు. కాంగ్రెస్ పార్టీలో బలమైన నాయకులుగా ముద్రపడిన వారిని కారెక్కించుకునేందుకు ప్రణాళికలు రచిస్తున్నారు. కాంగ్రెస్‌లో పదవులులేని నేతలను గుర్తించి, వారికి రానున్నా ఎన్నికల్లో పార్టీ టికెట్లు ఇస్తామని, లేదంటే ఎన్నికల అనంతరం



నామినేటెడ్ పదవులు కట్టబెడుతామని చెప్పి పార్టీలో చేర్చుకోవడం ద్వారా ప్రధాన ప్రతిపక్షాన్ని దెబ్బకొట్టవచ్చునని కేసీఆర్ భావిస్తున్నారని పార్టీవర్గాలం టున్నాయి. ఎమ్మెల్యేల వరకు జరిగిన ఆపరేషన్ ఆకర్ష్ అస్త్రాన్ని ఇప్పుడు మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలను ఆకర్షించేందుకు ఉపయోగించాలని డిసైడ్ అయ్యారని అంటున్నారు. రంగారెడ్డి, మహబూబ్‌నగర్, హైదరాబాద్‌తోపాటు నల్లగొండ జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీకి మంచి పట్టుండడంతో, ఆయా జిల్లాలకు చెందిన నేతల్ని అధికారపార్టీ టార్గెట్ చేసినట్లు తెలుస్తోంది. జిల్లాస్థాయి నాయకుల్ని, మాజీ ఎమ్మెల్యేల్ని పెద్ద సంఖ్యలో పార్టీలో చేర్చుకునేందుకు ప్రణాళికలు రెడీ చేస్తోంది. ఇప్పటికే ఆయా జిల్లాలకు చెందిన ప్రతిపక్ష పార్టీ నేతలతో అధికారపార్టీలోని కీలక నేతలు టచ్‌లో ఉన్నట్టు సమాచారం. అధికారపార్టీలో జరుగుతున్న చర్చల ప్రకారం రంగారెడ్డి జిల్లాకు చెందిన ఓ మాజీ మంత్రి , మాజీ ఎమ్మెల్యేతోపాటు పలువురు సీనియర్‌నాయకులతో టీఆర్ఎస్ నేతలు సమాలోచనలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఇక గ్రేటర్ హైదరాబాద్‌కు చెందిన మాజీ మంత్రులతో సైతం అధికారపార్టీ నేతలిప్పటికే మంతనాలు జరిపినట్లు సమాచారం. అయితే మాజీమంత్రుల చేరికపై కొంత సందిగ్ధత నెలకొందని, అయితే వారు ఎన్నికల నాటికి టీఆర్ఎస్‌లో చేరే అవకాశాలున్నాయని టీఆర్ఎస్ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. మెదక్ జిల్లాకు చెందిన కీలక కాంగ్రెస్‌నేతలతో సైతం టీఆర్ఎస్ నేతలు సంప్రదింపులు జరిపినప్పటికీ, వారు పార్టీలో చేరుతారా? లేదా? అన్నదానిపై కొంత సస్పెన్స్ నెలకొందని అంటున్నారు. జిల్లాల్లోని సెకండరీ నాయకత్వాన్ని టీఆర్ఎస్ నాయకత్వం టార్గెట్ చేసినట్లు కనిపిస్తోంది. ఇప్పటికే ఆదిశగా పలువుర్ని పార్టీల్లో చేర్చుకుంది. ఒకవైపు ఇతర పార్టీ నేతలను తమ పార్టీలో వరుస చేరికల ద్వారా జోరుమీదున్న కాంగ్రెస్‌పార్టీ నాయకత్వానికి, ఊహించని షాక్ ఇచ్చేందుకు టీఆర్ఎస్ రెడీ అవుతోంది.

9మంది టీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయండి

కాంగ్రెస్‌నేత, కొడంగల్ ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : ఆప్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడటంతో, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ దూకుడు పెంచింది. ఇదే అదనుగా తొమ్మిదిమంది టీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ కాంగ్రెస్ నేత రేవంత్ రెడ్డి మంగళవారం ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. పార్లమెంటరీ కార్యదర్శుల పదవులు లాభదాయకత కిందకే వస్తాయని, ఆప్ ఎమ్మెల్యేల తరహాలోనే తొమ్మిదిమంది టీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని ఆయన ఈసీకి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలోనూ చట్ట విరుద్ధంగా నియమించబడిన పార్లమెంటు కార్యదర్శులను అనర్హులుగా ప్రకటించాలని రేవంత్ రెడ్డి కోరారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఆరుగురు ఎమ్మెల్యేలను పార్లమెంటు కార్యదర్శులుగా నియమించిందని, అలాగే మరో ముగ్గురు ఎమ్మెల్యేలు లాభదాయక పదవుల్లో ఉన్నారని రేవంత్ రెడ్డి తన ఫిర్యాదులో పేర్కొన్నారు. కాగా పార్లమెంటరీ సెక్రటరీలుగా వ్యవహరిస్తున్న ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యేలపై ఎన్నికల సంఘం అనర్హత వేటు వేసిన నేపథ్యంలో రేవంత్ రెడ్డి ఫిర్యాదు ప్రాధాన్యత సంతరించుకుంది. తెలంగాణ ఎమ్మెల్యేలపై ఈసీ ఎలా స్పందిస్తుందోనన్న ఆసక్తి సర్వత్రా నెలకొంది.

హీరో హీరోయిన్ల లింకులు మరిన్ని చెబుతా

మళ్లీ మొదలెట్టిన గాయని సుచిత్ర



చెన్నై: సుచీ లీక్స్ పేరుతో గత సంవత్సరం పలువురు దక్షిణాది హీరో హీరోయిన్ల ఆంతరంగిక వ్యవహారాలను సోషల్ మీడియాలో బట్టబయలు చేసిన గాయని సుచిత్ర తిరిగొచ్చింది. తాను ఎలా వెళ్లానో, అలాగే వచ్చానని, పలువురు నటీనటుల బాగోతాలను విడుదల చేయనున్నానని చెబుతూ, ఓ వీడియోను సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసింది. ఇప్పుడా వీడియో కోలీవుడ్‌లో సంచలనం కలిగిస్తోంది. గతంలో తన ట్విట్టర్ ఖాతాలో నటీనటుల ప్రైవేటు ఫొటోలను సుచిత్ర విడుదల చేయగా, తీవ్ర చర్చనీయాంశం అయిన సంగతి తెలిసిందే. అయితే, అప్పట్లో తన ట్విట్టర్ ఖాతాను హ్యాక్ చేశారని, ఆ ట్వీట్లతో తనకు సంబంధం లేదని సుచిత్ర పోలీసులకు ఫిర్యాదు చేసింది కూడా. తిరిగి ఇప్పుడు తాను మళ్లీ వచ్చానని ఆమె అంటుండటం గమనార్హం.

వేగవంతంగా రాజధాని పరిపాలనా భవనాల పనులు

- 1450 ఎకరాలలో పరిపాలనా నగరం
- పనులను పరిశీలించిన పురపాలక శాఖామంత్రి పి.నారాయణ

(అమరావతి సూర్య ప్రధాన ప్రతినిధి): రాజధాని పరిపాలనా భవనాల పనులు అత్యంత వేగంతో నిర్మిస్తున్నామని, డిసెంబర్ 11న క్షేత్రస్థాయిలో నేలపాడు, రాయపూడి ప్రాంతాలలో క్షేత్రస్థాయి పర్యటన చేసిన నాటి నుండి ఈరోజు పనులు పురోగతిని ప్రత్యక్షంగా చూడవచ్చని పురపాలక శాఖామంత్రి పి.నారాయణ పేర్కొన్నారు. మంగళవారం అమరావతి రాజధాని ప్రాంతంలోని నేలపాడు, రాయపూడి, అనంతవరం గ్రామాలలో విలేకరులతో కలిసి క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించి ఇంజనీర్లకు నిర్మాణ సంస్థల ప్రతినిధులకు తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు, ప్రజలకు ఇచ్చిన హామీలకు కట్టుబడి అమరావతి రాజధాని ప్రాంతం 217 చదరపుకిలోమీటర్ల ప్రాంతంలో తొమ్మిది నగరాలను రూపుదిద్దుతున్నామని అందులో భాగంగా అత్యంత నాణ్యతతో కూడిన పరిపాలనా భవనాలను షేర్‌వాల్ టెక్నాలజీతో నిర్మించేందుకు పనులను వేగవంతం చేస్తున్నామన్నారు. పర్యటనలో భాగంగా విలేకరులతో మాట్లాడుతూ అమరావతి రాజధాని ప్రాంతంలో 1450 ఎకరాల లో పరిపాలనా నగరం నిర్మిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, ఐఎఎస్ అధికారులు, ఉన్నతాధికారులు, గెజిటెడ్ల, ఎన్‌జీవోలు, నాల్గవ తరగతి ఉద్యోగులకు సంబంధించి 3,840 భవన సముదాయాలతో కూడిన 61 టవర్లలను నిర్మించడం జరుగుతోందన్నారు. ఏడాదిలోగా గెజిటెడ్ల, ఎన్‌జీవోల భవనాల అందుబాటులోకి తీసుకురావడం, 15 నెలల్లో పూర్తిస్థాయిలో పరిపాలనా భవనాలు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. రైతులకు ఇచ్చిన హామీని కాపాడుకోవాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ప్రభుత్వంపై నమ్మకం ఉంచి 58 రోజుల్లోనే 34 వేల ఎకరాలు భూమిని రైతులు ఇచ్చారన్నారు. రైతులకు ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి ఇస్తామన్న హామీకి కట్టుబడి డ్రైన్లు, మంచినీటి పైపులు, విద్యుత్ లైన్లు, రహదారులు తదితర మౌలిక సదుపాయాలను ప్రతి ఇంటికి అందించాలని పూర్తిస్థాయిలో చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రపంచస్థాయి రాజధాని నిర్మించే దిశలో అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని నిర్మాణాలను చేపడుతున్నామన్నారు. అమరావతిలో పరిపాలనా, హెల్త్ , ఎడ్యుకేషన్ , టూరిజం, స్పోర్ట్స్ సిటి, ఫైనాన్స్, ఎలక్ట్రానిక్ సిటి, మీడియా సిటి వంటి తొమ్మిది సిటిలు నిర్మిస్తున్నామన్నారు. శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులకు ఎనిమిది టవర్లను కడుతున్నామని, ప్రతి టవర్లలోను జి ప్లస్ 12 తరహాలో 13 అంతస్తుల భవన నిర్మాణం చేపడుతున్నామన్నారు. 430 భవనాలు శాసనసభ్యుల కోసం, 1432 ఉన్నతాధికారులు, ఐఎఎస్‌ల కోసం 1978 భవనాలు గెజిటెడ్ల, ఎన్‌జీవోలు, క్లాస్4 ఉద్యోగుల కోసం నిర్మిస్తున్నామన్నారు. భవనాలను నిర్మించే ప్రాంతాలలో చేపడుతున్న పటిష్టమైన చర్యలను మంత్రి స్వయంగా పరిశీలించారు. శాసనసభ్యులకు, సీనియర్ ఐఎఎస్ అధికారులకు 15 ఎకరాలలో 18 టవర్లను 21. 69 లక్షల చదరపు అడుగులతో నిర్మిస్తున్నామన్నారు. ఒక్కో ప్లాటు విస్తీర్ణం 3,500 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంటుందన్నారు. గెజిటెడ్ అధికారుల కేటగిరిలో 22 ఎకరాల విస్తీర్ణంలో 21 టవర్లను 27.24 లక్షల చదరపు అడుగులతో



నిర్మిస్తున్నామన్నారు. ఒక్కో ప్లాటు విస్తీర్ణం 18 వందల నుంచి 15 వందల చదరపు అడుగుల వరకు వుంటుందన్నారు. ఎన్‌జీవో లు, నాల్గవ తరగతి ఉద్యోగులకు సంబంధించి 28 ఎకరాల విస్తీర్ణంలో 22 టవర్లు 35 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మిస్తున్నామన్నారు. 12 వందల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఒక్కో ప్లాటు వుంటుందన్నారు. ఈ పర్యటనలో సి.ఆర్.డి.ఎ అధికారులు, కంపెనీ ప్రతినిధులతో కలసి మంత్రి పర్యటించారు.

మరాఠీ సినీ నటుడు దుర్మరణం!

స్వగ్రామానికి బయలుదేరిన ప్రఫుల్లా భలేరావు

రైలు ఎక్కేందుకు ప్రయత్నించి తీవ్ర గాయాలు

ముంబై: అప్పటికే కదిలిన రైలును ఎలాగైనా ఎక్కాలన్న తొందరలో మరాఠీ సినీ, టీవీ నటుడు ప్రఫుల్లా భలేరావు (22) దుర్మరణం చెందారు. ఈ ఘటన ముంబైలోని మలాడ్ రైల్వే స్టేషన్‌లో జరిగింది. తన స్వగ్రామమైన గిర్ గాంకు వెళ్లాలన్న ప్రయత్నంలో మలాడ్ స్టేషన్ కు వచ్చిన ప్రఫుల్లా, నడుస్తున్న రైలును ఎక్కేందుకు ప్రయత్నించి కింద పడ్డాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయాలపాలైన అతనిని దగ్గరలోనే ఉన్న బాబాసాహెబ్ అంబేద్కర్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించాడని వైద్యులు స్పష్టం చేశారు. ఆపై వచ్చిన పోలీసులు, అతని సెల్ ఫోన్ ను పరిశీలించి, మృతుడు సినీ, టీవీ నటుడని గుర్తించారు. కాగా, ప్రఫుల్లా భలేరావు బాల నటుడిగా పరిచయమై గుర్తింపు పొందాడు. మరాఠీ టీవీల్లో ప్రసారమైన కుంకు, 'తు మాజా సంగతి', 'నకొషి', 'జ్యోతిబా పూలే' తదితర సీరియల్స్ లలో నటించాడు.

మొదటి పేజీ తరువాయి

మా ఆర్థిక వ్యవస్థ భేష్

కలిగిన భారతదేశంలో అందరినీ ఏకతాటిపై ప్రజాస్వామ్యం నిలుపుతోందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. అందుకే భారతీయ ప్రజాస్వామ్యం తమకొక రాజకీయ విధానమే కాదు.. తమ జీవన శైలి కూడా అని చెప్పారు. దావోస్‌లోని ప్రపంచ ఆర్థిక సదస్సులో ప్రధాని కీలక ప్రసంగం చేశారు. 1997లో అప్పటి ప్రధాని దేవెగౌడ దావోస్‌లో ప్రసంగం తర్వాత మళ్లీ 20 ఏళ్లకు నరేంద్ర మోడీ ప్రసంగించడం విశేషం. ప్రపంచ ఆర్థిక సదస్సులోని ప్రత్యేక ప్లీనరీలో మోడీ మాట్లాడుతూ మనమంతా భూమిపుత్రులమనే మాటను గుర్తు పెట్టుకొని మనుగడ సాగించాల్సిన అవసరం ఉందన్నారు. నేటి తరం సుఖం కోసం ప్రకృతిని ధ్వంసం చేయొద్దని సూచించారు. 1997లో భారత జీడీపీ 400 బిలియన్ డాలర్లు మాత్రమే ఉండేదని, ప్రస్తుతం అది ఆరు రెట్లకు పైగా పెరిగిందన్నారు. నాటికి నేటికి భారత ఆర్థిక వ్యవస్థలో అనేక మార్పులు వచ్చాయని తెలిపారు. ప్రపంచ దేశాలు అభివృద్ధి దిశలో పయనించేలా ఈ సదస్సు దోహదపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. పరస్పర ఆధారిత సమాజ అభివృద్ధిలో ఆర్థిక వేదిక సదస్సు చుక్కానిలా వ్యవహరిస్తోందన్నారు. సాంకేతికపరంగా ఇంటర్నెట్, బిగ్ డేటాలతో ప్రపంచమంతా అనుసంధానమవుతుండగా సైబర్ పరిజ్ఞానం చెడు పనులకు వినియోగించకుండా నిరోధించడమే అసలైన సవాల్‌గా మారిందన్నారు. భారత్ ఎప్పుడూ శాంతినే కోరుకుంటుందని మోడీ పునరుద్ఘాటించారు. మన మాట, పని, అన్ని విషయాలను సాంకేతికతే ప్రభావితం చేస్తోందని మోడీ అన్నారు. వసుధైక



కుటుంబం అనేది భారతీయ తాత్విక చింతన అని చెప్పారు. వాతావరణంలో సంభవిస్తున్న మార్పులు విశ్వం మనుగడకు సవాల్‌గా మారాయని ఆందోళన వ్యక్తంచేశారు. రోజు రోజుకు వాతావరణం ప్రపంచ వ్యాప్తంగా ఆందోళన కలిగిస్తోందని మోడీ వ్యాఖ్యానించారు. దేశాభివృద్ధి కోసం సాంకేతిక విజ్ఞానం సరైందే అయినప్పటికీ అది చెడు చేసేలా ఉండరాదన్నారు. ప్రపంచం




ఎదుర్కొంటున్న మరో తీవ్రమైన సమస్య ఉగ్రవాదమని, యావత్ ప్రపంచానికి పెను సవాళ్లు విసురుతోందన్నారు. విద్యావంతులైన యువకులు సైతం తీవ్రమైన భావజాలంతో ఉగ్రవాదానికి ప్రభావితమవుతున్నారని ప్రధాని ఆందోళన వ్యక్తంచేశారు. సమ్మిళిత అభివృద్ధి అనేది 120 కోట్ల మంది భారతీయుల ఆశయమన్నారు. మూడేళ్ల క్రితం అధికారంలోకి వచ్చిన భాజపా అనేక సంస్కరణలు చేపట్టిందని మోడీ వివరించారు. వ్యాపార అనుకూల ర్యాంకింగ్‌లో భారత్ స్థానం ఇటీవల గణనీయంగా మెరుగుపడిందని మోడీ అన్నారు. ఏ ఒక్క వర్గానికో కాకుండా ప్రతి ఒక్కరికీ అభివృద్ధి ఫలాలను అందించాలనేది ఓ నినాదం తీసుకున్నట్టు చెప్పారు. ప్రపంచ ఆర్థిక ప్రగతిలో మరింత క్రియాశీలక పాత్ర పోషించేందుకు భారత్ సిద్ధంగా ఉందన్నారు.

నిరంతర విద్యుత్ సరఫరాతో

తెలంగాణవైపు ఇతర రాష్ట్రాల చూపు

- నిరంతర విద్యుత్ సరఫరాపై ప్రశంసలు
- సీఎం కేసీఆర్‌కు అభినందించిన ప్రముఖులు
- అధ్యయానికి పొరుగు రాషాట్రల అధికారుల ఆసక్తి
- మారుమూల గ్రామాలకు త్రీఫేజ్ కరెంట్
- దీంతో పరిశ్రమల విస్తరణకు అవకాశం



హైదరాబాద్, మేజర్‌న్యూస్: మూడున్నర ఏళ్ల పసిగుడ్డయిన తెలంగాణవైపే ఇప్పుడు దేశమంతా చూస్తోంది. వ్యవసాయానికి నిరంతర ఉచిత విద్యుత్తు సరఫరా, అన్ని రంగాలకు 24 గంటల కరెంట్ సరఫరాతో ఇప్పుడు దేశంలోని అన్ని రాష్ట్రాలు తెలంగాణపైనే దృష్టిసారించారు. నిరంతర విద్యుత్ సరఫరాపై అధ్యయనానికి వివిధ రాష్ట్రాలు తమ బృందాలను తెలంగాణకు పంపిస్తు_న్నాయి. ఇప్పటికే జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్వయంగా సీఎం కేసీఆర్‌ను కలిసి అభినందించడమే కాదు, నిరంతర కరెంటు వివరాలను అడిగి తెలుసు కున్నారు. రాజస్థాన్‌కు చెందిన ఒక పత్రిక ఏకంగా సంపాదకీయమే రాసింది. తెలంగాణను చూసి పాఠం నేర్చుకోండన్న శీర్షికతో నిరంతర విద్యుత్తును ప్రశంసించింది. తాజాగా, వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంట్ ఇవ్వడంపై ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ హర్షం ప్రకటించారు. ప్రభుత్వ నిర్ణయా న్ని ప్రశంసిస్తూ సీఎం కేసీఆర్‌కు లేఖ రాసిన విషయం తెలిసిందే. తెలంగాణలో రైతులు ఎక్కువగా బోర్లద్వారా పంటలు పండిస్తారని, వాటిని కాపాడుకునేందుకు 24 గంటల కరెంట్ ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. పంటలను కాపాడుకునేందుకు సాగునీరు అందుబాటులో ఉండేలా మీరు తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతి స్తున్నట్లు చెప్పారు. నిరంతర విద్యుత్ సరఫరాపై వివిధ రాష్ట్రాలు కూడా ప్రశంసలు కురిపిస్తున్నాయి. ఇది ఎలా సాధ్యమైందని ఆరా తీస్తున్నాయి. తాజాగా, ప్రధాని మోదీ సొంత రాష్ట్రం గుజరాత్‌తోపాటు పలు రాష్ట్రాల ఇంధన శాఖ కార్యదర్శులు కరెంట్ ఎలా ఇస్తున్నారంటూ తెలంగాణ ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ మిశ్రాను అడిగి ఆరా తీసినట్లు తెలుస్తోంది. త్వరలోనే గుజరాత్ అధికారులు విద్యుత్ అధ్యయనానికి తెలంగాణలో పర్యటించాలని నిర్ణయించినట్లు సమాచారం. వ్యవసాయ రంగానికే కాకుండా అన్ని రంగాలకు నిరంతర కరెంటు సరఫరా వల్ల ప్రయోజనాలు చేకూరే అవకాశాలున్నాయంటున్నారు. ఇప్పటి వరకు మండల కేంద్రాలకే పరిమి తమైన త్రీ ఫేజ్ కరెంట్, నిరంతర విద్యుత్ సరఫరా నిర్ణయం అనంతరం మారుమూల ప్రాంతాలలో అందిస్తున్నారు.దాంతో, కొత్త పరిశ్రమల విస్తరణకు దారి మార్గం ఏర్పడినట్లయింది. రాష్ట్రంలో పరిశ్రమలన్నీ హైదరాబాద్ నుంచి సంగారెడ్డి దాకా, హైదరాబాద్ నుంచి సిద్దిపేట, కల్వకుర్తి, జడ్చర్ల, చౌటుప్పల్ ఇలా పట్టణ ప్రాంతాలలోనే ఇప్పటి వరకు ఔత్సాహికులు ఏర్పాటు చేస్తూ వస్తున్నారు. దానికి ప్రధాన కారణం ఆయా ప్రాంతాల్లోనే త్రీ ఫేజ్ కరెంట్ లభ్యత ఉండడం వల్లేనని అంటున్నారు. ఇప్పుడు గ్రామీణ ప్రాంతాల్లోను త్రీఫేజ్ కరెంట్‌ను రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకురావడం వల్ల ఇకపై గ్రామీణ ప్రాంతాల్లోను పరిశ్రమలను ఔత్సాహికులు ఏర్పాటు చేసే అవకాశాలు లేకపోలేదన్న వాదనలు వినిపిస్తున్నాయి. గతంలో కరెంట్ కోతలు పరిశ్రమలకు శాసంగా మారాయి. దానికితోడు వారానికోరోజు పవర్ హాలీడే ప్రకటించడం వల్ల కార్మికుల ఉపాధి దెబ్బతినగా, చిన్న,చితక పరిశ్రమలు మూతపడాడయి.

'తెలంగాణ'ను పరిచయం చేస్తా



దావోస్ సదస్సుకు రాష్ట్రం తరపున హజరవుతున్నట్లు మంత్రి కెటి రామరావు తెలిపారు. ఈ సదస్సు ద్వారా తెలంగాణ ప్రభుత్వ విధానాలు, రాష్ట్రంలోని వ్యాపారానుకూల వాతావరణాన్ని ప్రపంచానికి పరిచయం చేసేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ఈ సదస్సులో భాగంగా పలు కంపెనీలతో సమావేశం అవనున్నట్లు మంత్రి తెలిపారు. వరల్డ్ ఎకానామిక్ ఫోరమ్ ప్రారంభ ప్లీనరీ అనంతరం మంత్రి కెటి రామారావు, ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్, యంపి గల్లా జయదేవ్, ముకేష్ అంబానీతోపాటు పలువురు పారిశ్రామిక వేత్తలను కలిసారు.

జిఎస్‌టితో ఉపాధి

దేశం త్వరితగతిన ఎదిగే ఆర్థిక శక్తిగా ఆవిర్భవించిందని వెంకయ్యానాయుడు తెలిపారు. 1991లో 225బిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఉన్న భారత్ ఇప్పుడు రెండు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదిగిందన్నారు. పీవీ నరసింహారావు ప్రభుత్వం ప్రారంభించిన సంస్కరణలను వాజ్‌పేయి ప్రభుత్వం, ప్రస్తుతం మోడి ప్రభుత్వం కొనసాగిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. రానున్న కాలంలో పెఉగుతున్న మధ్యతరగతి జనాభా భారతదేశ అర్తిక రంగాన్ని ఎంతో ప్రభావితం చేస్తుందన్నారు. 65శాతం జనాభా 35ఏళ్లలోపు వయసున్నవారుని వీరికి ఉపాధి కల్పించాల్సి ఉందని, అయితే వీరికి మెరుగైన జీవనం అందించే నైపుణ్యాలను అందించాల్సి ఉందన్నారు. దేశంలోని ప్రతి పౌరుడు పన్ను చెల్లించడం తమ పవిత్ర బాధ్యతగా గుర్తెరగాలని నాయుడు అన్నారు. పన్నుల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూరి, మరిన్ని ప్రజోపయోగ కార్యక్రమాలను చేపట్టే వీలుంటుందని ఉపరాష్ట్రపతి పేర్కొన్నారు. పెద్దనోట్ల రద్దు, జీఎస్టీ అమలుకు ప్రధాన ఉద్దేశం అని, పన్ను చెల్లింపులు పెంచడమే అని తెలిపారు. ఆర్థిక రంగం పెరుగుతున్న కొద్దీ పన్ను చెల్లింపులు పెరిగి, అభివృద్ధికి - రోడ్లు, పాఠశాలలు, ఆసుపత్రులు, ఇతర మౌలిక సదుపాయాల కల్పన చేయడానికి అస్కారం ఉంటుందని వెంకయ్యానాయుడు తెలిపారు. ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్య నిధి 2018లో భారత్ వృద్ధి రేటు 7.3శాతంగా ఉంటుందని అంచానా వేసిందని, రానున్న 10-15ఏళ్లలో ప్రపంచంలో మూడో పెద్ద ఆర్థికశక్తిగా భారత్ అవతరించబోతున్నదరి వెంకయ్యానాయుడు పేర్కొన్నారు. బ్యాంకుల వద్దకు చేరిన రూ.2.11లక్షల కోట్ల వల్ల రుణ లభ్యత పెరిగి, ప్రైవేట్ రంగంలో పెట్టుబడులు పెరుగుతాయన్నారు. ఆర్థిక రంగంలో అభివృద్ధి,



సంస్కరణల వల్ల 50-100 మిలియన్ల జనాభా కొనుగోలు శక్తి గణనీయంగా పెరిగిందనీ, మరొక 500-600మిలియన్ల జనాభా, పేదరికం నుంచి బయటపడి ఆర్థికంగా ఎదుతున్నారని ఆయన తెలిపారు. నూతన పన్ను సంస్కరణలు, పెరుగుతున్న నిత్యావసరాల ధరలు, ప్రపంచ ఆర్థిక రంగంలో నెలకొన్న అనిశ్చితి పరిస్థితులు, భారత్ ఆర్థిక రంగంపై ప్రభావం చూపుతాయని, ఈ సవాళ్లను ఎదుర్కొనేలా కళాశాలలు పాఠ్యాంశాలను రూపొందించి, సమకాలీన అవసరాలకు తగిన విధంగా విద్యార్థులు స్పందించేందుకు వారిని సంసిద్ధులను చేయాలని వెంకయ్యానాయుడు సూచించారు.

నోట్లరద్దుతో బ్లాక్ ఎంతో వైట్ ఎంతో రిజర్వ్‌బ్యాంక్ తేల్చాలి : పెద్ద నోట్ల రద్దుతో బయట ఉన్న డబ్బు అంతా బ్యాంకులకు చేరిందని భారత ఉపరాష్ట్రపతి వెంకయ్యా నాయుడు అన్నారు. ఇందులో బ్లాక్ ఎంతో వైట్ ఎంతో తేల్చాల్సింది రిజర్వు బ్యాంకేనని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే అందరూ పన్నులు కట్టాల్సిందేనని అన్నారు. నోట్ల రద్దు, జీఎస్టీ వలన టాక్స్‌లు కట్టే వాళ్ళ సంఖ్య పెరిగిందన్నారు. నరేంద్రమోదీ సంస్కరణలు ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే విధంగా ఉన్నాయని, మూడేళ్లలో భారత్ వృద్ధిరేటు చైనాను మించి పోతుందని వెంకయ్య అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ డిప్యూటీ సీఎం మహమూద్ అలీ, ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపకులపతి రామచంద్రం, యూజీసీ సభ్యులు గోపాల్‌రెడ్డి, కేశవ మెమోరియల్ విద్యాసంస్థల అధ్యక్షుడు జస్టిస్ ఎల్.నర్సింహారెడ్డి తో పాటు స్థానిక నేతలు హాజరయ్యారు.

దుర్గగుడి ఈవోగా పద్మ



(అమరావతి సూర్య ప్రధాన ప్రతినిధి) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నలుగురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. బదిలీల్లో భాగంగా విజయవాడ కనకదుర్గమ్మ ఆలయ ఈవోగా ఐఏఎస్ అధికారిణి ఎం.పద్మను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల దుర్గగుడిలో అర్ధరాత్రి పూజలు జరిగాయంటూ పెద్దఎత్తున ఆరోపణ లు వెల్లువెత్తడంతో ప్రభుత్వం అప్పటి ఈవోగా ఉన్న ఎ.సూర్యకుమారిని సాధారణ పరిపాలన శాఖకు అటాచ్ చేసిన విషయం తెలిసిందే. ఆమె బాధ్యతలను దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్న అనూరాధకు తాత్కాలికంగా అప్పగించారు. ఈ క్రమంలో మంగళవారం మొత్తం నలుగురు ఐఏఎస్‌లను బదిలీ చేసిన నేపథ్యంలో దుర్గగుడికి పూర్తిస్థాయి ఈవోగా పద్మను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. అలాగే ఆమెకు రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ ఎండీగా పూర్తిస్థాయి అదనపు బాధ్యతలను కూడా అప్పగించారు.

కార్మిక ఉపాధి శిక్షణ ప్రత్యేక కార్యదర్శిగా నీరబ్‌కుమార్, పశు సంవర్ధక, పాడిపరిశ్రమ అభివ ద్ధి, మత్స్య శాఖ ముఖ్య కార్యదర్శిగా గోపాలకృష్ణ ద్వివేదిలను నియమించారు. మరో సీనియర్ ఐఏఎస్ అధికారి జేఎస్వీ ప్రసాద్‌ను సాధారణ పరిపాలన శాఖ (జీఏడీ)కి రిపోర్టు చేయాల్సిందిగా ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది.

తెలంగాణ ప్రభుత్వం
రెవెన్యూ (భూ.సే) శాఖ
ప్రారంభ ప్రకటన
(చట్టంలోని సెక్షన్ 11క్రింద దీనిలో 10వ నిబంధనయందు గలదు)
(నిబంధన 6/12 చూడండి)

గెజిట్ నం. 50/2017 తేది : 11.01.2018
కలెక్టర్ నిర్మల్ గారి ఫైల్ నెం. ఈ1/1395/2017 తేది : 11.01.2018
రెవెన్యూ మండలాధికారి నిర్మల్ గారి ఫైల్ నెం. 3/899/2017 తేది : 09.11.2017

తెలంగాణ ప్రభుత్వము / జిల్లా కలెక్టర్, నిర్మల్ గారి ఆదేశానుసారం నిర్మల్ జిల్లా, కుంటాల మండలము అంబకంటి గ్రామములో విస్తీర్ణం ఎ. 58.00 గుంటలు భూమి ప్రజా ప్రయోజనార్థం కాళేశ్వరం ప్రాజెక్ట్ (ప్యాకేజ్ 27) క్రింద కి.మీ. 12.019 నుండి 15.679 వరకు ప్రధాన కాలువ నిమిత్తం సదరు భూసేకరణ ప్రకటన జారీ చేయడమైనది.

కావున పైన తెలిపిన ప్రాజెక్ట్ నిర్మాణమునకు నిర్మల్ జిల్లా కుంటాల మం. అంబకంటి గ్రామములో భూములు విస్తీర్ణం ఎ. 58.00 గుంటలు / హెక్టార్ల విస్తీర్ణ కొలతలు, దిగువ వివరాలతో యున్న భూములు భూసేకరణ చేయుటకు ప్రతిపాదించడమైనది.

గ్రామము : అంబకంటి మండలము : కుంటాల జిల్లా : నిర్మల్

క్ర.సంఖ్య	సర్వే నెం.	సాగు రకము	భూమి రకము	భూసేకరణ చేయు విస్తీర్ణం	భూమి పట్టేదారు ఆస్తిదారు పేరు / అనుభవదారు / మరియు తండ్రి పేరు చిరునామా	సరిహద్దులు (సర్వే నెం.) తూర్పు	పడమర	ఉత్తరం	దక్షిణం	వ్యాఖ్యలు
1	2	3	4	5	6	7	8	9	10	11
1	337/2/2	మెట్ట	పట్టా	1.06	అర్గ నవీన్ కుమార్ తండ్రి పోశన్న	337	375	338	339	
2	337/2/3	మెట్ట	పట్టా	1.10	గడ్డే రాములు తండ్రి అశన్న	337	375	338	339	
3	338/ఆ	మెట్ట	పట్టా	0.20	కొలపురం రాజమని తండ్రి గంగన్న	335	375	378	341	
4	338/ఈ	మెట్ట	పట్టా	0.36	కొలపురం చిన్న రాజన్న తండ్రి పోశెట్టి (పట్టేదార్) కొలపురం కవిత భర్త విఠల్ (అనుభవదారు)	375	337	378	341	
5	338/ఉ/1	మెట్ట	పట్టా	0.08	కొలపురం సంతోష్ తండ్రి గంగారాం	375	337	378	341	
6	338/ఉ/2	మెట్ట	పట్టా	0.07	కొలపురం లక్ష్మణ్ తండ్రి సురేష్ జి.పి. గంగమణి (అక్కమ్మ)	375	337	378	341	
7		మెట్ట	పట్టా	0.02	కొలపురం పోశెట్టి తండ్రి గజ్జరం	375	337	378	341	
8	338/ఊ/1	మెట్ట	పట్టా	0.14	కొలపురం పోశెట్టి తండ్రి గజ్జరాం (పట్టేదార్) కొలపురం కవిత భర్త విఠల్ (అనుభవదారు)	375	337	378	341	
9	339/ఊ/1	మెట్ట	పట్టా	0.02	గడ్డే రాములు తండ్రి అశన్న	337	375	338	341	
10	340/ఆ	మెట్ట	పట్టా	0.21	జాదవ్ రేణుకా బాయి భర్త శంకర్ (పట్టేదార్) జాదవ్ జీవన్ తండ్రి కాశీరాం (అనుభవదారు) జాదవ్ మోహన్ తండ్రి కాశీరాం (అనుభవదారు)	[illegible]	340	341	342	
11	340/ఇ	మెట్ట	పట్టా	0.10	జాదవ్ ప్రేమల బాయి భర్త బాపురావ్	[illegible]	340	341	342	
12	340/ఇ/1	మెట్ట	పట్టా	0.10	జాదవ్ సవిత్రి బాయి భర్త విఠల్	[illegible]	340	341	342	
13	340/ఈ/1	మెట్ట	పట్టా	0.20	జాదవ్ ఉత్తమ్ తండ్రి గంగారామ్	[illegible]	340	341	342	
14	341/ఆ/4	మెట్ట	పట్టా	0.39	ఎంపేట్ల మానాజీ తండ్రి గజ్జరాం	[illegible]	340	339	332	
15	341/2ఆ	మెట్ట	పట్టా	0.31	ఎంపేట్ల మానాజీ తండ్రి గజ్జరాం	[illegible]	340	339	332	
16	341/ఆ/1	మెట్ట	పట్టా	0.20	గైని కీర్తన భర్త విజయ్ (పట్టేదార్) బోకం ఊశయ్య తండ్రి భూమన్న (అనుభవదారు)	[illegible]	340	339	332	
17	341/ఆ/2	మెట్ట	పట్టా	0.17	గైని సాయన్న తండ్రి సాయన్న (పట్టేదార్) బోకం ముత్యం తండ్రి సాయన్న (అనుభవదారు)	[illegible]	340	339	332	
18	341/5	మెట్ట	పట్టా	0.06	పొన్న బోయిన ముత్తన్న తండ్రి ముత్తన్న	[illegible]	340	339	332	
19	341/4	మెట్ట	పట్టా	0.17	సున్నపు యెల్లన్న తండ్రి భూమన్న	[illegible]	340	339	332	
20	341/3/2	మెట్ట	పట్టా	1.38	బొల్లిపల్లి నరేష్ తండ్రి విఠల్	360	366	365	359	
21	359	మెట్ట	పట్టా	0.30	ముత్తి రవి తండ్రి గంగారాం (పట్టేదారు) ముత్తి కవిరాజ్ తండ్రి గంగారాం (అనుభవదారు)	360	366	365	359	
22	359/1	మెట్ట	పట్టా	1.11	ముత్తి విఠల్ తండ్రి గంగారాం	360	365	362	355	
23	360/2	మెట్ట	పట్టా	0.04	ఇప్పెర హన్మండ్లు తండ్రి భోజన్న	362	364	341	362	
24	361/1/1/2	మెట్ట	పట్టా	0.39	గోప్ప గజ్జరాం తండ్రి రాజన్న	362	364	341	362	
25	361/2	మెట్ట	పట్టా	1.14	విఠల్ తండ్రి గంగారాం	361	365	363	360	
26	362/ఆ	మెట్ట	పట్టా	1.35	ఇప్పెర శంకర్ తండ్రి ఐయన్న	361	365	363	360	
27	362/ఆ/1	మెట్ట	పట్టా	0.03	ఇప్పెర రమేశ్ తండ్రి ఐయన్న	362	366	364	359	
28	365/1	మెట్ట	పట్టా	0.11	ముత్తి కవిరాజ్ తండ్రి గంగారాం (పట్టేదారు) ముత్తి రవి తండ్రి గంగారాం (అనుభవదారు)	362	366	364	359	
29	366/1ఆ	మెట్ట	పట్టా	1.20	బట్టి యెల్లన్న తండ్రి సాయన్న	365	[illegible]	367	357	
30	366/3ఆ	మెట్ట	పట్టా	0.21	బట్టి భూమ తండ్రి రాజన్న	365	[illegible]	367	357	
31	366/3	మెట్ట	పట్టా	0.03	జాదవ్ కవిత భర్త గణేష్	379	376	380	338	
32	378/1ఆ	మెట్ట	పట్టా	2.00	ఒరెమ్ మోహన్ రావ్ తండ్రి సాయన్ రావ్	379	376	380	338	
33	378/ఆ	మెట్ట	పట్టా	1.06	సాకలి మక్కన్న తండ్రి అలన్న	380	377	447	378	
34	380/ఆ	మెట్ట	పట్టా	2.06	గోప్ప పాపయ్య తండ్రి గజ్జన్న (పట్టేదారు) గోప్ప రాజేశ్వర్ తండ్రి గజ్జన్న (అనుభవదారు)	380	377	447	378	
35	380/ఇ	మెట్ట	పట్టా	1.02	గోప్ప ఐక్కన్న తండ్రి పాపయ్య	380	377	447	378	
36	380/ఈ	మెట్ట	పట్టా	0.05	గోప్ప సాయన్న తండ్రి సాయన్న (పట్టేదారు) గోలే దయాకర్ తండ్రి భూమన్న (అనుభవదారు)	417	420	417	425	
37	412	మెట్ట	పట్టా	0.04	సంకర్లీన బాయి భర్త దగుదాక్	417	420	425	417	
38	417/1ఇ	మెట్ట	పట్టా	0.19	లీలా బాయి భర్త మంగీలాల్	417	420	425	417	
39	417/1ఆ	మెట్ట	పట్టా	0.02	ఉమేశ్ తండ్రి సకిరియా	417	420	425	417	
40	417/1ఆ	మెట్ట	పట్టా	0.22	మంగీలాల్ తండ్రి సకిరియా	417	420	425	417	
41	417/2	మెట్ట	పట్టా	1.23	జాదవ్ నవీన్ కుమార్ తండ్రి రమేష్	417	420	425	417	
42	417/3/1	మెట్ట	పట్టా	0.30	బంజది రాంచందర్ తండ్రి వెంకటేష్ (పట్టేదారు) శంకర్ తండ్రి రాంచందర్ (అనుభవదారు)	417	420	425	417	
43	417/ఈ	మెట్ట	పట్టా	0.27	రాథోడ్ రవీందర్ తండ్రి బిక్కు	417	421	420	419	
44	420/1/1	మెట్ట	పట్టా	1.01	గోలి చంద్ర తండ్రి భూమన్న	420	423	421	422	
45	421/1	మెట్ట	పట్టా	0.29	మంగలి సుగుణ భర్త శంకర్	421	430	423	422	
46	423/1	మెట్ట	పట్టా	0.18	సిరికొండ నరేందర్ తండ్రి గజ్జరం (పట్టేదారు) సిరికొండ భూమన్న తండ్రి గజ్జరం (అనుభవదారు)	423	431	429	422	
47	429/1/1	మెట్ట	పట్టా	0.01	సిరికొండ ముత్తన్న తండ్రి భూమన్న	423	431	430	422	
48	430/1	మెట్ట	పట్టా	0.19	1.సిరికొండ ముత్తన్న తండ్రి భూమన్న (పట్టేదార్) 2.సిరికొండ నరేందర్ తం. గజ్జరం (అనుభవదారు)	430	446	431	446	
49	431/1	మెట్ట	పట్టా	0.05	సిరికొండ శంకర్ తండ్రి గజ్జన్న	430	446	431	446	
50	431/3	మెట్ట	పట్టా	1.11	సిరికొండ ముత్తన్న తండ్రి భూమన్న (పట్టేదారు) మంగలి సుగుణ భర్త శంకర్ (అనుభవదారు)	430	446	431	446	
51	431/2	మెట్ట	పట్టా	0.07	సిరికొండ భూమన్న తండ్రి గజ్జన్న	422	448	431	447	
52	446/3/2	మెట్ట	పట్టా	0.02	చవాన్ బిక్కు తండ్రి గణపతి	422	448	431	447	
53	446/2	మెట్ట	పట్టా	0.18	రావుల వనిత భర్త హన్మండ్లు	422	448	431	447	
54	446/3/1/2	మెట్ట	పట్టా	0.23	చవాన్ రేణుకా బాయి భర్త విఠల్	422	448	431	447	
55	446/1	మెట్ట	పట్టా	0.31	కార్తం పద్మ తండ్రి మల్లన్న	422	448	431	447	
56	446/2/2	మెట్ట	పట్టా	0.18	కార్తం అనిల్ తండ్రి గజ్జరం	442	448	446	380	
57	447/2	మెట్ట	పట్టా	0.08	గోలే దయాకర్ తండ్రి భూమన్న	822	827	821	825	
58	826	మెట్ట	పట్టా	0.01	బర్దే విఠల్ తండ్రి భూమన్న	847	844	826	842	
59	827	మెట్ట	పట్టా	0.06	బర్దే విఠల్ తండ్రి భూమన్న	820	830	828	835	
60	828/3	మెట్ట	[illegible] పట్టా	0.14	గోప్ప రాజన్న తండ్రి నర్సన్న	820	830	828	835	
61	828/3	మెట్ట	[illegible] పట్టా	0.08	గోప్ప రాజేశ్వర్ తండ్రి రాజన్న	833	829	828	830	
62	828		ప్రభుత్వ భూమి	0.25	పోరంపోక్	833	829	828	830	
63	830/1ఆ/2	మెట్ట	పట్టా	0.10	గోప్ప శివయ్య తండ్రి గజ్జరం (పట్టేదారు) గోప్ప నాగభూషన్ తండ్రి గజ్జరం (అనుభవదారు)	834	830	828	833	
64	830/1ఆ/1	మెట్ట	పట్టా	0.20	గోప్ప నాగభూషన్ తండ్రి గజ్జరం	834	830	828	833	
65	833/ఆ	మెట్ట	పట్టా	0.08	జాదవ్ రమేశ్ తండ్రి వెంకట్ రామ్ (పట్టేదారు) గోప్ప శివయ్య తండ్రి గజ్జరం (అనుభవదారు)	835	833	828	934	
66	833/ఆ	మెట్ట	పట్టా	0.08	జాదవ్ రమేశ్ తండ్రి వెంకట్ రామ్ (పట్టేదారు) గోప్ప నాగభూషన్ తండ్రి గజ్జరం (అనుభవదారు) గోప్ప రాజేశ్వర్ తండ్రి గజ్జరం (అనుభవదారు)	835	833	828	934	
67	834	మెట్ట	పట్టా	0.12	గోప్ప నాగభూషన్ తండ్రి గజ్జరం (పట్టేదారు) గోప్ప శివయ్య తండ్రి గజ్జరం (అనుభవదారు)	837	834	828	835	
68	835	మెట్ట	పట్టా	0.05	గోప్ప రాజేశ్వర్ తండ్రి రాజన్న (పట్టేదారు) గోప్ప నాగభూషన్ తండ్రి గజ్జరం (అనుభవదారు) గోప్ప రాజేశ్వర్ తండ్రి గజ్జరం (అనుభవదారు) గోప్ప శివయ్య తండ్రి గజ్జరం (అనుభవదారు)	838	835	828	873	
69	836	మెట్ట	పట్టా	0.02	గోప్ప శివయ్య తండ్రి గజ్జరం	838	835	828	873	
70	837/ఆ1	మెట్ట	పట్టా	0.02	గోప్ప శివయ్య తండ్రి గజ్జరం	839	837	847	838	
71	837/ఆ2	మెట్ట	పట్టా	0.20	గోప్ప రాజేశ్వర్ తండ్రి గజ్జరం	843	846	845	841	
72	837/ఆ/1	మెట్ట	పట్టా	0.12	గోప్ప రాజేశ్వర్ తండ్రి గజ్జరం (పట్టేదారు) గోప్ప శివయ్య తండ్రి గజ్జరం (అనుభవదారు) గోప్ప నాగభూషణం తండ్రి గజ్జరం (అనుభవదారు)	848	844	847	[illegible]	
73	838/ఆ	మెట్ట	పట్టా	0.17	గోప్ప రాజేశ్వర్ తండ్రి గంగన్న	847	826	850	844	
74	838/ఆ	మెట్ట	పట్టా	0.01	గోప్ప గజ్జరం తండ్రి రాజన్న (పట్టేదారు) గోప్ప రాజేశ్వర్ తండ్రి గంగన్న (అనుభవదారు)	847	826	850	844	
75	842	మెట్ట	పట్టా	0.02	గోప్ప నర్సి రాజన్న తండ్రి రాజన్న (పట్టేదారు) గోలే భాస్కర్ తండ్రి భూమన్న (అనుభవదారు)	848	846	849	844	
76	844/1	మెట్ట	పట్టా	0.06	కార్తం దేవిదాస్ తండ్రి సిద్దన్న	848	846	849	844	
77	845	మెట్ట	పట్టా	0.14	బర్దే విఠల్ తండ్రి భూమన్న	848	846	849	844	
78	846/2	మెట్ట	పట్టా	0.09	జి.సాయన్న తండ్రి పీరాజి (పట్టేదారు) బర్దే విఠల్ తండ్రి భూమన్న (అనుభవదారు)	848	846	849	844	
79	846/1ఆ	మెట్ట	పట్టా	0.04	బొగడమీది రవి తండ్రి వెంకట్ రావు (పట్టేదారు) బర్దే విఠల్ తండ్రి భూమన్న (అనుభవదారు)	రోడ్డు	847	849	844	
80	847/1ఆ	మెట్ట	పట్టా	0.09	బర్దే విఠల్ తండ్రి భూమన్న (పట్టేదారు) మైన గంగారామ్ తండ్రి లింగన్న (అనుభవదారు)	889	884	883	891	
81	847/1ఆ	మెట్ట	పట్టా	0.08	బర్దే విఠల్ తండ్రి భూమన్న (పట్టేదారు) మైన గంగారామ్ తండ్రి లింగన్న (అనుభవదారు) మైన లింగం తండ్రి లింగన్న (అనుభవదారు)	893	974	890	892	
82	847/2	మెట్ట	పట్టా	0.08	బర్దే విఠల్ తండ్రి భూమన్న (పట్టేదారు) మైన లింగం తండ్రి లింగన్న (అనుభవదారు)	900	891	889	894	
83	847/1బి	మెట్ట	పట్టా	0.08	పోరంపెల్ గీతా భర్త సాయన్న	900	891	983	892	
84	848/1	మెట్ట	పట్టా	0.30	మానేటి లింగం తండ్రి రుక్మజీ	809	894	901	808	
85	849/1ఆ	మెట్ట	పట్టా	0.10	పోరంపెల్ గీతా భర్త సాయన్న	903	889	888	809	
86	890/1	మెట్ట	పట్టా	0.03	తిర్మతి ప్రమోద్ రావు తండ్రి చిన్నా రావు	903	901	902	907	
87	891	మెట్ట	పట్టా	0.09	తిర్మతి సంధ్య రాణి భర్త నాగేశ్వర్ రావు	907	రోడ్డు	903	904	
88	892/1	మెట్ట	పట్టా	0.12	తిర్మతి సంతోష్ తండ్రి వెంకట్ రావు	907	రోడ్డు	903	904	
89	892/2	మెట్ట	పట్టా	0.06	తిర్మతి సంతోష్ తండ్రి వెంకట్ రావు	907	రోడ్డు	903	904	
90	893/1	మెట్ట	పట్టా	0.10	తిర్మతి చంద్రశేఖర్ రావు తండ్రి ముత్యన్ రావు	రోడ్డు	902	904	974	
91	893/2	మెట్ట	పట్టా	0.10	తిర్మతి చంద్రశేఖర్ రావు తండ్రి ముత్యన్ రావు	965	974	968	974	
92	894/1	మెట్ట	పట్టా	0.02	తిర్మతి సంతోష్ తండ్రి వెంకట్ రావు	965	974	968	974	
93	900/1	మెట్ట	పట్టా	0.09	తిర్మతి సంతోష్ తండ్రి వెంకట్ రావు	965	974	968	974	
94	900/2	మెట్ట	పట్టా	0.04	తిర్మతి సంతోష్ తండ్రి వెంకట్ రావు	965	974	968	974	
95	901/1	మెట్ట	పట్టా	1.21	తిర్మతి చంద్రశేఖర్ రావు తండ్రి ముత్యన్ రావు	965	974	968	974	
96	903/1	మెట్ట	పట్టా	2.22	షేక్ సరిపోద్దీన్ తండ్రి అమీరోద్దీన్	రోడ్	రోడ్	968	974	
97	904/ఆ	మెట్ట	పట్టా	1.01	తిర్మతి సునీత భర్త సుధర్శన్ రావు	రోడ్	రోడ్	968	974	
98	904/ఆ	మెట్ట	పట్టా	0.20	షేక్ భాజా పాషా తండ్రి మహమూద్	రోడ్	రోడ్	968	974	
99	907/ఆ	మెట్ట	పట్టా	0.19	షేక్ అమీరోద్దీన్ తండ్రి సరిపోద్దీన్	రోడ్	రోడ్	968	974	
100	974/ఆ	మెట్ట	పట్టా	1.22	శీలా మురళీధర తండ్రి కేశవులు	వాగు	రోడ్	968	974	
101	974/ఆ/1	మెట్ట	పట్టా	2.03	శీలా కమలాకర్ తండ్రి బాపు	వాగు	రోడ్	968	974	
102	974/ఆ/3	మెట్ట	పట్టా	0.20	శీలా వెంకటమ్మ భర్త రాములు	వాగు	రోడ్	968	974	
103	974/ఆ/4	మెట్ట	పట్టా	0.19	శీలా రాధ బాయి భర్త లక్ష్మీకాంత్	వాగు	రోడ్	968	974	
104				0.25	గ్రామ కంఠం					
105				0.21	రోడ్డు					
మొత్తం విస్తీర్ణం				58.00						

ఈ ప్రకటన భూ సేకరణ నష్ట పరిహారం మరియు పునరావాస మరియు పునరుపాధి కల్పన (పారదర్శకత మరియు న్యాయబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు) చట్టం 2013 (కేంద్ర చట్టం నం. 30/2013)కు సవరించబడిన తెలంగాణ చట్టం భూ సేకరణ నష్ట పరిహారం మరియు పునరావాస మరియు పునరుపాధి కల్పన (సవరణ తెలంగాణ చట్టం-2016 (చట్టం 21/2017) లోని సెక్షన్ 11(1)లో గల అంశాల ప్రకారము ఎవరికి సంబంధించిన వారికి చెందును.

సదరు భూములకు సంబంధించిన నక్షను జిల్లా కలెక్టరు, నిర్మల్ గారి కార్యాలయము నందు ఉంచడమైనది. వాటిని ఏ పని దినములలో పనివేళలయందు తనిఖీ చేసుకోనవచ్చును. తెలంగాణ ప్రభుత్వము కలెక్టరు మరియు ప్రభుత్వ ఆదేశాల అనుసారము నియమించబడిన రెవెన్యూ మండలాధికారి భైంసా మరియు అతను / అతని సిబ్బందిని సదరు భూసేకరణ చేపట్టే భూమిని సర్వే చేసే భూమి మట్టము తెలిసికొనుటకు / భూమిని హద్దులుగానికి బోర్డు వేయుటకు కేటాయించిన పనులను అమలు చేయుటకు కావలసిన పనులను నిర్వహించు నిమిత్తము ఇందు మూలముగా అధికారము ఇచ్చినారు. సదరు చట్టము సెక్షన్ 12లో పొందుపర్చినారు.

ప్రకటన ప్రచురించిన తేది నుండి (కలెక్టరు గారి నుండి) ముందస్తు అనుమతి లేకుండా సదరు భూములపై ఎప్పుడూ ఎలాంటి వ్యవహారాలు అనగా అమ్మకం / కొనుగోలు మొ.నవి లేదా సదరు భూములపై ఎలాంటి బాధ్యలు వేయడం లాంటి పనులు చేయరాదని సదరు చట్టములోని సెక్షన్ 11(4) క్రింద తెలుపడమైనది.

ఆసక్తి గల వ్యక్తుల నుండి ఈ భూ సేకరణపై ఎలాంటి అభ్యంతరాలు మరియు ఆక్షేపణలు ఉన్నచో లేదా నష్టపరిహార సంప్రదింపుల ద్వారా పరిష్కారం లో బాధితులున్నచో సదరు వ్యక్తులు ఈ ప్రకటన వెలువడిన తేది నుండి 60 (అరవై దినములు) దినములలోపల సంబంధిత జిల్లా కలెక్టరు / అధీకృత అధికారికి సదరు చట్టం లోని సెక్షన్ 15 క్రింద గల అంశాల ప్రకారం తమ అభ్యంతరాలను సమర్పించుకోవచ్చును.

రెవెన్యూ మండలాధికారి మరియు భూసేకరణ అధికారి భైంసా | సంయుక్త పాలనాధికారి నిర్మల్ | జిల్లా పాలనాధికారి నిర్మల్

DIPR RO No.: 1468/LA/PP/2017-18

ఏసిబికి చిక్కిన రెవెన్యూ తిమింగలం

- ఆర్మూర్ ఆర్డివో శ్రీనివాస్‌గౌడ్ ఇంట్లో ఏసిబి అధికారుల సోదాలు



కరీంనగర్ -సూర్య ప్రతినిధి : నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ ఆర్డివో శ్రీనివాస్‌గౌడ్ లంచం తీసు కుంటు ఏసిబికి పట్టుబడ్డాడు. ఆర్మూర్‌లోని మంజీర వాటర్ ప్లాంట్ పర్మిష న్ కోసం రాజ్‌కు మార్ అనే వ్యక్తి నుంచి శ్రీనివాస్ రూ. 40వేలు లంచం తీసుకుంటుండగా ఏసిబి రైడ్ చేసి రెడ్ హ్యాండెంట్‌గా పట్టుకుంది. ఈ నేపథ్యంలో ఆయన స్వగ్రా మమైన జగిత్యాల్ జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్‌లో ఏసిబి అధికారులు సోదాలు నిర్వహించి పలు కీలకమైన పత్రాలను, రెండు లక్షల నలబై నాలుగు వేల రూపా యాలను స్వాదీనం చేసుకున్నారు. ఈ సోదాల్లో ఏసిబి అదిలాబాద్ సిఐ ఖాసయ్యతో పాటు కరీం నగర్ సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణాలో ఏ ఇతర పార్టీలకూ మనుగడ లేదు

- మీ జీవితంలో ఏ ఒక్క ప్రాజెక్టునైనా సకాలంలో పూర్తి చేశారా?
- ప్రతిపక్షాలను ప్రశ్నించిన మంత్రి తుమ్మల
- చిన్న రాష్ట్రం అయినా అభివృద్ధిలో చిచ్చర పిడుగులా దూసుకుపోతోంది
- రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటల




గోదావరిఖని, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో ఏ ఇతర రాజకీయ పార్టీలకు మనుగడ లేదని, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల అవసరాలకు, ఆలోచ నలకు తగ్గట్టుగా ప్రజారంజక పాలన అధిస్తున్నారని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. ఈ మేరకు మంగళవారం రామగుండం పట్టణంలో ఆర్అండ్‌బి వారు నిర్మించిన రైల్వే ఓవర్ బ్రిడ్జిను రాష్ట్ర ఆర్థిక శాఖ, జిల్లా మంత్రి ఈటల రాజేందర్‌తో కలిసి తుమ్మల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక సభలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనతోనే అభివృద్ధి జరుగుతుందని ఆ నాడు ఉద్యమ సమయంలో అనే సభల్లో చెప్పిన కేసీఆర్ ఇప్పుడు అక్షరాల చేసి చూపిస్తున్నారని అన్నారు. ఎన్నో అనుమానాలు.. అపోహలు.. ఆందోళనల మధ్య తమ ప్రభుత్వం పాలనను ప్రారంభించిన మూడున్నరేండ్లలో ప్రతిపక్షా లకు దిమ్మతిరిగే విధంగా అభివృద్ధిని చేసి చూపిస్తున్నామని వివరించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు 2వేల కిలోమీటర్లు మాత్రమే ఉన్న రహదారులను కేవలం మూడున్నరేండ్లలో 3వేల కిలో మీటర్లకు తీసుకవచ్చిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానిది మాత్రమే అని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై 197 కేసులు వేసినప్పటికి వాటిని దాటుకొని జూన్ మాసాంతం వరకు మొదటి దఫా పనులు పూర్తి అయ్యే లా యుద్ధప్రాతిపధికను పనులు జరుగుతున్నాయని, ప్రతిపక్ష పార్టీల నాయకులు చూస్తూ ఉండగానే నీళ్లు పారిస్తామని అన్నారు. తమ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల కోసం మాత్రమే పని చేస్తున్నారని, అభివృద్ధిని అడ్డుకొని తెలంగాణ ప్రజల నోట్లో మట్టి కొట్టవద్దని తుమ్మల ప్రతిపక్షాలకు విజ్ఞప్తి చేశారు. కేవలం పేద ప్రజల సంక్షేమానికి రూ.45వేల కోట్లు ప్రతి యేటా ఖర్చు చేస్తున్న ప్రభుత్వం దేశంలో ఏదైన ఉంది అంటే అది కేవలం తమ ప్రభుత్వమేనని చెప్పుకునేందుకు గర్వం గా ఉందని అన్నారు. గర్భవతులు, బాలింతల సంక్షేమానికి అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతం, కేసీఆర్ కిట్ ద్వారా 15 రకాల వస్తువులు పుట్టిన శిశువుకు అందించడం, మగ శిశువుకు రూ.12 వేలు, ఆడ శిశువుకు రూ.13 వేలు, పేద మహిళ వివాహానికి రూ.75,116 ఇలా చెప్పుకుంటూ పోతే సయమం చాలదని అన్నారు. అభివృద్ధిని చూసి గగ్గోలు పెడుతున్న ప్రతిపక్ష పార్టీల నాయకులు ఏ నాడైన ఏ ఒక్క ప్రాజెక్టునైన సకాలంలో పూర్తి చేశారా అని ప్రశ్నించారు. రాష్ట్రం లో రహదారులను మరింతగా వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందిస్తామని, రామగుండం ప్రాంత అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యేలు సత్యనారాయణ కోరిన విధంగా పూర్తి స్థాయిలో కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

రాష్ట్ర ఆర్థిక శాఖ, పెద్దపల్లి జిల్లా మంత్రి ఈటల రాజేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం దేశంలోనే చిన్న రాష్ట్రం అయినపప్పటికి అభివృద్ధిలో మాత్రం చిచ్చర పిడుగులా దూసుకుపోతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన ఉద్యమ సమయంలో కొంత మంది మేధావులు ఇది వచ్చేదా.. సచ్చేదా అని మాట్లాడిన వారే ఇప్పుడు అభివృద్ధిని చూసి మహా అద్భుతం అంటూ కితాబునివ్వడం గొప్ప విషయమని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనులను చూసిన తెలుగు రాష్ట్రాల గవర్నర్ నరసింహాన్, కేంద్ర జల మండలి సభ్యులు ప్రశంసించడం సంతోషంగా ఉందని అన్నారు. రామగుండం ప్రాంతం ఒకప్పుడు ఉపాధికి కేరాఫ్ అడ్రస్‌గా ఉండేదని, గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఇక్కడ ఉపాధి అనేదే లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రామగుండంకు తిరిగి పూర్వ వైభవం తీసుకరావాలనే ఆలోచనలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నారని, ఆ ఆలోచన ఫలితంగానే రూ.5వేల కోట్లతో మూతపడ్డ ఎఫ్‌సిఐ పునరుద్ధరణ, ఎన్టీపీసీలో అదనంగా 4వేల మెగావాట్ల విద్యుత్ ప్లాంట్, ఆటోనగర్ ఏర్పాటు, ప్రైవేటు కర్మాగారాల ఏర్పాటుకు కృషి చేస్తున్నారని వివరించారు. ముఖ్యమంత్రి రామగుండంలోని రైతులకు సాగునీరు అందించేందుకు రూ.79 కోట్ల ఒక లిఫ్ట్ ఇరిగేషన్‌ను ఇక్కడ ఏర్పాటు చేసేందుకు శాసనసభ్యులు సత్యనారాయణ ఒత్తిడి మేరకు ఒప్పుకోవడం జరిగిందని, దీంతో రామగుండంలో కార్మికులతో పాటు రైతులు కూడ ఆర్థిక పరిపుష్టి సాధించడం జరుగుతుందని అన్నారు. ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఎంపి బాల్క సుమన్, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, జెడ్‌పి చైర్మన్ తుల ఉమ, నగర మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ శ్రీదేవసేన, జెడ్‌పి టిసి కందుల సంధ్యారాణి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ రీజినల్ ఆర్గనైజర్ మూల విజయారెడ్డి తదితరులతో పాటు అధిక సంఖ్యలో ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

పసలేని పవన్ రాజకీయం

- జనసేన పాలకపార్టీల మెప్పుకోసమా... ప్రజలకోసమా...
- సీఎం కష్టపడి పనిచేస్తుండగా పర్యటనలు ఎందుకు?
- అవినీతి అంశం సున్నితమైందా?
- ఘర్షణాత్మక వైరం పెట్టకోనని చెప్పటం దేనికి సంకేతం
- సమస్యలు లేకుండా కేసీఆర్ పాలన సాగుతున్నప్పుడు
- సమస్యలు ఎక్కడివి అధ్యయనం దేనికి?




(ఖమ్మం-సూర్యప్రతినిధి) : సీనినటుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పసలేని రాజకీయాలపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పంచ్‌డైలాగులు, పవర్‌పుల్ ఉపన్యాసాలతో ప్రజా సమస్యలపై గళం ఎత్తుతారని భావించిన వారికి తెలంగాణలో ప్రారంభమైన ఆయన పర్యటనలు నిరాశను మిగుల్చు తున్నాయి. సినిమాలో లాగా వంద మందిని ఒకేసారి కొట్టిడం లాంటి ఫైట్స్ కనబడటం లేదు. పైగా పాలక పార్టీలకు తాను వ్యతిరేకం కాదని వారు మంచి పరిపాలన అందిస్తున్నారని చెప్పటంతో పవన్ అభిమానులు సైతం సందేహంలో పడుతున్నారు. అంతే కాకుండా తాను చేసే రాజకీయాలకు కొత్త అర్ధం చెప్ప టంపై అనేక సందేహాలు వ్యక్తమౌతున్నాయి. అసలు పార్టీ పెట్టింది ప్రజల కోసమా? అధికార పార్టీల మెప్పు కోసమా? అనే ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పాలనపై సానుకూలంగా ఉన్న పవన్‌పై ఇప్పటికే విమర్శలు ఉన్నాయి. అమరావతి రాజధాని భూముల విషయంలో ప్రజల దగ్గరకు వచ్చిన పవన్ వాటి గురించి పట్టించుకోకపోవటంపై ఇప్పటికే రైతులు ఆయనపై పెట్టుకున్న నమ్మకాన్ని వదులుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో సోమ వారం నుంచి పర్యటన ప్రారంభించిన పవన్‌కళ్యాణ్ ముందుగా జగిత్యాల జిల్లాలోని తన ఇలవేల్పు కొండ గట్టు ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. పవన్ పర్యటన గురించి రాష్ట్ర ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఆయన రాకపై ఆసక్తి కనబరిచారు. తన వాగ్ధాటితో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై విరు చుకు పడతారని, తమకు అండగా ఉంటారని, భరోసా కల్పిస్తారని, రైతులు, నిరుద్యోగులు, కార్మికులు భావించారు. అందుకు భిన్నంగా ఆయన పర్యటనలు ఉండటంపై ప్రజలు పెదవి విరుస్తున్నారు. తెలంగాణ పర్యటనకు కొద్ది రోజుల ముందు కేసీఆర్‌తో సమావేశమైన పవన్ కళ్యాణ్ నడకలోనూ, మాటల్లోనూ స్పష్టమైన మార్పు కనిపించిందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేసీఆర్‌ను కలవటంలో ఎవరికి అభ్యంతరాలు ఉండాల్సిన అవసరం లేనప్పటికి ప్రజల సమస్యలపై ఆయన స్పందిస్తున్న తీరు వింతగాను, విచిత్రగాను ఉందనే అభిప్రాయాలు బలంగా వినిపిస్తున్నాయి. నటుడిగా మంచిపేరున్న పవన్ కళ్యాణ్, ముక్కుసూటిగా వ్యవహరిస్తాడనే పేరుంది. ఆయన మాటలను బట్టి మంచి అధ్యయనం చేస్తాడనే అభిప్రాయాలు ఉన్నాయి. కానీ తన పర్యటనల్లో అవి ఎక్కడా మచ్చుకైనా కనిపించక పోవటంతో ఇది మ్యాచ్ ఫిక్సించ్ పర్యటనలాగా ఉందనే సందేహాలు కలుగుతున్నాయి. ప్రభు త్వాలు మంచి చేస్తే అభినందించటంలో తప్పులేదు. కానీ ప్రజలకు ఏ సమస్య లు లేవని ముఖ్యమంత్రి కష్టపడుతున్నాడని, స్మార్ట్ సిఎం అంటూ ఆకాశానికి ఎత్తుడంపై అభిమానులు మాట్లాడకపోయినా అయోమయంలో మాత్రం పడు తున్నారు. అంతే కాకుండా సామాన్యులు పవన్‌పై తమకున్న అభిప్రాయాన్ని మార్చుకుంటున్నారు. పవన్ తన సోదరుడు చిరంజీవి పీఆర్పీ పెట్టినప్పుడు ప్రజలెన్నుకున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ హటావో అంటూ పిలుపు నిచ్చారు. కానీ నేడు అధికారంలోఉన్న ప్రభుత్వాలను పల్లెత్తు మాట అనకుండా అవి ప్రజల చేత ఎన్నుకున్న ప్రభుత్వాలు అయినందున వాటి జోలికి పోనని ఘర్షణాత్మక వైఖరి తన అభిమతం కాదని సెలవిస్తూ ధ్వంద నీతిని ప్రదర్శిస్తున్నారు. తాను తెలివైన వాడినని ప్రజలు అమాయకులను పవన్ భావిస్తుం డవచ్చు. పైగా రాష్ట్ర విడిపోవటం తనకు ఇష్టలేదని పలుమార్లు చెప్పిన పవన్ కళ్యాణ్ ఆ సందర్భంగా 11 రోజులు అన్నం ముట్ట లేదని అనేక సందర్భాల్లో చెప్పిన విషయాన్ని ఆయన మరిచిపోయినా ప్రజలు మరిచిపో లేదనే విషయం గుర్తుంచుకోవాలి. సెలబ్రిటిగా ఆయనకు ప్రజల్లో మంచి గుర్తింపు ఉంది. లక్షలాది తెలుగువాళ్లు ఆయన్ను ఆరాదిస్తారు. వాళ్ళంతా ఓట్లు వేస్తారను కోవటం అత్యాశే అవుతుందనుకున్న పవన్‌కళ్యాణ్ రెండు రాష్ట్రా లలో పోటిచేస్తానని చెబుతూనే బలమున్న చోట్లనే పోటిచేస్తామని వెల్లడించటం తనబలంపైన కొంత క్లారిటిగానే ఉన్నట్లు కనబడుతుంది. రాజకీయాల్లో సాను కూల రాజకీయాలు ఘర్షణాత్మక రాజకీ యాలు అనేవి ప్రత్యేకంగా ఏమి ఉండ వనేది పవన్ కళ్యాణ్ గమనించే ఉండాలి.

పాలక పార్టీలు ఎప్పుడు పేదల, బడుగు బలహీన వర్గాల సమస్యలను 100 శాతం తీర్చుతాయని ఎవరు చెప్పలేరు. అయితే భారాలు వేయవద్దని కోరుకుంటారు. మన ప్రభుత్వాలు ప్రజలపై బారాలు వేయకుండా ఉంటు న్నాయా? బారాలపై ప్రజల పక్షాన పాలకులను నిలదీయటం నేరమా? అవి లేకుండా రాజకీయాలు చేయటం సాధ్యమా? అనే విషయాలను పవన్ కళ్యాణ్ నే చెప్పా ల్సి ఉంది. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించేందుకు చర్యలు తీసు కోకపోగా అందుకు నిలదీసిన రైతులపై కేసులు, అరెస్టులు, జైళ్ళలో పెట్టడం, అన్నదాత లకు బేడీలు వేసి వీధుల్లో తిప్పటం, అదేమంటే వారు రైతులే కారని స్వయంగా ముఖ్యమంత్రి చెబితే దాన్ని ప్రశ్నంచడం ఘర్షణవైఖరి అవుతుందా? దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని చెప్పి ఇవ్వకుండా ఉంటే అడగటం అన్యా యమా? దళితున్నే ముఖ్యమంత్రి సేస్తానని చెప్పి తాను ముఖ్యమంత్రి పీఠం మీద కూర్చున్నాడనడం తప్పా అవుతుందా? తెలంగాణ రాష్ట్రాంలో నీరు, నిధులు, నియామకాలు ఉంటా యను కుంటే ఇంతవరకు ఉద్యోగాలను భర్తీ చేయక పోవటంపై నిరుద్యోగులు భగ్గుమంటున్నారు.

ప్రభుత్వం చేసిన వాగ్దానా లను నేరవేర్చాలని డిమాండ్ చేయటం పోరాపాటు అవుతుందా? అనే ప్రశ్నలపై పవన్ కళ్యాణ్ మౌనంగా ఉంటారో ప్రభుత్వంతో మాట్లాడి ప్రజల సమస్యలను పరిష్క రిస్తారో వేచిచూడాల్సిందే మరి !

రైతుల పక్షాన టిజెఏసి పోరాడుతుంది

- దళితులకు మూడెకరాల భూమిని వెంటనే అందించాలి
- రైతుల పిల్లలకు ఉచిత విద్య, వైద్యం అందించాలి
- ఫిబ్రవరి 4న కార్యచరణ రూపొందిస్తాం
- టి. జెఏసి రాష్ట్ర చైర్మేన్ ప్రొపెసర్ కొదండరాం



కరీంనగర్ -సూర్యప్రధానప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ రంగం చాలా సంక్షోభంలో ఉందని రైతుల జీవితాల్లో వెలుగులు నిండాలంటే సమగ్ర వ్యవసాయ విధానం రూపొందించాల్సిన అసవరం ఉందని టి.జెఏసి రాష్ట్ర చైర్మేన్ ప్రొపెసర్ కొదండరాం అన్నారు. సమగ్ర వ్యవసాయ విధానాల్లో ప్రభు త్వం తీసుకువచ్చే విధంగా టి. జెఏసి కార్యచరణ ఉంటుందని స్పష్టమైన విధానంకై రైతుల పక్షాన టి.జెఏసి నిలిచి పోరాడుతుందని స్పష్టం చేశారు. రైతు అధ్యాయన యాత్రాలలో అనేక విషయాలు దృష్టికి వచ్చాయని అన్నింటిని క్రోడికరించి రాష్ట్ర స్థాయి సమావేశం ఫిబ్రవరి 4న కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు. మంగళవారం పిల్మ్ భవన్‌లో టి జెఏసి ఆధ్వర్యంలో ప్రాంతీ య స్థాయి సదస్సు రైతాంగ సమస్యలు కార్యాచరణ అనే అంశంపై రీజినల్ కో ఆర్డినేటర్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఈ సదస్సు జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హజరైన కొదండరాం మాట్లాడుతు సమగ్ర వ్యవసాయ విధా నం లేక పోవడం వల్లనే రైతుఆత్మహత్యలు జరుగుతున్నాయని పేర్కోన్నారు. రైతుల శ్రేయస్సు కోసం లాభసాటి వ్యవసాయం కోసం అనేక డిమాండ్లు ప్రజల వైపు నుండి వస్తు న్నా యని ఆయన తెలి పారు.

డిమాండ్స్: ప్రధానంగా సమగ్ర వ్యవసాయ విధానాన్ని ప్రవేశ పెట్టాలి.

- దళితులు వ్యవసాయానికి దూరంగా ఉండి వ్యవసాయ కూలీలుగా ఉన్న నేపథ్యంలో ప్రభుత్వ భూమిని దళితులకు పంపిణి చేయాలి.
- రైతులకు నాణ్యమైన విత్తనాలు మందులు అందించేందుకు ప్రభుత్వ చర్యలు తీసుకోవాలని, కల్తీ వ్యాపారులపై నిఘా పెంచి కఠిన చర్ యలు తీసుకోవాలి.
- రైతుల పిల్లలకు ఉచిత విద్య, వైద్యం అందించాలి.
- ఆయా కాలంలో వేయాల్సిన పంటలపై వ్యవసాయ అధికారులు నిరంతరం ప్రజలకు చైతన్యం చేయాలి.
- బ్యాంకుల ద్వారా పరపతి సంఘాల ద్వారా రైతులందరికి రుణ సౌకర్యం అందించాలి. పంటల భీమా రైతులకు అందెలా చర్యలు తీసుకోవాలి.
- కనీస మద్దతు ధరను పెంచాలి అది అందరికి అందెలా చర్యలు తీసుకోవాల న్నారు. ఆత్మహత్యలకు పాల్పడిన రైతు కుటుంబాలకు పూర్తి పరిహారం అందించి వారి కుటుంబాలను ఆదుకోవాలి.
- కౌలు రైతులకు గుర్తింపు కార్డులు జారీ చేసి వారికి ఇవ్వాల్సిన ప్రయోజనాలు కల్పించాలి.
- భూ రికార్డుల ప్రక్షాళన సరైన పద్ధతిలో జరుగాలని ఈ సమావేశంలో డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గురిజాల రవిందర్,ముక్కెర రాజు, బొజ్జ కనుయ్య, డొంకెన రవి, చుక్క గంగారెడ్డి, బియ్యంకార్ శ్రీనివాస్, జెవి రాజు,జనగామ నర్సింగ్, కోటేశ్వర్,కేశవరెడ్డి, పాశం సుధాకర్‌రెడ్డి, పత్తివేణుగోపాల్‌రెడ్డి, కనుకం కుమారస్వామి, ఫయాజ్‌ఆలి, కన్నంపల్లి వెంకటయ్య తదితరులు పాల్గోన్నారు.

రథసప్తమికి ఏర్పాట్లు పూర్తి : టిటిడి ఇవో


తిరుమల, సూర్య ప్రత్యేక ప్రతినిధి : భూలోక వైకుంఠమైన తిరుమలలో రథసప్తమి పర్వదినాన్ని వైభవంగా నిర్వహించేందుకు టిటిడి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు టిటిడి ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ తెలిపారు. నేడు బుధవారం రథసప్తమిని పురస్కరించుకుని భక్తుల కొరకు టిటిడి చేసిన ఏర్పాట్లను టిటిడి ఈవో, తిరుమల జెఈవో కె.ఎస్. నివాసరాజుతో కలిసి మంగళవారం సాయంత్రం ఆలయ నాలుగు మాడ వీధులను పరిశీలించారు. ఈ సందరేంగా ఆయన మాట్లాడుతూ రథసప్తమి సందర్భంగా తిరుమలకు విచ్చేసే భక్తులకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. గ్యాలరీలలోని భక్తులకు ఉదయం అల్పాహారం, పాలు, అన్నప్రసాదాలు, 8లక్షల త్రాగునీరు ప్యాకెట్లు, 3లక్షల మజ్జిగ ప్యాకెట్లు అందించేందుకు తగిన ఏర్పాట్లు పూర్తిచేశామన్నారు. అందుబాటులో ఉన్న 480 మరుగుదొడ్లతో పాటు అదనంగా 120 తాత్కాలిక మరుదొడ్లను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. పారిశుద్ధ్యనిర్వహణార్థం 700 మంది అదనపు సిబ్బందిని అందుబాటులో ఉంచామన్నారు. అదే విధంగా భక్తుల సౌకర్యార్థం అంబులెన్స్, డాక్టర్లు, అదనపు పారామెడికల్ సిబ్బంది ఎప్పటకప్పుడు అందుబాటులో వుంటారన్నారు. భక్తులను ఆకట్టుకొనే విధంగా విద్యుత్తు దీపాలంకరణలతో కూడిన కటౌట్లు, విశేషంగా పుష్పాలంకరణలు చేసినట్లు తెలిపారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అగ్నిమాపకశాఖవారు తిరుమ లలోని అగ్నిమాపక విభాగానికి అందించిన 4 లక్షల రూపాయల విలువైన మిస్ట్‌బుల్లెట్ పనితీరును పరిశీలించారు. దీనిని ప్రథమ అగ్ని ప్రమాద నివారణకు వినియోగిస్తారు. ఇందులో ఫోమ్, నీళ్ళు, రసాయనాల మిశ్రమంతో కూడిన సిలెండర్లు అమర్చబడి ఉన్నాయి. ఈ కార్యక్రమంలో టిటిడి సివిఎస్వో ఆకే.రవికృష్ణ, సి.ఇ. చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్.ఇ2 రామచంద్రా రెడ్డి, వి.జి.ఓ రవీంద్రారెడ్డి, టి.టి.డి ట్రాన్స్‌పోర్టు జి.యం. శేషారెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.



చంద్రన్న బీమాలో అగ్రస్థానం

- 2.48 కోట్ల మందికి లబ్ధి కల్పిస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీనే
- ఉత్తమ పథకంగా జన్మభూమిలో బహుమతి

(వెలగపూడి సూర్య ప్రధాన ప్రతినిధి): ప్రధానమంత్రి చంద్రన్న బీమా యోజనలో అత్యధిక అసంఘటిత కార్మికులకు బీమా సౌకర్యం కల్పిస్తున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలుస్తోంది. రాష్ట్రంలోనే ఉత్తమంగా అమలవుతున్న పథకంగా 'జన్మభూమి'లో ప్రభుత్వం సయితం అవార్డు ప్రకటించింది. కేంద్ర, రాష్ట్ర పథకాలను కలిపి ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువ మంది లబ్ధిదారులకు ఎక్కువ మొత్తంలో ప్రయోజనం కల్పించేలా పీఎం చంద్రన్న బీమాను రూపొందించారు. 2015కు ముందు అసంఘటిత కార్మికులకు ఈ స్థాయిలో బీమా సౌకర్యం లేదని కార్మిక అధికారులు తెలిపారు. ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి బీమా యోజన, ఆమ్‌ఆద్మీ బీమా యోజన, పీఎం సురక్ష బీమా యోజన, రాష్ట్ర బీమా పథకాలను కలిపి చంద్రన్న బీమాను రూపొందించారు. ఇందులో పరిహారం మొత్తాలను పెంచారు. సాధారణ మరణానికి రూ.2 లక్షలు (18–50 ఏళ్లలోపు, ఆ వయసు దాటితే రూ.30వేలు), ప్రమాదంలో మరణిస్తే ఏ వయసువారికైనా రూ.ఐదు లక్షలు, ప్రమాదంలో పూర్తిగా వైకల్యం పొందితే రూ.ఐదు లక్షలు, పాక్షిక వైకల్యానికి రూ.రెండున్నర లక్షలు ఇస్తున్నారు. తొమ్మిదో తరగతి, ఆపైన చదివే కార్మికుల పిల్లలకు ఉపకారవేతనాలుగా ఏడాదికి రూ.1200 చొప్పున ఇస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 2.48 కోట్ల మందికి ఈ బీమా కల్పిస్తున్నారు. ఏటా అక్టోబరు2 గాంధీ జయంతినుంచి అక్టోబరు ఒకటి వరకు ఈ బీమాను లోగడ అమలుచేసేవారు. ఇప్పుడు కేంద్రం దేశమంతటా ఒకే విధానాన్ని నిర్దేశిస్తూ జూన్ ఒకటి నుంచి మే 31 వరకు పథకం అమలు చేయాలని ఆదేశించింది. చంద్రన్న బీమాలో పాలసీదారులకు, వారి కుటుంబాలకు ఇబ్బంది లేకుండా బీమా సొమ్ములు పది రోజుల్లో వారి ఖాతాకు చేరేలా ఆన్‌లైన్ ఏర్పాట్లు చేశామని కార్మికశాఖ కమిషనర్ డి. వరప్రసాద్ చెప్పారు. చందన్న బీమా ఉత్తమ పథకంగా ఎంపికయిన నేపథ్యంలో ఆయన మాట్లాడారు. ఈ బీమా పాలసీదారుడు మరణించినా, ప్రమాదం వాటిల్లినా వారి కుటుంబసభ్యులు 155214 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేస్తే చాలు, పది రోజుల్లో బీమా సొమ్ములు వారి ఖాతాలకు జమ చేయిస్తున్నాం. అంతా ఆన్‌లైన్ వ్యవస్థ ఏర్పాటుచేశామన్నారు. తొలుత 24 గంటల్లో కుటుంబానికి రూ. ఐదు వేలను బీమా మిత్రలు అందిస్తారన్నారు. ఆ తర్వాత అవసరమైన కాగితాలన్నీ ఆయా శాఖలు వారంతట వారే ఆన్‌లైన్‌లో సమర్పించాలన్నారు. ఈ ప్రక్రియకు లోగడ 30 రోజులు పట్టేది. ఇప్పుడు పది రోజుల్లోపే పూర్తి చేసి ఖాతాకు సొమ్ములు జమ చేస్తున్నామన్నారు. ఏ ప్రభుత్వశాఖ ఏ పత్రాన్ని ఎన్ని రోజుల్లో ఇవ్వాలో నిర్దేశించాం. క్లెయిమ్ దరఖాస్తు అప్‌లోడ్ చేయడానికి ముందే కార్మికశాఖ అన్నీ తనిఖీ చేసి సవ్యంగా ఉన్నాయో లేదో చూస్తుంది. దీని వల్ల ఆలస్యాన్ని నివారిస్తున్నామన్నారు.



మొట్టమొదటి ఎకనామిక్ సిటీగా జక్కంపూడి సిటీ అభివృద్ధికి శ్రీకారం

మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

(వెలగపూడి సూర్య ప్రతినిధి): గ్రామాలలో అన్నీ మౌలిక వసతులు కల్పించి పట్టణాలకు దీటుగా తీర్చి దిద్దుతున్నామని జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. విజయవాడ రూరల్ జక్కంపూడ, షాబాద్ బి సి కాలనీలో గ్రామంలో సుమారు 1 కోటి 57 లక్షల 50 వేలతో వివిధ అభివద్ధి పనులైన పైడూరుపాడు పి.ఆర్ రోడ్డు నుండి టి. మధుసూదనరావు పొలం మీదుగా షాబాద్ వరకు రోడ్డు అభివ ద్ధి పరుచుటకు పంచాయతీ రాజ్ అసెట్స్ నిధుల నుండి రూ.84.50 లక్షల పనులకు శంకుస్థాపన మరియు 14వ ఆర్థిక సంఘం, ఉపాధి హామీ నిధులు రూ. 73 లక్షలతో షాబాద్ జక్కంపూడి బిసి కాలనిలో 5 పనులు సీసీ రోడ్లు మరియు డ్రైన్ పనులకు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని తొలిసారిగా జక్కంపూడిలో ఎకనామిక్ సిటీ నిర్మించనున్నామనారు . ఈ సిటీ లో పరిశ్రమలు, ఐ టి కంపెనీలు స్తాపించి ఉద్యోగాలు అక్కడి వారికీ కల్పిస్తామని మంత్రి తెలిపారు. మార్చి మాసాంతానికి అన్ని గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని లేకుంటే సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా వచ్చి గ్రామాల్లో కూర్చుని దీక్ష చేస్తారని మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. అనంతరం మంత్రి ఉమా మాట్లాడుతూ, ఈ సంవత్సరం లో చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేస్తాం. వైకుంతపురం నుండి పల్నాడు కు కూడా నీళ్లిస్తామని తెలిపారు. కులం, మతం, రాజకీయ పార్టీలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. 16వేల కోట్లు లోటు బడ్జెట్, లక్ష కోట్లు అప్పు ఉన్నా సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి అమలు చేస్తున్నారని తెలిపారు. ఉపాధిహామీ నిధులు, పంచాయతీ రాజ్ నిధులు, ప్రత్యేక నిధులు తీసుకొచ్చామని, పైడూరుపాడు-జక్కంపూడి రోడ్డును 4కోట్ల 18 లక్షలతో అభివ ద్ధి చేసుకున్నామని, 15 లక్షలతో నిర్మిస్తున్న పంచాయతీ భవనం మార్చి కల్లా పూర్తి అవుతుందని తెలిపారు.



గ్రామస్తులు మంచి నీటి సమస్యను మంత్రి ద ష్టికి తీసుకురాగా కష్ణా జలాలు సంపులోకి వచ్చాయని త్వరలో నీళ్లిస్తామని తెలిపారు. 59 గ్రామాల్లో జక్కంపూడి గ్రామానికి ఒక ప్రత్యేక దష్టి పెట్టి అభివ ద్ధి కార్యక్రమాలు చేస్తున్నానని మంత్రి తెలిపారు. గ్రామంలో 323 మందికి వ్యవసాయ రంగంలో రూ.54.27 లక్షలు, డ్వాక్రా రుణాలుగా 45 గ్రూపు లకు రూ.10.94 లక్షలు, ఎన్టీఆర్ భరోసాగా 319 మందికి రూ.143.13 లక్షలు, ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 11 మందికి 17 లక్షలు మంజూరు చేశామన్నారు. గ్రామంలో 37 మందికి వ్యక్తిగత మరుగుదొడ్లు, గ్రామ పంచాయతీ పరిధిలో వివిధ గ్రాంట్ల ద్వారా 19 పనులను రూ.224 లక్షలతో అభివద్ధి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కె రవి, యం పి పి వి జగన్మోహన్ రావు, ఎం పి టి సి వి సీతారామయ్య, ఎం పి డి వో కె అనురాధ, పంచాయతీరాజ్ డి ఈ యస్ చంద్రశేఖర్, ఎ ఈ జి సోమేశ్వరరావు, మాజీ ఎ ఎం సి చైర్మన్ జె గోపాల కష్ణ, స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

శ్రీహర్షారెడ్డి క్షేమంగా ఇల్లు చేరాలి



విజయవాడ, సూర్య బ్యూరో : విజయవాడ రూరల్ నున్న గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీరు గుదిబండి శ్రీహర్షారెడ్డి పూణెలో 18 నెలల క్రితం అదృశ్యం కాగా అతను క్షేమంగా ఇల్లు చేరాలని తల్లిదండ్రులు బిజెపి నాయకులు దుర్గమ్మకు 101 కొబ్బరికాయలు కొట్టారు. మంగళవారం రాత్రి నున్న గ్రామస్తులు, బిజెపి నాయకుల ఆధ్వర్యంలో కెనాల్‌రోడ్డులోని వినాయకుని గుడి వద్ద నుండి కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శన కనక దుర్గమ్మ ఘాట్‌రోడ్డు వరకు సాగింది. అనంతరం దుర్గమ్మకు 101 కొబ్బరి కాయలు కొట్టారు. మహారాష్ట్రలోని పూణే కరాడీలోని వొడా ఫోన్ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తూ 18 నెలల క్రితం అదృశ్యమయ్యాడు. ఎన్ని రకాలుగా ప్రయత్నించినా హార్షారెడ్డి ఆచూకీ లభ్యంకాలేదని మహారాష్ట్ర గవర్నర్‌కి విజ్ఞాపన పత్రాన్ని అందించామని అలాగే విజయవాడ నగర సిపికి పూణేలోని సిపికి లేఖలు రాశామని శ్రీహర్షారెడ్డి తల్లిదండ్రులు భవానీ, లక్ష్మిరెడ్డిలు తెలిపారు. తమ కుమారుడు క్షేమంగా ఇల్లు చేరాలని కాంక్షిస్తూ అశ్రునయనాలతో అమ్మవారికి 101 కొబ్బరికాయలు కొట్టారు. . కొవ్వొత్తుల ప్రదర్శనలో విజయవాడ రూరల్ మండలాధ్యక్షులు శ్రీనివాసరావు, బిజెపి జిల్లా నాయకులు నాదెళ్ళ మోహన్, నున్న గ్రామ బిజెపి అధ్యక్షులు గోవింద్‌కుమార్, విజయవాడ నగర బిజెపి నాయకులు సూరె వెంకటసుబ్బారావు, రవి తదితరులతోపాటు నున్న గ్రామ ప్రజలు అమ్మవారికి టెంకాయలు కొట్టారు.

ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఇంటర్ ప్రాక్టికల్స్

మానవ వనరుల అభివృద్ధి శాఖమంత్రి గంటా శ్రీనివాసరావు

(కాకినాడ సూర్య ప్రతినిధి) : ఇంటర్ ప్రాక్టికల్స్ పరీక్షలను ఎలాంటి లోటు పాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని, మరింత పారదర్శకంగా పరీక్షలను నిర్వహించేందుంకు సీసీటీవీలను ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం ఆయన కాకినాడ జెఎన్ టియూ సమావేశమందిరం నుంచి ఇంటర్ కళాశాల ప్రిన్సిపాళ్లతో వీడియా కాన్ఫరెన్స్ ప్రాక్టికల్ పరీక్ష లపై సమీక్ష నిర్వహించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అవసరమైన ఏర్పాట్లు పూర్తి స్థాయి లో చేయాలని అన్నారు. ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్, ఎన్విరాన్ మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్ష తప్పనిసరిగా పాస్ కావాల్సిందేనని మంత్రి గంటా స్పష్టం చేశారు. ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్ పరీక్ష 27న, అదేవిధంగా ఎన్వి రాన్ మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్ష 29 న జరుగుతుం దన్నారు. పారదర్శకంగా పరీక్షలు నిర్వహించే క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి సెంటర్ లోనూ సీసీ టీవీ కెమరాలు ఏర్పాటు చేశామని, ప్రతి ల్యాబరేటరీలోనూ 2 సిసిటివి కెమరాలు వుంటా యన్నారు. ఫిబ్రవరి 1 నుంచి 21 వరకు ప్రాక్టికల్స్ జరుగుతాయని, ఉదయం 9 నుంచి 12 మధ్యాహ్నం వరకు ఒక సెషన్, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 వరకు మరో సెషన్ లో పరీక్షలు జరుగుతాయని మంత్రి గంటా తెలిపారు. గతంలో మూడు రోజులకు ఒక్కసారి ఇన్విజలేటర్లను మార్చేవారని, కానీ ఇప్పుడు ప్రతి రోజు వారిని మార్చే విధానాన్ని తీసుకొచ్చామని తెలిపారు. విద్యార్థులు నేలపైన కూర్చొని పరీక్షలు రాస్తే సహించేది లేదని, అవసరమైతే నిధులు తీసుకొని పూర్తి స్థాయిలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పిం చాలని మంత్రి గంటా స్పష్టం చేశారు. ప్రాక్టికల్స్ పరీక్షలకు సంబంధించి జరుగుతున్న ఏర్పాట్లను ఈ సందర్భంగా మంత్రి గంటాకు ఆర్.జే.డీలు వివరించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రిన్సిపల్ సెక్రటరీ బి. ఉదయలక్ష్మి, ఆర్జేడీలు, అన్ని ఇంటర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.



30 రోజుల పసికందుకు అరుదైన వైద్యం




విజయవాడ, సూర్య బ్యూరో : మణిపాల్ హాస్పిటల్స్ వారు 30 రోజుల పసి కందు హేమచంద్రకి అరుదైన, అతిక్లిష్టమైన శస్త్ర చిత్స చేయడం ద్వారా నూతన జీవితాన్ని ప్రసాదించారు. ఈ వైద్య ప్రక్రియను న్యూరోసర్జన్ డా॥ రవి కాంత్, బృందం పసి కందు వెన్నుపై గల పుట్టుకతో వచ్చిన పిండ తిత్తిని తీసివేయడానికి విరామం లేకుండా పనిచేసి నూతన శిశువు ప్రాణాలను రక్షించారు. 21 రోజుల పసికందుకి వెన్ను భాగంలో వాపు కలిగి చర్మంపై వున్న రంధ్రం నుండి మెదడులోని నీరు బయటకు కారుతున్న దశలో మణిపాల్ హాస్పిటల్స్ విజయ వాడ తీసుకురావడం జరిగింది. ఎంఆర్ఐలో పాపకు వెన్నులో నీటివుండుతో రెండు వెన్నునాడులు వున్నట్లు తెలిసింది. ఏవిధమైన ఇబ్బందులు భవిష్యత్‌లో రాకుండా అన్ని రకాల జాగ్రత్తలతో నిర్వహించి సక్సెస్ సాధించామన్నారు. యూనిట్‌హెడ్ డా.సుధాకర్ కంటిపూడి మాట్లాడుతూ ఇటువంటి క్లిష్టమైన శస్త్ర కిత్సను ఎంతో నైపుణ్యంతో నిర్వహించిన డాక్టర్లకు ఇది ఎంతో గర్వకారణమైన విషయమని తెలిపారు. పాప ప్రాణాలను కాపాడటం ద్వారా, న్యూరో సర్జరీ డిపార్ట్‌మెంట్ మణిపాల్ హాస్పిటల్స్ విజయవాడ కీర్తికిరీటంలో మరో కలికిత రాయని చేర్చిందని, పాప, పాప తల్లిదండ్రుల ముఖంలో చిరునవ్వులను తిరిగి చూడటం మాకు ఎంతో సంతోషానిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాప తల్లిదండ్రులు, వైద్య బృందం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఫార్మాడీ విద్యార్థులను ప్రభుత్వపరంగా ఆదుకుంటాం



విజయవాడ, సూర్యబ్యూరో : ఫార్మాడీ విద్యార్థులకు ప్రభుత్వ పరంగా ఆదుకుని తగిన న్యాయం అందించేలా కృషి చేస్తామని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం విజయవాడలోని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ నివాసంలో ఫార్మాడీ విద్యార్థుల సంఘంతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో ఫార్మా డీ విద్యార్థుల సంఘం నేతలు, విద్యార్థులు, ఎమ్మెల్యేలు ప్రభాకర్ చౌదరి, జితేందర్ గౌడ్లలతో మంత్రి పలు విషయాలు చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ ఫార్మా డీ కోర్సును విద్యార్థులు ఆరు బ్యాచ్‌ల వరకు కోర్సు పూర్తి చేసి బయటకు వెళ్లడం జరిగిందని, వారికి సరైన ఉద్యోగ అవకాశాలు లేవని వారు తెలియజేశారన్నారు. ఫార్మా డీ విద్యార్థులు ఇప్పట వరకు ఈ కోర్సును రాష్ట్రంలో 59 కాలేజీల ద్వారా 20 వేల మంది పూర్తిచేయడం జరిగిందన్నారు. దేశ వ్యాప్తంగా 220 ఫార్మా డీ కాలేజీలు ఉన్నాయని, 10 సంవత్సరాలుగా ఇవి దేశవ్యాప్తంగా నడుస్తున్నాయన్నారు. మా వృత్తికి తగిన విధంగా గుర్తింపు లేదని వీరు తెలియజేశారన్నారు. కోర్సుకు సంబంధించి నిర్దిష్టమైన ప్రణాళిక లేకుండా మొదలు పెట్టినట్లు తెలుస్తుందని, వైద్య శాఖకు సంబంధంలేని కోర్సుగా ఫార్మా డీ కోర్సు ఉండటంతో పాటు సాంకతిక విద్యా శాఖ పరిధిలో ఫార్మాడీ కోర్సుకి అనుమతులు ఇవ్వటం జరుగుతుందన్నారు. ఫార్మాడీ విద్యార్థుల సమస్య నా దృష్టికి రాగానే దీనిపై చర్యలకు ఉపక్రమించడంతోపాటు విద్యార్థులతో చర్చించి తగిన పరిష్కారం కనుక్కొనేం దుకు కృషి చేయటం జరుగుతుందన్నారు. ఉద్యోగ అవకాశాలు కల్పనకు, వారికి ఏవిధంగా న్యాయం చేయగలమో పరిశీలించటానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలియజేశారు. విద్యార్థులకు ఏ విధంగా న్యాయం చేయాలనే దానిపై ఒకసారి విద్యాశాఖ మంత్రి గంటాశ్రీనివాస్‌తో చర్చిస్తామన్నారు. ఫార్మా డీ విద్యార్థులకు తప్పకుండా తగిన న్యాయం చేస్తామని అదే విధంగా ఫార్మా డీ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులను వైద్యమిత్ర, జన ఔషది కిందకు తీసుకునేందుకు గల అవకాశాలను పరిశీలిస్తామన్నారు. ఫార్మా డీ విద్యార్థులను వైద్యారోగ్య శాఖలో సర్దుబాటు చేసేందుకు గల అవకాశాలను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామన్నారు.

యువత మంచి మార్గంలో నడిస్తేనే సమాజానికి మేలు



చింతలపూడి మేజర్ న్యూస్ : యువత మంచి మార్గంలో నడిస్తేనే సమాజానికి మంచి మేలు జరుగుతుందని చింతలపూడి జూనియర్ సివిల్ జడ్జి జి. రామ కృష్ణ అన్నారు. చింతలపూడి ఎసై కీర్తిశేషులు బి. సైదానాకయక్, అతని భార్య బి. శాంతిల స్మారకార్థం నిర్వహిం చిన టెన్నిస్ బాల్ సూపర్ 8 క్రికెట్ టోర్నమెంట్‌ను చింతలపూడి జూనియర్ సివిల్ జడ్జి జి.రామకృష్ణ ఆదివారం ప్రారంభించారు. జనవరి 21,22,23 తేదీలలో (మూడు రోజుల పాటు) జరిగిన ఈ క్రికెట్ టోర్నీలో 12 జట్టులు పాల్గొనగా ఫైనల్‌కు పోలీస్ ఐకాన్ చింతలపూడి టీమ్ నిలిచింది. క్రికెట్ టోర్నీలో ప్రధమ బహుమతిని దక్కించుకున్న పోలీస్ 11 క్రికెట్ టీమ్‌కు రూ. 10,116/- నగదును బహుకరించారు. ద్వితీయ బహుతుమతి గెలుచుకున్న ఐకాన్ చింతలపూడి టీమ్‌కు క్రికెట్ కపను, రూ. 5,116/- నగదును అందజేశారు. మృతి చెందిన సైదానాయక్ దంపతుల ఆత్మలకు శాంతి కలగాలని రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు. చింతలపూడి సిఐ పెయ్యల రాజేష్ ఆర్థిక సహాయంతో కొనుగోలు చేసిన 35 దుప్పట్లను వృద్ధులకు ఎక్సైజ్ సిఐ బి.సత్యనారాయణ, పోలీస్ ఎసై సిహెచ్.వెంకటేశ్వరరావు, సత్యం మాష్టారు, పల్నాటి గాంధీ, ఎక్సైజ్ ఎసైలు, అక్బర్ అందజేశారు.

సమన్వయంతో పార్టీని బలోపేతం చేయాలి

- 2019 ఎన్నికలే లక్ష్యంగా కృషి చేయాలి
- ప్రభుత్వ పథకాలు ప్రజల చెంతకు చేరాలి
- సమన్వయ కమిటీ సమావేశంలో మంత్రులు శిద్ధా , నక్కా ఆనందరావు, పత్తిపాటి, అయ్యన్న పాత్రుడు

వెలగపూడి, మేజర్‌న్యూస్ : సమన్వయంతో పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రాష్ట్ర మంత్రి శిద్ధా రాఘవరావు అన్నారు. మంగళవారం గుంటూరు జిల్లా పెదనందిపాడులో జరిగిన టిడిపి సమన్వయ కమిటీ సమావేశం, బహిరంగ సభలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువకావాలన్నారు. చంద్రబాబు ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందన్నారు. ఇలాంటి సమయంలో ప్రజల చెంతకు ప్రభుత్వం అన్న రీతిలో సంక్షేమ ఫలాలు వారికందించాలని పిలుపునిచ్చారు. అదే విధంగా ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. 2019 ఎన్ని కలే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు ప్రత్యేక కృషి కనబర్చాలని పిలుపునిచ్చారు. ఆ విధంగా సమన్వయంతో పార్టీని బలోపేతం చేస్తూ మళ్లీ తెలుగు దేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చే విధంగా ప్రత్యేక కృషి కనబర్చాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు శిద్ధాతోపాటు ప్రత్తిపాటి పుల్లారావు, నక్కా ఆనందబాబు, అయ్యన్న పాత్రుడు, ఎమ్మెల్యేలు రావెల్ కిషోర్ బాబు, దూళిపాళ్ల నరేంద్ర, బోండా ఉమామహేశ్వరరావు, జీవి ఆంజనేయులు, తెనాలి శ్రావణ్, జెడ్పీ ఛైర్మన్ జానీమూన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఇళ్ళపట్టాల రిజిస్ట్రేషన్‌కు జీవో జారీ చేయాలి



విజయవాడ, సూర్య బ్యూరో : నగరంలోని ఇళ్ళపట్టాల రిజిస్ట్రేషన్‌కు ప్రభుత్వం వెంటనే జీవో జారీ చేయాలని జనసేన రాష్ట్ర కార్యకర్త పోతిన వెంకట మహేష్ డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలో జరిగిన కార్యక్రమంలో ఇళ్ళపట్టాల రిజిస్ట్రేషన్ కోసం పెద్ద సంఖ్యలో మహిళలు పోతిన మహేష్‌కు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన వారితో మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే నగరంలోని 90 వేల ఇళ్ళపట్టాల రిజిస్ట్రేషన్‌పై ముందడుగువేయాలని అన్నారు. నాలా చట్టం గురించి గవర్నర్‌ను విమర్శిస్తున్న ప్రజా ప్రతినిధులు ఇళ్ళపట్టాలపై ఎందుకు స్పందించడంలేదని విమర్శించారు. పేద సామాన్య వర్గాల వారికి స్వయం ఉపాధి పథకాలకు తగిన అవకాశాలు కల్పించాలన్నారు. ప్రభుత్వం ఉన్నత వర్గాల అభివృద్ధి కాదు, సామాన్య మధ్యతరగతి వర్గాల అభివృద్ధికి కృషి చేయాలని, సీఎం చంద్రబాబు ఉపాధిలేక విలవిలలాడుతున్న సామాన్య వర్గాల కష్టాలపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా ఇళ్ళపట్టాల రిజిస్ట్రేషన్ ఎప్పటికి చేస్తారో ఈ రాష్ట్ర ప్రభుత్వం చెప్పకపోతే ప్రజలతో కలిసి ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బత్తుల వెంకటేష్, ఆర్.రమాదేవి, బొంత సీతమ్మ, తమ్మిన రఘు, ఆదిత్, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు


దుర్గగుడి అసిస్టెంట్ కమిషనర్ పుష్యవర్ధన్‌పై

వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు



విజయవాడ, సూర్య బ్యూరో : దుర్గగుడి అసిస్టెంట్ కమిషనర్ పుష్యవర్ధన్ పై దేవస్థానం స్పాట్ ఫొటోల కాంట్రాక్టరు వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేస్తూ తనను పుష్యవర్ధన్ 5 లక్షలు డిమాండ్ చేశారని పేర్కొన్నారు. ఈ కేసు వివరాలు ఇలా వున్నాయి. మల్లిఖార్జునపేటకు చెందిన వై. వెంకటేశ్వర్లు అనే వ్యక్తి 2016 నుండి 2018 వరకు దుర్గగుడిపై స్పాట్ ఫొటోలు తీయడానికి కాంట్రాక్ట్ తెచ్చుకున్నాడు. కాగా అతని కాంట్రాక్ట్‌ను గతేడాది డిసెంబర్ 18న రద్దు చేశారు. తన కాంట్రాక్ట్ గడువుకు ముందే రద్దు చేయడానికి అసిస్టెంట్ కమీషనర్ పుష్యవర్ధనే కారణమంటూ తనను గతంలో పుష్యవర్ధన్ 5 లక్షలు ఇవ్వాలని లేకుంటే ఇబ్బందులు పెడతామని బెదిరించారు. తాను ఆయన కోరిన నగదు ఇవ్వక పోవడం వల్లే అర్థాంతరంగా తన కాంట్రాక్ట్‌ను రద్దు చేయించారని వై. వెంకటేశ్వర రావు తన ఫిర్యాదులో ఆరోపించారు. తొలుత తాను కోర్టును ఆశ్రయించగా ఈనెల 5న కోర్టు తనకు అనుకూలంగా ఆర్డర్ ఇచ్చిందని కోర్టు ఆదేశాలను సైతం బేఖాతరు చేసి తనకు పవర్ సప్లై కట్ చేశారని అంతేకాకుండా తన లామినేటర్, కెమేరా, బ్యాటరీలు, స్విచ్‌బోర్డులు బలవంతంగా లాక్కుని దేవాదాయ స్టోర్స్‌లో పడేశారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయంపై వన్‌టౌన్ సిఐ డి.విశ్వనాథ్‌ను వివరణ కోరగా ఫిర్యాదు అందినమాట వాస్తవమేనని కేసును పరిశీలిస్తున్నామని తెలిపారు.


27న అనంతకు పవన్‌కల్యాణ్ రాక



అనంతవురం సూర్యప్రతినిధి : జనసేన అధినేత, సినీనటుడు పవన్ కల్యాణ్ మూడు రోజుల పాటు జిల్లాలో పర్యటించనున్నారు. సోమవారం కరీంనగర్ జిల్లాలో పవన్ కల్యాణ్ రాజకీయ యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పర్యటన వివరాలను వెల్లడించారు. ఈనెల 27 నుంచి మూడు రోజుల పాటు జిల్లాలో పర్యటించనున్నారు. తొలిరోజు అనంత నగరంలోని గుత్తి రోడ్డులో జనసేన పార్టీ కార్యాలయం నిర్మాణానికి భూమి పూజ చేస్తారు. ఇప్పటికే రెండు ఎకరాలు లీజుకు తీసుకున్నారు. భూమి పూజ అనంతరం జిల్లాలో పర్యటిస్తారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో యాత్ర ఉంటుంది. ప్రజలు, రైతులు వివిధ వర్గాల సమస్యలను అడిగి తెలుసుకోనున్నారు. జిల్లాలో ఏయే ప్రాంతాల్లో పర్యటిస్తారనేది షెడ్యూల్ ఒకటి, రెండు రోజుల్లో ఖరారు కానుంది. జనసేన పార్టీ శ్రేణులు పవన్ యాత్రఏర్పాట్లపై నిమగ్నమయ్యారు.


అన్నదాతలకు గిట్టుబాటు ధర కల్పించాలి

వైకాపా రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి తిప్పారెడ్డి రామకృష్ణ



గుంటూరు, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో కంది పంట సాగు చేస్తున్న అన్నదాత లకు గిట్టుబాటు ధర కల్పించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి తిప్పారెడ్డి రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. ఏపీలో ఆరు లక్షలకు పైగా కంది పంటను రైతులు సాగుచేస్తున్నారు. పత్తికి బదులు ప్రత్యామ్నాయ పంటల వైపు వెళ్లమని ప్రభుత్వం ప్రోత్సహించింది. తీరా ప్రభుత్వాన్ని నమ్ము కుని కంది పంట సాగుచేస్తే గిట్టుబాటు ధర ప్రభుత్వం ఇవ్వలేక పోయిందని అన్నారు. రైతులను వంచించడానికి ఈ ప్రభుత్వం ప్రతిసారి కుట్రలు చేస్తుంది. కంది పంట చేతికి వచ్చిన తర్వాత అమ్ముకుందామని మార్కెట్‌కు వెళ్లితే అసంతృప్తితో రగిలి పోతున్నారు అన్నదాతలు. మరోవైపు తెలంగాణ లో కంది రైతులకు క్వింటాళ్ల 5500 నుంచి 6 వేల వరకు ఇస్తున్నారు. ఇక్కడ మన ప్రభుత్వం మాత్రం రైతులకు న్యాయం చేయకపోగా పండుగ చేసుకోమని ఉచిత సలహాలు ఇవ్వడం దారుణమని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. రైతు లకు న్యాయం చేస్తున్నట్లు ఈ ప్రభుత్వం బిల్డ్ అప్ ఇవ్వడం తప్ప మరొకటి కనిపించడం లేదు. రైతుల ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయి. ఈ ప్రభుత్వానికి షోకులు తప్ప గ్రౌండ్ లెవెల్‌లో ఎక్కడ సామాన్యవర్గం నుంచి అన్నదాత వరకు ఎవరు సంతోషంగా లేరు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులను ఆదుకునేందుకు కృషి చేయాలని లేకపోతే పోరాటాం చేస్తామని ఆయన హెచ్చరించారు.

25న జరిగే కడప జిల్లా బంద్‌కు సిపిఐ మద్దతు



విజయవాడ, సూర్య బ్యూరో : కడపలో ఉక్కు ఫ్యాక్టరీ సాధనకై ఈ నెల 25న చేపట్టిన కడప జిల్లా బంద్‌కు సిపిఐ పూర్తి మద్దతు నిస్తున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ తెలిపారు. ఈ మేరకు రామకృష్ణ నేడొక ప్రకటన చేశారు. కరువు కోరల్లో చిక్కుకుని ప్రజలు వలస బాటపట్టడంతోపాటు, దిక్కుతోచని స్థితిలో ఆత్మహత్యలకు పాల్పతున్న ఘటనలు రాయలసీమ ప్రాంతంలో నిత్యకృత్యమయ్యాయి. రాయలసీమ ప్రాంతానికి దశాబ్దాల తరబడి పాలకులు ఇచ్చిన హామీలన్నీ నేటి వరకు నీటిమూటలుగానే మిగిలాయి. సీమ ప్రాంతంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకుగాను 2007లో జమ్మల మడుగులో బ్రాహ్మణి ఉక్కు పరిశ్రమ స్థాపనకై శంకుస్థాపన చేయడం జరిగింది. గాలి జనార్ధనరెడ్డి అవినీతిపర్వం కారణంగా ఉక్కు పరిశ్రమ ఏర్పాటు అర్ధాంతరంగా నిలిచిపోయింది. రాష్ట్ర విభజనానంతరం నాటి పార్లమెంట్ సాక్షిగా చేసిన విభజన చట్టాన్ని కేంద్రం తుంగలో తొక్కింది. విభజన హామీలలో భాగంగా కడపలో స్టీల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని చెప్పి మూడున్నరేళ్ళు గడచినప్పటికీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నది. ఎపీకి రావాల్సిన విభజన హామీల అమలుకై కేంద్రాన్ని నిలదీయాల్సిన రాష్ట్ర ముఖ్యమంత్రి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. కడపలో ఉక్కు ఫ్యాక్టరీ సాధన కోసం 25న చేపట్టిన కడప జిల్లా బంద్‌కు భారత కమ్యూనిస్టు పార్టీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి సంపూర్ణ మద్దతు తెలుపుతుంది.



సూర్య



ధీర
VOICE OF WOMEN



ఈ నారీ మణులు నాలుగో సింహాలు

ఇండియన్ పోలీస్ సర్వీస్ (ఐపీఎస్). భారత ప్రభుత్వానికి చెందిన ఈ శాఖలో పనిచేయడమంటే అది మామూలు విషయం కాదు. నిత్యం ఎన్నో సవాళ్లను అధిగమించాల్సి వస్తుంది. ఛోటా మోటా లీడర్లు మొదలుకొని బడా నాయకులు, రౌడీల వరకు చాలా మంది నుంచి పైరవీలు, బెదిరింపులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇక అందులోనూ మహిళలకు నిజంగా ఈ ఉద్యోగం చాలా టఫ్ జాబ్ అని చెప్పవచ్చు. అయినప్పటికీ పలువురు మహిళలు నీతి, నిజాయితీలతో పనిచేసి గొప్ప ఐపీఎస్ ఆఫీసర్లుగా పేరు తెచ్చుకున్నారు.

సౌమ్యా సాంబశివన్

మొట్టమొదటి సిమ్లా మహిళా ఐపీఎస్ ఆఫీసర్ సౌమ్యా సాంబశివన్. 2009 బ్యాచ్‌కు చెందిన ఈమె. హిమాచల్ ప్రదేశ్ సిర్‌మోర్ ఎస్పీగా పనిచేశారు. నేరస్తుల పాలిట సింహ స్వప్నంగా పేరుగాంచారు. లైంగికదాడికి పాల్పడిన కేసులో ఆర్మీకల్నల్‌ను అరెస్టు చేయటం ఓసంచలనం సృష్టించింది. అలాగే మందుల మాఫియాపై విచారణ ప్రారంభించి రాజకీయవర్గాలలోనూ ఆందోళన కలిగించింది. ఓ బాలిక హత్య కేసును వేగవంతంగా పరిష్కరించి, నిందితులను కట కటాల వెనుకకు పంపడంలో కీలక పాత్రపోషించడంతో ఆమె పేరు రాష్ట్రపతి పోలీసు పతకం కోసం నామినేట్ చేయబడింది. మహిళలపై అత్యాచారాలు పెరుగుతున్న క్రమంలో వారి ఆత్మరక్షణకోసం ప్రత్యేక శిక్షణ ఇవ్వటంతో పాటు పెప్పర్ స్ప్రేతో తమను తాముఎలా రక్షించు కోవచ్చో తయారీ విధానాన్ని నేర్పించారు. మిరియాలు స్ప్రే అర్ధ గంటకు సమర్ధవంతంగా పని చేస్తుంది, ఈ సమయంలో వారి కళ్ళు తెరవటానికి అసాధ్యం. దీంతో మహి ళలు వేధింపుల నుంచి తప్పించుకోవటమే కాదు. ప్రక్కనున్నవారి సహకారం కూడా తీసుకునే అవకాశముందని ప్రయోగాత్మకంగా చూపారామె.

సోనియా నారంగ్

2002 బ్యాచ్ ఐపీఎస్ ఆఫీసర్ ఈమె. చండీగడ్‌లో వుట్టి పెరిగిన ఆమె పంజాబ్ యూనివర్శిటీ నుం చి పట్టా వుచ్చుకున్న బంగారు పతకం అందుకున్నారు. తను పోలీసు అధికారిణి కావటానికి జీవితంలో చాలామంది ప్రేరణగా నిలచారని చెప్పుకుంటారామె. ఆమె భర్త బీహార్‌లో మోతిహారి జిల్లా ఎస్పిగా పని చేస్తు న్నారు. వీరికి కుమారుడు. సెలవు రోజులలో తన భర్త దగ్గరకు వెళ్లి తన కుటుంబ బాధ్యతలూ నెరవేరుస్తారామె. సమాజంలో లా అండ్ ఆర్డర్ నిర్వహణ 24 గంటలూ అమలులోఉండాలని, ఈ వృత్తిలో చేరడానికి ముందు 247 విధి నిర్వహణకు , వివిధ సవాళ్ల పై స్పందించేందుకు సిద్ధమయ్యే వచ్చానని ఆ దిశగానే తను ప్రయత్నిస్తున్నట్లు చెప్పారామె.

ఈమె 2006లో దవాంగెరేలో పోలీస్ సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న సమయంలో బిజెపి కాంగ్రెస్ కార్యకర్తలు నిరసనలతో జరిగిన అల్లర్లని ప్రోత్సహిస్తున్న ఓ కర్ణాటక ఎమ్మెల్యేను చెంప దెబ్బ కొట్టి వార్తల్లో నిలిచారు. సమస్యల పరిష్కారంలో అగ్రగామిగా పేరొందిన ఆమె తన ముందుకు వచ్చే సమస్యకు ఎలాంటి వారు ఎదురైనా సరే ధైర్యంగా ముందుకు వెళ్లడమే ఈమె పని. ఈ ఘటన తదుపరి ఆమె బెల్గాంకు బదిలీ జరిగింది. అప్పటికే బెల్గాం కన్నడ-మరాఠీ ఘర్షణల మధ్య పరిస్థితి చాలా వేడిగా ఉంది. ఈ క్లిష్ట పరిస్థితిని పరిశీలించి జిల్లా అంతటా సెక్షన్ 144 విధించడం వివాదాస్పదమైనప్పటికి శాంతి ప్రక్రియలు చేపట్టి విజయం సాధించారామె. బెంగళూరు డిఐజిగా ఉన్న సోనియా నారంగ్ ఇటీవల అనేక ముఖ్యమైన కేసులను నిర్వహించే ప్రముఖ పరిశోదనా సంస్థ. క్రిమినల్ ఇన్వెస్టిగేషన్ డిపార్టుమెంటు (సిఐడి)కి డిప్యూటీ ఇనస్పెక్టర్ జనరల్ ఆఫ్ డిప్యూటీ (డిఐజి) కు పదోన్నతిపై బదిలీ అయ్యారు.



కిరణ్ బేడీ

ఈమె గురించి పెద్దగా చెప్పాల్సిన పనిలేదు. భారత దేశవు తొలి మహిళా ఐపీఎస్ అధికారిణిగా చాలా మందికి తెలుసు. ఉక్కు మహిళగా అందరిచేత ప్రశంసలు అందుకున్న వ్యక్తి. పోలీసు శాఖలో ఆమె సాధించిన విజయాలకు ప్రతిరూపంగా ఎన్నో అవార్డులు, రివార్డులు వరించాయి. తన కెరీర్‌లోని ఒడిదుడుకులను అవలీలగా ఎదుర్కొన్న ఈమె. సమాజ శ్రేయస్సుకు చేసిన కృషికి, అత్యున్నత సేవలకుగానూ దేశంలోనేగాక అంతర్జాతీయంగా కూడా ఎన్నో కీర్తి ప్రతిష్టలను గడించారు. ప్రపంచంలో అన్నింటికే మనకు ముఖ్యమైనది. మనల్ని మనం నిరూపించుకోవడమే..! అంటూ తన వ్యక్తిత్వానికి అద్దంపట్టేలా ఆమె చెప్పిన మాటలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమే.కిరణ్ బేడీ జీవిత విశేషాల్లోకి అలా తొంగిచూస్తే... పంజాబ్ రాష్ట్రంలోని అమృత్‌సర్ జూన్ 9, 1949వ సంవత్సరంలో జన్మించారు. నలుగురు అమ్మాయిలలో రెండవ కూతురైన కిరణ్‌బేడీ డిగ్రీ దాకా అమృత్‌సర్‌లోనే చదువుకున్నారు. 1968-70లో రాజనీతి శాస్త్రంలో పంజాబ్ విశ్వవిద్యాలయం, చండీగర్ నుంచి ఎం.ఏ. పట్టా పొందారు.1972లో ఐపీఎస్ ఆఫీసర్ అయిన మొదటి మహిళగా గుర్తింపు పొందింది. అనంతరం పోలీస్ ఆఫీసర్‌గా ఎన్నో డిపార్టుమెంట్లలో సేవలు అందించింది. 1982లో ఈమె ఢిల్లీ ట్రాఫిక్ పోలీస్ కమీషనర్‌గా ఉన్నప్పుడు రోడ్లపై ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించే కార్లను క్రేన్లతో పాద్రదోలి క్రేన్ బేడీగా కూడా ఈమె ప్రసిద్ధి చెందారు. తీహార్ జైలులో పలు సంస్కరణలు ప్రవేశపెట్టి అందరి మన్నలను పొందారు. రూల్స్ అతిక్రమించిన ఎంపీలు, ఎమ్మెల్యేల వంటి బడా లీడర్ల కార్లను ట్రక్‌లో వేసుకుని తీసు కెళ్లింది. దీంతో అప్పట్లో ఆమె పేరు దేశంలో మారు మోగింది.ఓషో ధ్యాన పద్ధతులను తీహార్ వంటి జైల్లోని నేరస్తులపై అవలంభింపజేసి, పరివర్తనా దిశగా అడుగులు వేయించిన ఘనత కిరణ్ బేడీకి దక్కుతుంది. ఐఏఎస్ కావాలనున్న ఈమె, ఐపీఎస్‌కు ఎంపికై భారత పోలీసు వ్యవస్థకు తన చిరస్మరణీయమైన సేవలను అందించారు.



రువేదా సలామ్

2013 బ్యాచ్ ఐపీఎస్ ఆఫీసర్ ఈమె. జమ్మూ కాశ్మీర్ వాసి. ఐపీఎస్ కాకముందు ఈమె ఓ డాక్టర్. కాశ్మీర్ నుంచి తొలిసారిగా ఐపీఎస్‌కు సెలెక్ట్ అయిన మహిళా ఆఫీ సర్‌గా ఈమె పేరు గాంచారు. ప్రస్తుతం ఈమె చెన్నై ఏసీపీగా బాధ్యతలు నిర్వహిస్తోం ది. కశ్మీర్ అనగానే.. ఏదో ఒక గొడవ, దాడులంటూ న్యూస్‌పేపర్లలో చదువుతాం. టీవీల్లో చూస్తాం. ఆ పేరు వినగానే టెర్రరిజమే గుర్తొస్తుంది. కానీ ఈసారి ఆ రాష్ట్రాన్ని ఆ వార్తల నుంచి దూరం పెట్టేలా సరికొత్త న్యూస్ వచ్చింది. డాక్టర్ రువేదా సలామ్ .

కుప్‌వారా జిల్లాలోని ఫార్కిన్ అనే చిన్న గ్రామంలో వుట్టింది. ముస్లీం అమ్మాయిలను బయటకు పంపడమే గగనం. అలాంటిది రువేదా మొదట డాక్టర్ పట్టా వుచ్చుకుంది. ఆ తర్వాత తండ్రి కోరిక మేరకు 2013లో యూపీఎస్‌సీ పరీక్ష రాసింది. హైదరా బాద్‌లో శిక్షణ పూర్తి చేసుకుని, చెన్నైలో అసిస్టెంట్ కమిషనర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టింది. కానీ ఎందుకో సంతృప్తి అనిపించక మళ్లీ ఈ సంవత్సరం యూపీఎస్‌సీ పరీక్ష రాసింది. మునుపటికంటే మంచి స్కోర్ లభించింది. అమ్మాయిలంటే ఫిజికల్ ఫిటెనెస్, కాస్త హ్యూమానిటీ కలిగి ఉండాలి. మా ప్రాంతం నుంచి మరికొందరు అమ్మాయిలు ఐఏఎస్, ఐపీఎస్‌లు రావలన్నదే నా కోరిక అంటోంది రువేదా!




సంయుక్త పరాశర్

2006 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన సంయుక్త పరాశర్ ప్రస్తుతం సోనిత్‌వూర్ పోలీస్ ఎస్పీగా విధులు. ఈమె 1979 అక్టోబర్ 3న జన్మించింది. కాగా అస్సాంకు చెందిన తొలి ఐపీఎస్ ఆఫీసర్‌గా ఈమె గుర్తింపు పొందింది. న్యూఢిల్లీలో ఇంద్రప్రస్థ కాలే జ్ ఫర్ విమెన్ నుండి రాజకీయ శాస్త్రంలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి, తరువాత జవహర్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం ఆమె మాస్టర్స్, ఎం.ఫిల్ చేసారు. ఆపై ఇంటర్నేషనల్ రిలేషన్‌సలో పిహెచ్‌డి చేసి డాక్టరేట్ అందుకున్నారు. ప్రతిష్టాత్మక యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యుపిఎస్సి), పౌర సేవల పరీక్షల్లో పరాశర్ 85వ స్థానంలో నిలిచి, పోలీస్ సర్వీసును ఎంచుకున్నారు. 2008లో మాగమ్ అసిస్టెంట్ కమాండెంట్‌గా నియమితుడయ్యారు. అప్పటికి. బోడో మరియు అక్రమ బంగ్లాదేశ్ వలస మధ్య జాతి ఘర్షణలు తీవ్రస్థాయిలో జరుగుతున్నాయి. వీటిని నియంత్రించడానికి రోజుల తరుబడి ఉడాల్గురిలో ఉండి పనిచేసారు. బోడో తీవ్ర వాదులకు వ్యతిరేకంగా పోరాడిన వీర వనిత గా పేరు తెచ్చుకున్నామె. కేవలం 15 నెలల్లోనే 64 మంది తీవ్ర వాదులను ఈమె మట్టుబెట్టి, వారి వెన్నులో వణుకు వుట్టించారు. ఐఎఎస్ అధికారి వురు గుప్తాను వివాహం చేసుకున్నారు. ప్రస్తుతం గుప్తా అస్సాంలోని చిరంగ్ జిల్లా డిప్యూటీ కమీషనర్ గా పనిచేస్తున్నారాయన.

మీరా బోర్వంకర్

పంజాబ్ రాష్ట్రంలోని ఫజికా ప్రాంతానికి చెందిన మీరా బోర్వంకర్ జలంధంలో గ్రాడ్యుయేషన్ విద్యను పూర్తి చేసుకుంది. పెళ్లి చేసుకుని ఇల్లాలుగా స్థిర పడాలనుకున్న ఆమె కిరణ్‌బేడీ స్ఫూర్తితో పోలీసు అధికారిగా ఎదిగిన మహారాష్ట్రకు చెందిన తొలి మహిళా ఐపీఎస్ ఆఫీసర్‌గా ఈమె రికార్డు సృష్టించింది. దేశ వ్యప్తంగా సంచలనంగా నిలచిన జల్గావ్ సెక్స్ స్కాండల్, అబు సలెం కేసు, ఇక్బాల్ మిర్చి కేసులను ఈమె చేదించారు. 30 ఏళ్ల పోలీసు జీవితంలో ఉన్నత శిఖరాలధిరోహించిన ఆమె జైళ్ల డిఐజిగా పదవీ విరమణ చేసారు. ముంబై పేలుళ్ల నిందితుడు కసబ్‌ని, మెమన్‌ల ఉరికి ఆమె ప్రత్యక్ష సాక్షి. విధి నిర్వహణలో అంకిత భావంతో వ్యవహరించిన ఆమె 1997లో ప్రెసిడెంట్ మెడల్‌ను అందుకుంది. 1981 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ ఆఫీసర్ ఈమె. మర్దానీ అనే హిందీ సినిమాను ఈమె జీవిత కథ ఆధారంగా తీశారు. విధి నిర్వహణలో తను ఎదుర్కొన్న సవాళ్లను వివరిస్తూ ఆమె లీఫస అండ్ లైఫ్ అనే వుస్తకాన్ని రాసారు.





మెరిన్ జోసెఫ్

2012లో యూపీఎస్‌సీ పరీక్ష పాసైన మెరిన్ జోసెఫ్ కేరళ క్యాడర్‌కు చెందిన యంగ్ ఆఫీసర్‌గా గుర్తింవు తెచ్చుకుంది. ఆమె తన 25వ ఏట మొదటి అటెంప్ట్ లోనే సివిల్స్ పరీక్ష పాసవడం గమనార్హం. కేరళ ఆర్మ్‌డ్ పోలీస్ విభాగానికి ఆమె తొలి మహిళా కమాండెంట్ ఆమె. కేరళకు చెందిన మెరిన్ జోసెఫ్ ఒకరు. కేరళ ఐపీఎస్ క్యాడర్‌కు చెందిన మెరిన్. అత్యంత చిన్న వయసులో ఆ హోదాను దక్కించుకున్న వ్యక్తిగా, ప్రతిభావంతురాలైనా అధికారిణిగా పేరు పొందారు.

ఆరో తరగతి చదువుతుండగానే ఆమె సివిల్ ఫోర్సెస్‌లో చేరాలని నిర్ణయించుకున్న ఆమె ఢిల్లీలో ఉన్నత విద్యను అభ్యసించారు. ఎంఏ హిస్టరీలో పోస్ట్‌గ్రాడ్యుయేషన్ పట్టా పొందారు. కఠోర సాధనచేసి 2012లో ఐపీఎస్ పాసయ్యారు. తొలి ప్రయత్నంలోనే అనుకున్నది సాధించారు.ఆతర్వాత ఆమె వెనుదిరిగి చూసుకోలేదు. విధి నిర్వహణలో కఠినంగా ఉంటూ యంగ్ అండ్ డైనమిక్‌గా పేరుపొందారు. ఆమె చురుకైనదే కాదు, అందమైన రూపం కలిగిన వ్యక్తి కూడా. అందుకే ఆమెపై 2016లో పబ్లిష్ అయిన లిస్ట్ ఆఫ్ బ్యూటీఫుల్ ఆఫీసర్ అనే ఆర్టికల్‌లో ఆమె ప్రస్తావన కూడా వచ్చింది. . అసిస్టెంట్ కమిషనర్ గా పని చేస్తున్న మెరిన్ జోసెఫ్ ...దక్షిణాది నటుడు నివిన్ పాలీతో కలిసి దిగిన ఫోటోను ఫేస్బుక్‌లో పోస్టు చేయటం వివాదమైంది కూడా.







అపరాజిత రాయ్

సిక్కిం నుంచి వచ్చిన తొలి గోర్ఖా ఐపీఎస్ ఆఫీసర్‌గా ఈమె పేరు గాంచింది. ప్రస్తుతం ఈమె వెస్ట్ బెంగాల్ హుగ్లిలో బాధ్యతలు నిర్వర్తిస్తోంది. 2012 బ్యాచ్ ఐపీఎస్ ఆఫీసర్ ఈమె. హోలీక్రాస్ మాంటీస్సోరీ.. సెయింట్ థామస్ ఇనిస్టిట్యూట్‌లో స్కూలింగ్ చేసింది. చిన్నప్పట్నుంచే చదువులో ఫస్ట్. పదో తరగతి పరీక్షల్లో 95శాతం మార్కులతో సిక్కిం స్టేట్‌టాపర్‌గా నిలిచింది. అప్పుడే ఆల్‌రౌండ్ ప్రతిభకు రత్న అవార్డు పొందింది. ఎల్‌ఎల్‌బీ చదువుతున్నప్పుడు జాతీయ యూనివర్సిటీ ఆఫ్ జ్యుడీషియల్ సైన్సెస్‌లో గోల్డ్‌మెడల్ సంపాదించింది.ఎన్ని సమస్యలు వచ్చినా.. ఎన్ని అడ్డంకులు ఎదురైనా కష్టపడి చదువుకుని పబ్లిక్ సర్వెంట్ కావాలనుకుంది. తాను పడిన కష్టాలు మరో మహిళ పడకూడదని కంకణం కట్టుకుంది. ప్రభుత్వ కార్యాలయాల్లో వ్యవస్థను మార్చాలనే తపనతోనే ఆమె ఐపీఎస్ కావాలనుకుంది. సిక్కిం రాష్ట్రం నుంచి మొదటిసారి ఐపీఎస్ అధికారిగా నియమితురాలైంది. 2011లో యూపీఎస్‌సీ పరీక్ష రాసింది. ర్యాంక్ రాకపో యినా పట్టుదలతో మళ్లీ 2012లో ప్రయత్నించింది. చక్కని ప్రణాళికాబద్ధమైన ప్రిపరేషన్‌తో ఈసారి ఆమెకు 358 ర్యాంక్ వచ్చింది. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ ట్రోఫీ అందుకుంది. 55వ సీనియర్ కోర్స్ ఆఫీసర్స్ ట్రోఫీని కూడా అందుకుంది. ఆమె పోరాట పటిమకు ఉమేష్ చంద్ర అవార్డును పొందింది.

సిక్కిం రాష్ట్రం నుంచి తనలాంటి అధికారులను తయారు చేయాలనే తపనతో వారికి సహకరిస్తోంది. ఒకవైపు ఐపీఎస్ ఆఫీసర్‌గా పనిచేస్తూనే.. మరోవైపు లా ప్రాక్టీస్ చేస్తోంది. ప్రభుత్వ ఉద్యోగం సంపాదిస్తే చాలు అని వ్యక్తిగతంగా ఆలోచిస్తుంటారు.. కానీ ఆ ధోరణి సరైంది కాదు. ప్రభుత్వ ఉద్యోగం అంటే ప్రజలకు సేవ చేయడమే అని మరచిపోకూడదు అని చెప్తోంది అపరాజిత.ఐపీఎస్ ఆఫీసర్‌గా ఈమె Trophy for the best Lady Outdoor Probationer, Umesh Chandra Trophy for Field Combat, Senior Course Officers Trophy వంటి పలు అవార్డులను అందుకుంది.

సంగీత కాలియా

ఈమెది హర్యానాలోని ఫతేహాబాద్ జిల్లాకు చెందిన సంగీత కాలియా. 2009 బ్యాచ్ ఐపీఎస్ ఆఫీసర్. 90 వ దశకంలో ప్రముఖ టివి సీరియల్ ఉడాన్‌లో పోలీసు అధికారి పాత్రను పోషించిన కవితచౌదరి లాగా నటించిఽ పోలీసు అధికారి గా మారాలని చిన్ననాటి నుంచి కలగంది. తండ్రి ధరం పాల్ పోలీస్‌శాఖలో పనిచేస్తుండటంతో ఆకాంక్ష మరీ పెరిగింది. భివానీ నుండి తన విద్యాభాసం కాగానే గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి, తరువాత ఆమె ఆర్ధికశాస్త్రంలో పరిణితి కోసం సిఏ చేయాలనుకున్నా, కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో సివిల్ పరీక్షలకు 2005లో హాజరైనా ఆమె అర్హత సాధించలేకపోయింది. ఆమె రెండో ప్రయత్నంలో, ఆమె రైల్వే సర్వీసులకు అర్హత సాధించింది, కానీ ఆమె పోలీసు శాఖపైనే మక్కువ చూపి, రైల్వే ఉద్యోగంలో చేరడానికి నిరాకరించింది. 2009లో ఆమె మూడవ ప్రయత్నంలో విజయం సాధించి, 2015లో ఫతేహాబాద్‌లో ఎస్పీగా విధులు నిర్వహిస్తున్నప్పుడు అక్కడి ఆరోగ్య శాఖ మంత్రి అనిల్ విజ్‌తో గొడవపడింది. మీటింగ్‌లో రభస చేస్తున్నందుకు అక్కడి నుంచి వెళ్లిపోవాలని ఆమె కోరింది. అయినా అతను స్పందించలేదు. పైగా అలా కోరినందుకు గాను ఆమెను తరువాత వేరే ప్రాంతానికి బదిలీ చేశారు.

నా పేరు సూర్య.. నా దిల్లు ఇండియా





సినిమాని అమితంగా ప్రేమించే వ్యక్తి లగడపాటి శ్రీధర్. డబ్బు సంపాదించడం కోసం కాకుండా పేరు సంపాదించుకోవడం కోసం సినిమాలు తీసే లగడపాటి శ్రీధర్ తాజాగా నిర్మిస్తున్న చిత్రం 'నా పేరు సూర్య.. నా ఇల్లు ఇండియా'. అల్లు అర్జున్ టైటిల్ రోల్ ప్లే చేస్తున్న ఈ చిత్రం ద్వారా ప్రముఖ రచయిత వక్కంతం వంశీ వంశీ దర్శకుడిగా పరిచయమవుతున్నారు. అను ఇమ్మాన్యుయేల్ అల్లు అర్జున్ సరసన నటిస్తున్న ఈ చిత్రానికి బాలీవుడ్ సంగీత దర్శకద్వయం విశాల్-శేఖర్ స్వర సారథ్యం వహిస్తున్నారు.

దేశభక్తి నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రంలోని ఓ గీతాన్ని రిపబ్లిక్ దినోత్సవంగా సందర్భంగా జనవరి 26న విడుదల చేస్తున్నారు. ఈ విషయం తెలిపేందుకు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చిత్ర నిర్మాత లగడపాటి శ్రీధర్, గీత రచయిత రామజోగయ్య శాస్త్రి, బన్నీ వాస్ పాల్గొన్నారు.

ఈ చిత్ర కథ వక్కంతం వంశీ చెప్పినప్పుడు తన రోమాలు నిక్కబొడిచాయని.. అందువల్లే 'ఇల్లు ఇండియా, దిల్లు ఇండియా, తల్లి ఇండియా' అనే ఓ అద్భుతమైన గీతాన్ని రాయగలిగానని జోగయ్య అన్నారు.

నిర్మాత లగడపాటి శ్రీధర్ మాట్లాడుతూ.. 'అల్లు అర్జున్ కోసం మాత్రమే బాలీవుడ్‌లో అగ్ర సంగీత దర్శకులైన విశాల్ శేఖర్ 'నా పేరు సూర్య' చిత్రానికి సంగీతం సమకూర్చేందుకు ముందుకు వచ్చారు. అల్లు అర్జున్ డాన్సులకు ఫ్యాన్స్ అయిన విశాల్-శేఖర్ ఈ చిత్రానికి అద్భుతమైన ట్యూన్స్ చేస్తున్నారు. ఇప్పటికే నాలుగు పాటలు రికార్డ్ చేశాం. రామజోగయ్య రాసిన 'ఇల్లు ఇండియా.. దిల్లు ఇండియా' పాట వింటుంటే నా రోమాలు నిక్కబొడిచాయి. ఇక విజువల్స్‌తో పాటు చూస్తే ఆడియన్స్ ఎవరూ సీట్స్‌లో కూర్చోరు. ఈ చిత్రం మొదలైన రోజే ఏప్రిల్ 27న వస్తున్నామని చెప్పాము. కాబట్టి ఇప్పటికీ మేము అదే మాట మీద వున్నాం. సినిమా కూడా దాదావుగా పూర్తయ్యింది' అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మాతల్లో ఒకరైన బన్నీ వాస్ కూడా పాల్గొన్నారు!

26, 27 కూడా లైన్‌లో పెట్టినట్లే!



జయం, వర్షం వంటి చిత్రాలతో విలన్‌గా మెప్పించి యజ్ఞం, లక్ష్యం, శౌర్యం, లౌక్యం వంటి సినిమాలతో యాక్షన్ హీరో ఇమేజ్ సంపాదించుకున్న గోపీచంద్ ప్రస్తుతం తన 25వ సినిమా చక్రి అనే నూతన దర్శకుడితో చేస్తున్న విషయం తెలిసిందే. గోపిసుందర్ సంగీతం అందిస్తోన్న ఈ సినిమాలో మెహరిన్ హీరోయిన్ గా నటిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతోంది.

ఈ సినిమా తరువాత గోపీచంద్ వీరు పోట్ల దర్శకత్వంలో ఒక సినిమా చెయ్యడానికి అంగీకరించారని సమాచారం. బివీఎస్ఎన్ ప్రసాద్ ఈ సినిమాను నిర్మించబోతున్నారు. ఈ మూవీతో పాటు తమిళ్ డైరెక్టర్ తిరు దర్శకత్వంలోనూ గోపి ఒక సినిమా చెయ్యనున్నారు. తాజాగా ఒక్క క్షణం నిర్మించిన చక్రి చిగురుపాటి ఈ సినిమాను నిర్మించబోతున్నాడు. త్వరలో ఈ సినిమాను అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది.

శేష్-శివానీలతో 2 స్టేట్స్





లక్ష్య ప్రొడక్షన్స్ బ్యానర్‌పై అడివి శేష్ హీరోగా ఓ కొత్త చిత్రం షూటింగ్ ఫిబ్రవరిలో ప్రారంభం కానుంది. వెంకట్ రెడ్డి దర్శకత్వంలో ఎం.ఎల్.వి. సత్యనారాయణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. హిందీలో ఘన విజయం సాధించిన '2 స్టేట్స్' చిత్రానికి తెలుగు రీమేక్ ఇది. రాజశేఖర్, జీవిత తనయ శివాని ఈ చిత్రం ద్వారా హీరోయిన్‌గా పరిచయం అవుతున్నారు. శివాని తొలి చిత్రం కోసం ఎన్నో కథలు విన్నప్పటికీ నటనకు ఎంతో ఆస్కారం ఉన్న ఈ కథను ఎంచుకోవడం విశేషం. బ్యూటీఫుల్ లవ్ అండ్ రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా తెరకెక్కనుంది. దర్శకుడు వెంకట్ రెడ్డి వి.వి. వినాయక్‌తో అసోసియేట్‌గా చాలా చిత్రాలకు పనిచేసారు. ఈ చిత్రానికి సంగీతం: అనూప్ రూబెన్స్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎం.ఎస్.కుమార్,


నా మనసుకు ఎంతో నచ్చింది..

అమైరా దస్తూర్



రాజ్ తరుణ్‌తో 'రాజుగాడు' సినిమా చేస్తున్న అమైరా దస్తూర్ సందీప్ కిషన్‌తో 'మనసుకు నచ్చింది' సినిమా కూడా చేస్తోంది. వీటిలో 'మనసుకు నచ్చింది' ముందుగా విడుదల కానుంది. మహేష్ బాబు సోదరి మంజుల ఘట్టమనేని ఈ చిత్రం ద్వారా దర్శకురాలిగా పరిచయమవుతుండడం విశేషం. అమైరా నటిస్తున్న మరో చిత్రం 'రాజుగాడు' ద్వారా కూడా సంజనారెడ్డి అనే దర్శకురాలు పరిచయమవుతుండడం విశేషం. జెమిని కిరణ్‌తో కలిసి 'మనసుకు నచ్చింది' చిత్రాన్ని మంజుల నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో తాను పోషిస్తున్న పాత్ర తన మనసుకు ఎంతగానో నచ్చిందని అమైరా చెబుతోంది. మంజుల ఘట్టమనేని ప్రతి సన్నివేశాన్ని ఎంతో అందంగా తీర్చిదిద్దారని దస్తూర్ తెలిపింది. సందీప్ కిషన్‌తో నటించడం తనకు చాలా సంతోషాన్నిచ్చిందని, ఈ సినిమా నుంచి తాను చాలా నేర్చుకున్నానని అమైరా అంది. తెలుగులో తను నటిస్తున్న రెండు చిత్రాలకు దర్శకులు మహిళలు కావడం, ముఖ్యంగా వారివి పరిచయ చిత్రాలు కావడం తనకు సంతోషాన్నిస్తోందని, ఓ మహిళగా తనకు ఎంతో గర్వంగా కూడా ఉందని అమైరా అంది.

పవన్ పునరాలోచన చేయాల్సిందే



అజ్ఞాతవాసి అసాధారణ విజయం సాధించి ఉన్నా సరే.. పవన్ ఇకపై సినిమాలు చేయనంటే అభిమానులు హర్ట్ అయ్యుండేవారు. కానీ ఇప్పుడు.. ఆ సినిమా మిగిల్చిన నిరాశను పారద్రోలకుండా.. ఇదే నా చివరి సినిమా అని పవన్ కళ్యాణ్ ప్రకటించడాన్ని ఫ్యాన్స్ ఎంతమాత్ర జీర్ణించుకోలేకపోవడం ఖాయం.

తమ అభిమాన కథానాయకుడు, ఆరాధ్య దైవం అయిన పవన్ కళ్యాణ్ ఒక ఫ్లాప్ సినిమాతో సినిమాలకు స్వస్తి చెబుతాననడాన్ని ఎవరూ హర్షించరు. ఇప్పుడు పవన్‌కున్న అభిమానులంతా.. సినిమాల ద్వారా అయినవాళ్లే.

కాబట్టి.. తన అభిమానులంతా గర్వపడేలా, తన విమర్శకులంతా కుళ్లకునేలా పవన్ ఒక ప్రతిష్టాత్మక సినిమా చేయాల్సిందే అంటూ అభిమానులు రోడ్డెక్కడం ఖాయం.

తమిళ దర్శకుడు ఆర్.టి.నేసన్‌తో సంతోష్ శ్రీనివాస్ దర్శకత్వంలోనూ పవన్ కళ్యాణ్ సినిమాలు చేసేందుకు అంగీకరించారని వార్తలొచ్చాయి. అయితే తన రాజకీయ యాత్రలో భాగంగా ఇకపై తాను సినిమాలు చేయనని, పార్టీ నిర్మాణంపై దృష్టి సారిస్తానని పవన్ చేసిన ప్రకటనను అభిమానులు స్వాగతించలేకపోతున్నారు!!

కాజల్ దిల్ మాంగే మోర్!



కాజల్ తెలుగులో నటిస్తున్న 'ఎం.ఎల్.ఏ' షూటింగ్ దాదావు పూర్తి కావచ్చింది. ఈ అమ్మడు తమిళ్‌లో నటిస్తున్న 'పారిస్' (హిందీ క్వీన్‌కి తమిళ రీమేక్) శరవేగంగా షూటింగ్ జరువుకుంటోంది. కాజల్‌ని హీరోయిన్‌గా తీసుకోవాలని ఇటు తెలుగులో, అటు తమిళంలో చాలామంది ఆసక్తి చూవుతున్నారు. అయితే కాజల్ కోరికలు విని వారంతా కళ్ళు తేలేస్తున్నారని సమాచారం. తెలుగులో వెంకటేష్-తేజ కాంబినేషన్‌లో రూపొందనున్న చిత్రంలో హీరోయిన్‌గా కాజల్ పేరు వినిపించింది. అలాగే శర్వానంద్ సినిమాలో కూడా. కానీ ఇప్పుడు ఈ రెండు సినిమాల్లోనూ కాజల్‌ను క్యాస్ట్ చేస్తారా లేదా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఎందుకంటే ఈ చిత్రాల కోసం కాజల్ అడుగుతున్న రెమ్యూనరేషన్ చూసి నిర్మాతలు కళ్ళు తేలేస్తుండడమే ఇందుకు కారణం. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలన్న కాజల్ ఆలోచన మంచిదే కానీ.. మరీ ఇలా ఎక్కువ డిమాండ్ చేస్తే ఉన్న దీపం కాస్తా టపీమని ఆరిపోవడం ఖాయమని పలువురు హెచ్చరిస్తున్నారు.

ప్రతిధ్వనిస్తున్న జైసింహానాదం



నందమూరి బాలకృష్ణ, నయతార, హరిప్రియ, నటాషా దోషి నటించిన చిత్రం 'జై సింహా'. కె.ఎస్.రవికుమార్ దర్శకత్వం. సి.కల్యాణ్ నిర్మాత. జనవరి 12న విడుదలైన ఈ సినిమా ఘన విజయం సాధిస్తోంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సక్సెస్‌మీట్‌లో డిస్ట్రిబ్యూటర్స్ పార్థసారథి రెడ్డి, శివారెడ్డి, ఫణి, శక్తిపిక్చర్స్ రమేశ్, విజయ్, మహేశ్, కృష్ణ తదితరులు పాల్గొని సినిమా సక్సెస్ పట్ల తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ - 'మన సి.కల్యాణ్, సివి.రావు గారు నిర్మించిన జైసింహా సినిమా 50 కోట్ల క్లబ్‌లో చేరింది. నేను మద్రాసులో ఉన్నప్పుడు.. సినిమా కొన్నవాళ్ల మధ్య ఫంక్షన్స్ ఎక్కువగా జరిగేవి. అలాంటి సిచ్యువేషన్ ఈరోజు కనపడుతుంది. ఈవాళ నిర్మాతల పరిస్థితి మనకు తెలుసు. కానీ నేను భిన్నంగా నా సినిమాలకు నిర్మాతలకు ఎక్కువ ప్రాధాన్యమిస్తాను. గతంలో నేను కల్యాణ్‌గారితో కలిసి పరమవీరచక్ర సినిమా చేశాను. ఆ సినిమాకు నేషనల్ ఇంటిగ్రిటీ అవార్డు కూడా వచ్చింది. ఇప్పుడు జైసింహా మంచి సక్సెస్‌ను సాధించింది. ఈ సక్సెస్‌తో అందరూ సంతోషంగా ఉన్నారు. నాకు రికార్డులు ముఖ్యం కాదు. ఇండస్ట్రీ బావుండాలి. అందరి సినిమాలు బావుండాలని కోరుకునేవాడిని. అందరి బాగోగులను దృష్టిలో పెట్టుకునే సినిమాలు చేస్తాను. కె.ఎస్.రవికుమార్‌గారితో సినిమా చేయాలనే ఎనిమిదేళ్ల కల ఈ సినిమాతో నేరవేరింది. ఇందులో మంచి పాటలు, మాటలు, సంగీతం ఇలా అన్నీ చక్కగా కుదిరాయి.. అందుకే ఈ సినిమా ఘన విజయం సాధించింది. ఈ సినిమాలో భాగమైన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు' అన్నారు. బాలయ్య నటనకు ప్రేక్షకులు నీరాజనాలు పడుతున్నారని, జై సింహా ఇంతటి ఘన విజయం సాధిస్తుండడం చాలా సంతోషంగా ఉందని నిర్మాత సి.కళ్యాణ్ అన్నారు.

ఆరాలు తీసే పాత్రికేయురాలిగా అనసూయ



మోహన్‌బాబు ప్రధాన పాత్రలో నటిస్తున్న గాయత్రిలో ప్రముఖ యాంకర్ అనసూయ శ్రేష్ట జయరాం అనే ఇన్వెస్టిగేటివ్ రిపోర్టర్‌గా కనిపించనున్నారు. కథలో ప్రాధాన్యత ఉండే పాత్ర అని తెలుస్తోంది. నిఖిల విమల్, బ్రహ్మానందం ఇతర ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. కాగా రామ్ చరణ్-సుకుమార్ కాంబినేషన్‌లో రూపొందుతున్న 'రంగస్థలం'లోనూ అనసూయ ఓ ముఖ్య పాత్ర పోషిస్తుండడం తెలిసిందే. 'గాయత్రి'లో తను పోషించిన ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్ట్ పాత్ర తనకు ఎంతో సంతృప్తి ఇచ్చిందని అనసూయ చెబుతోంది!

భాగమతి ఒక బ్రిలియంట్ ఎక్స్‌పీరియన్స్

ఆర్ట్ డైరెక్టర్ రవీందర్



జేజెమ్మ, దేవసేన వంటి పాత్రలతో మెప్పించిన అనుష్క నటించిన 'భాగమతి' ఈ నెల 26న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా ఈ సినిమాకు అద్భుతమైన సెట్స్ వేసిన ఆర్ట్ డైరెక్టర్ రవీంద్ర మీడియాతో మాట్లాడారు.

'భాగమతి' కథ పరంగా సినిమాకు 300 ఏళ్ల క్రితంనాటి బంగ్లా కావాలి. దాని కోసం ఎంతో రీసెర్చ్ చేసి కొత్త టెక్నాలజీని ఉపయోగించి డిజైన్ తయారుచేసి కేవలం 29 రోజుల్లో బంగ్లా సెట్ వేశాం. సెట్ చూసి అందరూ ఆశ్చర్యపోయారు. 'భాగమతి' పూర్తిస్థాయి హారర్ చిత్రం కాదు. హర్రర్ కంటెంట్ కొంత మాత్రమే ఉంటుంది. ఇతర సినిమాలకి దీనికి పోలిక ఉండదు. సుమారు 45 రోజుల పాటు బంగ్లాలో షూటింగ్ జరిపాం. అక్కడ షూట్ చేసిన సన్నివేశాలు సినిమాకే హైలెట్‌గా నిలుస్తాయి. ఇప్పటివరకు నేను చేసిన వర్క్సులో ఇదే బెస్ట్ అని చెప్పగలను. ప్రస్తుతం మారుతి, నాగ చైతన్యల సినిమా, మోహన్ కృష్ణ ఇంద్రగంటి చిత్రం చేస్తున్నాను. ఈ మధ్యే సుధీర్ వర్మ ప్రాజెక్ట్ ఒప్పుకున్నాను. ఇవి కాకుండా ఒక తమిళ సినిమా కూడా చేస్తున్నాను.

పసందైన విందు భోజనం లాంటి మంచి సినిమా




విక్రమ్ నటించగా తమిళంలో మంచి విజయం సాధించిన చిత్రం తెలుగులో 'స్కెచ్' పేరుతో విడుదల కానుండడం తెలిసిందే. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఇందులో డి.సురేష్ బాబు, హీరో విక్రమ్, హీరోయిన్ తమన్నా, దర్శకుడు విజయ్ చందర్ తదితరులు పాల్గొన్నారు.

డి.సురేష్ బాబు మాట్లాడుతూ - 'సెన్సార్ పూర్తి కాగానే స్కెచ్ సినిమా రిలీజ్ డేట్స్ అనౌన్స్ చేస్తారు. విక్రమ్ నాకు చాలా మంచి స్నేహితుడు. తను చిన్న రేంజ్ నుండి పెద్ద స్టార్‌గా ఎదిగారు. 25 ఏళ్ల క్రితం తనని కలిసినప్పుడు ఎలా ఉన్నారో ఇప్పుడు కూడా అలాగే ఉన్నారు. ఇండస్ట్రీకి మంచి సినిమాలు అవసరం. అలా ఉన్నప్పుడు ఆడియెన్స్ థియేటర్‌కి రావాలనుకుంటాడు. లేకుంటే ప్రేక్షకులు థియేటర్స్‌కు రావడం తగ్గించేస్తారు. తమన్ మంచి మ్యూజిక్ అందించారు' అన్నారు.

విజయ్ చందర్ మాట్లాడుతూ - 'తమిళంలో విడుదలైన స్కెచ్ పెద్ద సక్సెస్ అయ్యింది. తెలుగులో కూడా సినిమా పెద్ద సక్సెస్ సాధిస్తుందని కోరుకుంటున్నాను' అన్నారు.

తమన్నా మాట్లాడుతూ - 'నాకు స్కెచ్ ప్రత్యేకమైన సినిమా. విక్రమ్‌గారితో పనిచేయాలని కెరీర్ ప్రారంభం నుండి అనుకున్నాను. 10 సంవత్సరాల తర్వాత ఆయనతో కలిసి నటించే అవకాశం కలిగింది. ఆయన నుండి చాలా విషయాలను నేర్చుకున్నాను. కమర్షియల్ సినిమాలకు నేను పెద్ద ఫ్యాన్‌ని. అలాంటి కమర్షియల్ ఎలిమెంట్స్ ఆధారంగానే ఈ సినిమా చేశారు. కేవలం కమర్షియల్ సినిమాలను ఆదరించే ప్రేక్షకులకే కాదు.. అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చే సినిమా అవుతుంది. నాకు, విక్రమ్‌గారికి మధ్య ప్రేమ సన్నివేశాలు చాలా చక్కగా వచ్చాయి. ఎంజాయ్ చేస్తూ నటించాను. తమన్ అమేజింగ్ మ్యూజిక్ ఇచ్చారు. మెమొరబుల్ మూవీగా నిలిచిపోతుంది' అన్నారు.

విక్రమ్ మాట్లాడుతూ - 'తమిళం, మలయాళం, కన్నడలో సినిమా పెద్ద హిట్ అయ్యింది. తెలుగులో కూడా తప్పకుండా హిట్ అవుతుందనే నమ్మకం ఉంది. డి.సురేష్‌బాబుగారు సినిమాను విడుదల చేస్తుండటం ఆనందంగా ఉంది. పద్నాలుగు పదిహేనేళ్ల తర్వాత కమర్షియల్ మూవీ చేశాను. పాత విక్రమ్ వచ్చారని అందరూ అనుకుంటారు. తమన్నాతో కలిసి పనిచేయడం ఆనందంగా ఉంది. తను మంచి నటే కాదు.. బెస్ట్ డ్యాన్సర్ కూడా' అన్నారు.



సూర్యుడికి వయసుపైబడిందా?... ద్రవ్యరాశి, గురుత్వాకర్షణ శక్తి కోల్పోతున్నాడా?

- సూర్యుడికి వృద్ధాప్యం • మెసేంజర్ ఉపగ్రహం పంపిన సందేశాల్లో వెల్లడైన రహస్యం • ఆ కారణంగా దూరం జరుగుతున్న బుధుడు

లండన్: భూమిపై జీవించే ప్రతి జీవికి వృద్ధాప్యం సాధారణం. ఇప్పుడు ఈ వృద్ధాప్య ఛాయలు సూర్యుడికి కూడా వచ్చాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఈ వృద్ధాప్య ఛాయల కారణంగా సూర్య భగవానుడు ద్రవ్యరాశి, గురుత్వాకర్షణ శక్తి కోల్పోతున్నాడని ఖగోళ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. దీని కారణంగానే దాదావు 460 కోట్ల ఏళ్ల క్రితం పుట్టిన సూర్యుడికి గ్రహాలు దూరంగా జరుగుతున్నాయని నాసా శాస్త్రవేత్తలు చెబుతున్నారు. దీనికి బుధ గ్రహం కక్ష్యలో వచ్చిన మార్పులే నిదర్శనమని వారు వెల్లడించారు. ఈ విషయాన్ని నాసా పంపిన 'మెసేంజర్' అనే అంతరిక్ష నౌక (ఈ అంతరిక్ష నౌక మార్చి 2011 నుంచి ఏప్రిల్ 2015 మధ్య బుధగ్రహం చుట్టూ తిరుగుతూ పలు కీలక సందేశాలను భూమిపైకి పంపింది.) వెల్లడించిందని తెలిపారు. ఐన్ స్టీన్ ప్రతిపాదించిన సాపేక్ష సిద్ధాంతాన్ని అన్వయిస్తూ మేసేంజర్ సందేశాలను పరిశీలించగా ఈ విషయం బహిర్గతమైందని వారు వెల్లడించారు. అయితే, సూర్యుడి గురుత్వాకర్షణ శక్తిపై రేగుతున్న అనుమానాలు నిర్ధారించుకునేందుకు మరిన్ని సమగ్ర పరిశోధనలు చేయాల్సి ఉందని శాస్త్రవేత్తలు తెలిపారు.

సూర్య
హైదరాబాద్
బుధవారం 24
జనవరి 2018

తిరిగి ప్రారంభమైన ట్రంప్ సర్కారు పాలన!

- మూడు రోజుల క్రితం తిరస్కరణకు గురైన ద్రవ్య వినిమయ బిల్లు
- షట్ డౌన్ అయిన అమెరికా ప్రభుత్వం
- నరేంద్ర మోడీ ఆంగ్ల యాసను మిమిక్రీ చేసిన డొనాల్డ్ ట్రంప్!
- భారత ఉపఖండం యాసలో ఇంగ్లీష్ మాట్లాడిన ట్రంప్
- ఆఫ్గన్ అధికారులతో సమావేశమైన వేళ అనుకరణ
- ఆ దేశపు అధికారులకు అర్థం కావడానికేనన్న వైట్ హౌస్



న్యూయార్క్: అత్యంత కీలకమైన ద్రవ్య వినిమయ బిల్లు తిరస్కరణకు గురై, సుప్త చేతనావస్థలోకి వెళ్లిపోయిన అమెరికా ప్రభుత్వం, తిరిగి పని మొదలు పెట్టింది. ప్రభుత్వాన్ని, పాలనను తిరిగి ప్రారంభించేలా స్వల్పకాలిక స్పెండింగ్ బిల్‌కు సెనెట్ ఆమోదం తెలిపింది. ఈ బిల్లుపై ట్రంప్ సంతకం చేస్తే, మూతబడిన ప్రభుత్వం తిరిగి తెరచుకుంటుంది. సోమవారం జరిగిన సెనెట్ సమావేశంలో 81 మంది సెనెటర్లు, ముఖ్యంగా డెమోక్రాట్లు బిల్లుకు ఓకే చెప్పారు. మరో 18 మంది దీన్ని వ్యతిరేకించారు. దీంతో మూడు రోజుల పాటు షట్ డౌన్ అయిన యూఎస్ ప్రభుత్వం, మరో మూడు వారాల పాటు పాలనా పరమైన ఇబ్బందులను అధిగమించనుంది. ఈ మూడు వారాల వ్యవధిలో బిల్లులను తిరిగి చర్చించి, తుది ఆర్థిక బిల్లుకు ఆమోదం తెలపాల్సి వుందని యూఎస్ ప్రభుత్వ అధికారులు ప్రకటించారు. వచ్చే నెల 8వ తేదీ వరకూ పరిపాలన సాగుతుందని న్యూయార్క్ డెమొక్రటిక్ నేత చుక్ షుమర్ వెల్లడించారు. తామింకా చేయాల్సిన పని చాలా ఉందని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. భారత ఉపఖండంలో ఆంగ్ల భాషను ఏ యాసలో మాట్లాడతారో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలుసుకున్నారు. తన మిత్రుడు భారత ప్రధాని ఇంగ్లీషు మాట్లాడే తీరును గతంలోనే దగ్గర నుంచి గమనించిన ఆయన, ఇప్పుడు మోడీని అనుకరించారు. ఆఫ్ఘనిస్థాన్ పై అమెరికా విధానాన్ని గురించి చర్చిస్తున్న వేళ, భారత యాక్సెంట్ లో, మోడీ మాట్లాడినట్టుగా ట్రంప్ మాట్లాడారని 'వాషింగ్టన్ పోస్ట్' ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది. గత సంవత్సరం ఓవల్ ఆఫీసులో మోడీతో సమావేశమైన వేళ, మోడీ మాట తీరును ఆయన గమనించారని, ఆఫ్గన్ అధికారులతో మాట్లాడుతున్న వేళ, వారికి మరింత బాగా అర్థం కావాలన్న ఉద్దేశంతో ఆయన తన యాసను మార్చుకున్నారని తెలిపారు. కాగా, ఆఫ్గన్ కోసం తామెంతో ఖర్చు పెట్టామని, అందుకు తాము పొందిన ప్రతిఫలం చాలా స్వల్పమని గుర్తు చేసిన ట్రంప్, మరే దేశం కూడా పరాయి దేశం బాగు కోసం అంత భారీగా ఖర్చు పెట్టలేదని వ్యాఖ్యానించారు. గతంలో ట్రంప్ పలువురిని అనుకరిస్తూ మాట్లాడిన వేళ, ఆయనో మిమిక్రీ ఆర్టిస్టులా ప్రవర్తిస్తున్నారని విమర్శలు వచ్చిన సంగతి తెలిసిందే. గత అక్టోబరులో ఆయన మారియా తుపాను బాధితులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్యూర్టోరికా యాసలో మాట్లాడారు. తన ఎన్నికల ప్రచార సభలో భారత కాల్ సెంటర్ ఉద్యోగిని మిమిక్రీ చేసి విమర్శలు కొనితెచ్చుకున్నారు.

రాజీవ్ హంతకుల్ని ఏం చేద్దాం?



న్యూఢిల్లీ: మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ హత్య కేసులో ఏడుగురు దోషులను విడిచిపెట్టాలన్న ప్రతిపాదనపై స్పందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు మంగళవారం కోరింది. ఈ ఏడుగురు దోషులు ప్రస్తుతం జైలు శిక్షను అనుభవిస్తున్నారు. వీరి జైలు శిక్షను రద్దు చేయాలని తమిళనాడు ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదనలపై తాను కోరుకుంటున్నదేమిటో కేంద్ర ప్రభుత్వం తెలియజేయవలసిన అవసరం ఉందని సుప్రీంకోర్టు పేర్కొంది. దీని కోసం మూడు నెలల సమయం ఇచ్చింది. రాజీవ్ హత్య కేసులో దోషులైన పెరారివలన్, మురుగన్, శాంతన్, నళిని, రాబర్ట్ పయస్, జయ కుమార్, రవిచంద్రన్‌లను జైలు నుంచి విడుదల చేయాలనుకుంటున్నట్లు రెండేళ్ళ క్రితం తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. వీరంతా 24 సంవత్సరాలపాటు జైలులో ఉన్నందుకు ఈ చర్య తీసుకోవాలనుకుంటున్నట్లు తెలిపింది. అయితే అప్పట్లో కేంద్ర ప్రభుత్వం ఈ విషయం న్యాయస్థానం విచారణలో ఉందంటూ ఈ ప్రతిపాదనను తోసివుచ్చింది.

బీజేపీతో పొత్తుకు దూరం... శివసేన సంచలన నిర్ణయం

- లోక్ సభ ఎన్నికల్లో, శాసనసభ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ
- పార్టీ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం
- మెజారిటీ స్థానాల్లో విజయం సాధించాలని ప్రతిజ్ఞ

ముంబై: గతంలో సుదీర్ఘకాలం పాటు బీజేపీ మిత్ర పక్షంగా, ఎన్డీయే భాగస్వామ్య పక్షంగా శివసేన కలసి ప్రయాణం చేసింది. గత సార్వత్రిక ఎన్నికల సమయం నుంచి పరిస్థితుల్లో చాలా మార్పులొచ్చేశాయి. మోడీ ప్రధాని అయ్యాక బీజేపీ, శివసేన సంబంధాలు మరింత బలహీనపడ్డాయి. బీజేపీతో బంధాన్ని శివసేన తెగదెంపులు చేసుకుంది. 2019లో జరిగే సార్వత్రిక ఎన్నికలు, మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీతో పొత్తు పెట్టుకోరాదని, ఒంటరిగానే పోరాటం చేయాలని శివసేన నిర్ణయం తీసుకుంది. పార్టీ నేత సంజయ్ రౌత్ ఇందుకు సంబంధించి ముంబైలో జరిగిన పార్టీ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశంలో తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ తీర్మానాన్ని ఏకాభిప్రాయంతో పార్టీ ఆమోదించడం విశేషం. 48 లోక్ సభ స్థానాలకు గాను కనీసం 25 చోట్ల, 288 శాసనసభ స్థానాలకు గాను 150 చోట్ల విజయం సాధించాలని తీర్మానించుకుంది. బీజేపీతో ఎన్నో ఏళ్లుగా ఉన్న స్నేహాన్ని తెగదెంపులు చేసుకున్నట్టు శివసేన చేసిన ప్రకటనను బీజేపీ చాలా తేలికగా తీసుకుంది. వచ్చే ఎన్నికల్లో బీజేపీతో కలసి పోటీ చేయరాదని, ఒంటరిగానే బరిలోకి దిగాలని శివసేన నేడు తీర్మానించింది. దీనిపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ మాట్లాడుతూ, ప్రస్తుత పరిణామాలపై బీజేపీ వేచి చూసే ధోరణిని అవలంబిస్తుందని అన్నారు. ఎన్నో విషయాలపై శివసేన మాట్లాడుతోందని... ఏం జరుగుతుందో వేచి చూద్దామని చెప్పారు. మహారాష్ట్రలో మరోసారి అధికారం బీజేపీదే అని అన్నారు.



అలస్కాలో భారీ భూకంపం



అలస్కా : అలస్కాలోని కొడియక్ ఐలాండ్ కేంద్రంగా మంగళవారం భారీ భూకంపం సంభవించింది. భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 7.9 గా నమోదైనట్లు అమెరికా జియోలాజికల్ సర్వే పేర్కొంది. భూకంప తీవ్రత అధికంగా ఉండటంతో తొలుత నేషనల్ సునామీ సెంటర్ సునామీ హెచ్చరిక జారీ చేసింది. వాషింగ్టన్, ఒరెగాన్, కాలిఫోర్నియా, హవాయి, బ్రిటిష్ కొలంబియాల్లో సునామీ సంభవించే అవకాశం ఉందని అలర్ట్ జారీ చేసింది. కొద్దిసేపటి తర్వాత సునామీ హెచ్చరికను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించింది. సముద్ర అలల తాడికి తక్కువగా ఉందని అందిన సమాచారం మేరకే హెచ్చరికను ఉపసంహరిస్తున్నామని వెల్లడించింది. అయితే, తీర ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. కొడియాక్ ఐలాండ్‌కు ఈశాన్య దిశగా 177 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే తెలిపింది. భూ అంతర్భాగంలో ఆరు మైళ్ల లోపల భూమిలో కదలికలు రావడం వల్ల భూకంపం సంభవించినట్లు వివరించింది.

మధ్యప్రదేశ్ గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన ఆనందీబెన్



భోపాల్: 2014 నుంచి ఆగస్టు 2016 వరకు గుజరాత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆనందీ బెన్ పటేల్ మంగళవారం మధ్యప్రదేశ్ గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. ఇప్పటి వరకు గుజరాత్ గవర్నర్‌గా ఉన్న ఓమ్ ప్రకాశ్ కోహ్లీ, మధ్యప్రదేశ్ గవర్నర్‌గా అదనపు బాధ్యతలు చూసుకుంటున్నారు. ఆయన స్థానంలో ఆనందీ బెన్ పటేల్ బాధ్యతలు నిర్వర్తించనున్నారు. మధ్యప్రదేశ్ హైకోర్టు చీఫ్ జస్టిస్ హేమంత్ గుప్తా రాజ్‌భవన్‌లో ఆనందీబెన్ చేత ప్రమాణ స్వీకారం చేయించారు. తర్వాత ఆ రాష్ట్ర సీఎం శివరాజ్ సింగ్ చౌహాన్ ఆమెకు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఆనందీ బెన్ తర్వాత ఆమె స్థానంలో గుజరాత్ ముఖ్యమంత్రిగా విజయ్ రూపానీ ఎన్నికైన సంగతి తెలిసిందే.

పాక్‌ను తీవ్ర స్థాయిలో హెచ్చరించిన రాజ్ నాథ్ సింగ్



లక్నో: అంతర్జాతీయ సరిహద్దుల వెంబడి భారత్ స్థావరాలపై కాల్పులకు పాల్పడుతున్న పాకిస్థాన్ ను కేంద్ర హోం మంత్రి రాజ్ నాథ్ తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. ప్రతికూల పరిస్థితుల్లోనూ భారత్ తలొగ్గబోదని స్పష్టం చేశారు. భారత్ ఏమాత్రం బలహీన దేశం కాదని, ప్రత్యర్థులను మన భూభాగం నుంచే కాదు, వారి భూభాగంలోకి దూసుకెళ్లి మరీ మట్టుబెడతామని ఘాటుగా హెచ్చరించారు. యూపీలో మూడు రోజుల పర్యటనలో భాగంగా ఆయన ఓ సభలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. కాగా, జమ్మూకాశ్మీర్ లో మంగళవారం రాత్రి ఏడు గంటల ప్రాంతంలో ఉగ్రవాదులు మరోమారు రెచ్చిపోయారు. బారాముల్లా ప్రాంతంలోని పోలీస్ స్టేషన్ పై గ్రెనేడ్ తో దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో పోలీస్ స్టేషన్ ధ్వంసం కాగా, కానిస్టేబుల్ కి తీవ్ర గాయాలైనట్లు సమాచారం. చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి క్షతగాత్రుడిని తరలించారు. గ్రెనేడ్ దాడికి పాల్పడ్డ ఉగ్రవాదులపై పోలీసులు కాల్పులు జరిపినట్టు ప్రత్యక్షసాక్షుల కథనంగా ఓ ఆంగ్ల పత్రిక పేర్కొంది.

చనిపోయిందని భావించిన కిమ్ రహస్య ప్రియురాలు...

దక్షిణ కొరియాలో ప్రత్యక్ష్యం!

- అనూహ్యంగా సియోల్ లో దర్శనమిచ్చిన కిమ్ సీక్రెట్ లవర్
- వింటర్ ఒలింపిక్స్ లో ఉత్తర కొరియా టీమ్
- వారికి మద్దతుగా వచ్చిన హ్యొన్ సాంగ్ వోల్



న్యూఢిల్లీ: ఆమె పేరు హ్యోన్ సాంగ్ వోల్... ఉత్తర కొరియా అధినేత కిమ్ జాంగ్ ఉన్ కు రహస్య ప్రియురాలు. ఓ అందమైన మిస్టీరియస్ మహిళ. ఉత్తర కొరియా అమ్మాయిలకు బ్రాండ్ అంబాసిడర్. చాలా కాలంగా బయట ఎక్కడా కనిపించ లేదు. కిమ్ తో వచ్చిన విభేదాల కారణంగా, ఆమెను ఉరేసి చంపించారన్న ఆరోపణలూ ఉన్నాయి. ఇంత సంచలనమైన హ్యోన్ సాంగ్... అనూహ్యంగా దక్షిణ కొరియాలో కనిపించింది. సియోల్ లో జరుగుతున్న వింటర్ ఒలింపిక్స్ కు ఆమె రాగా, ఫొటోగ్రాఫర్లు తమ కెమెరాలకు పని పెట్టారు. ఉత్తర కొరియా ఆటగాళ్లకు మద్దతుగా ఉండటంతో పాటు, సాంస్కృతిక కార్యక్రమాలను పర్యవేక్షించేందుకు వచ్చారు. ఆమె మీడియాతో మాట్లాడేందుకు నిరాకరించగా, ఆమెను చూసిన దక్షిణ కొరియా పౌరులు తమ నిరసనను తెలిపారు. సియోల్ రైల్వే స్టేషన్ వద్ద ఆమెను చూసిన నిరసనకారులు, కిమ్ చిత్రాలను, ఉత్తర కొరియా జెండాలను దగ్ధం చేశారు. పోలీసులు వచ్చి వారిని చెదరగొట్టే వరకూ, తాను చేసేదేమీ లేక జరుగుతున్న నిరసనను సాంగ్ వోల్ చూస్తూ ఉండిపోయిందట.

పాస్‌పోర్ట్, బోర్డింగ్ పాస్ లేకుండానే విమానంలో ప్రయాణం

- ఎట్టకేలకు పట్టుకున్న అధికారులు
- హీత్రూ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఘటన
- బ్రిటన్‌కు చెందిన మారిలిన్ హార్ట్‌మెన్ అనే 66 ఏళ్ల వృద్ధురాలు అరెస్ట్
- జుట్టుతో తన ముఖాన్ని కవర్ చేసుకుని విమానం ఎక్కేస్తోన్న వైనం



లండన్: ఓ వృద్ధురాలు పాస్‌పోర్ట్, బోర్డింగ్ పాస్ వంటివి ఏమీ లేకుండానే అంతర్జాతీయ విమానం ఎక్కేసిన ఘ్లు హరే ఎయిర్‌పోర్టు నుంచి లండన్‌కు బయలుదేరిన విమానంలో చోటు చేసుకుంది. దీనిని గుర్తించిన బ్రిటన్ కస్టమ్స్ అధికారులు ఆమెను లండన్‌లోని హీత్రూ అంతర్జాతీయ విమానాశ్రయంలో అరెస్టు చేశారు. పూర్తి వివ్రాల్లోకి వెళితే, బ్రిటన్‌కు చెందిన మారిలిన్ హార్ట్‌మెన్ అనే 66 ఏళ్ల వృద్ధురాలు విమానాశ్రయంలోని సీసీ కెమెరాలను పరిశీలించుకుంటూ తనిఖీ అధికారులను సమీపించే సమయంలో జుట్టుతో తన ముఖాన్ని కవర్ చేసుకుంది. వేగంగా నడుస్తూ ముందుకు వెళ్లిపోయింది. ఆమె హుందాగా కనపడడంతో పాటు వృద్ధురాలు కావడంతో ఆమె వద్ద పాస్‌పోర్ట్ బోర్డింగ్ పాస్ ఉంటాయని కస్టమ్స్ అధికారులు అనుకున్నారు. దీంతో ఆమె విమానం ఎక్కేసి, కాసేపు బాత్‌రూంలో కూర్చుంది. తరువాత విమానంలో ఖాళీగా ఉన్న సీట్లో కూర్చుంది. తాను గతంలోనూ మూడు సార్లు ఇదే విధంగా ప్రయాణించానని విచారణలో ఆ వృద్ధురాలు ఒప్పుకోవడంతో అధికారులు షాక్ అయ్యారు.

నూతన చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ఓం ప్రకాష్ రావత్



న్యూఢిల్లీ: భారత చీఫ్ ఎలక్షన్ కమిషనర్(సీఈసీ)గా ఓం ప్రకాష్ రావత్ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు సీఈసీగా ఉన్న అచల్ కుమార్ జ్యోతి పదవీకాలం సోమవారంతో ముగిసింది. ఆయన స్థానంలో ఓం ప్రకాశ్ రావత్ బాధ్యతలు చేపట్టారు. మధ్యప్రదేశ్ మాజీ ఐఏఎస్ కేడర్ కు చెందిన రావత్ రాష్ట్ర, జాతీయ స్థాయిలో వివిధ హోదాల్లో సేవలు అందించారు. రక్షణ, భారీ పరిశ్రమల శాఖలతో పాటు ఆయన 2004-2006 వరకు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రికి ప్రిన్సిపల్ సెక్రటరీగా వ్యవహరించారు. ముగ్గురు సభ్యుల ఎన్నికల కమిషన్ నుంచి సీఈసీగా రావత్ పదోన్నతి పొందటంతో ఆయన స్థానంలో కమిషనర్ గా ఆర్థికమంత్రిత్వ శాఖ మాజీ కార్యదర్శి అశోక్ లవాసా నియమితులయ్యారు.

భారతీయుల్లో బలపడుతున్న కుమార్తె కాంక్ష



న్యూఢిల్లీ: అమ్మాయి అంటే భారం అన్న భావన భారతీయ సమాజంలో క్రమంగా కనుమరుగవుతోంది. కుమార్తే కావాలని కోరుకునే వారు అంతకంతకూ పెరిగిపోతున్నారు. ఈ విషయాన్ని జాతీయ కుటుంబ, ఆరోగ్య సర్వే గణాంకాలే స్పష్టం చేస్తున్నాయి. 15 నుంచి 49 ఏళ్లలోపు వయసున్న మహిళల్లో 79 శాతం మంది తమకు కనీసం ఒక్క కూతురు అయినా ఉండాలని కోరుకుంటున్నారు. అలాగే, 15 నుంచి 54 ఏళ్లలోపు వయసున్న పురుషుల్లో తమకు కుమార్తె కావాలని ఆశిస్తున్న వారు 78 శాతం ఉండడం విశేషం. ఎస్సీ, ఎస్టీ, ముస్లింలు, గ్రామీణ ప్రజలు, ఆర్థికంగా వెనుకబడిన వారిలోని పురుషులు, మహిళల్లో మరింత బలంగా కుమార్తె కావాలన్న కోరిక ఉన్నట్టు సర్వే తెలియజేస్తోంది. 2005-06 నాటి సర్వేలో కుమార్తె కావాలన్న ఆకాంక్ష మహిళల్లో 74 శాతంగా, పురుషుల్లో 65 శాతంగానే ఉండగా, నాటితో పోలిస్తే ఇది ఇంకా పెరిగినట్టు తెలుస్తోంది. అయితే, తమకు ఓ బాబు కావాలన్న ఆకాంక్ష సైతం బలంగానే ఉంది. గ్రామీణ మహిళల్లో 81 శాతం మంది, పట్టణ మహిళల్లో 75 శాతం మంది తమకు బాబు కావాలని కోరుకుంటున్నారు.

మెట్టు దిగిన రాజ్‌పుత్ కర్ణిసేన


- దర్శకుడి విజ్ఞప్తిపై సినిమా చూడడానికి అంగీకారం!
- నిన్నటి వరకూ చిత్రాన్ని విడుదల కానివ్వబోమని చెప్పిన కర్ణిసేన
- నేడు సినిమా చూసి నిర్ణయం తీసుకునేందుకు అంగీకారం
- బన్సాలీ రాసిన లేఖపై స్పందించిన కర్ణిసేన చీఫ్ లోకేంద్ర సింగ్ కల్వి
- పద్మావత్ విషయంలో రాజస్థాన్, మధ్యప్రదేశ్ ప్రభుత్వాలకు చుక్కెదురు
- పునరాలోచన చేయాలన్న పిటిషన్ ను కొట్టివేసిన సుప్రీంకోర్టు
- పాత ఆదేశాలనే పాటించాలని ఆదేశం
- సినిమాను కచ్చితంగా విడుదల చేయాలన్న ధర్మాసనం



న్యూఢిల్లీ: సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వంలో తయారైన పద్మావత్ చిత్రానికి మార్గం సుగమం కానుంది. ఈ చిత్రాన్ని తాము విడుదలకు ముందే చూడబోమని, అసలు సినిమా విడుదలకు అంగీకరించే ప్రసక్తే లేదని నిన్నటివరకూ భీష్మించుకుని కూర్చున్న కర్ణిసేన, రాజ్ పుత్ వర్గాలు ఓ మెట్టు దిగాయి. సినిమాను విడుదలకు ముందే చూసి అభ్యంతరాలు ఏమైనా ఉంటే చెప్పాలని, వాటిని తొలగిస్తామని సంజయ్ లీలా భన్సాలీ లేఖను రాయడంతో, ఆపై కాసేపటికే తాము సినిమాను చూస్తామని కర్ణిసేన చీఫ్ లోకేంద్ర సింగ్ కల్వి ప్రకటించారు. తనతో పాటు ఉద్యమ బృందంలో ఉన్న మరికొందరు కూడా సినిమాను చూస్తారని ఆయన అన్నారు. తాము చిత్రాన్ని చూడాలని భన్సాలీ కోరారని, ఆయన కోరికను అంగీకరిస్తున్నామని, సినిమా చూసిన తరువాత దీని విడుదలపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. తాము చూశాకే 'పద్మావత్'ను దేశ వ్యాప్తంగా విడుదల చేసుకోవచ్చా? ఆపాలా? అనే విషయం చెబుతామని తెలిపారు. తమతో పాటు సెన్సార్ బోర్డు నుంచి ముగ్గురు మాత్రమే సినిమా ప్రదర్శనకు హాజరు కావాలని, వారితో పాటు తాము ఎంపిక చేసిన జర్నలిస్టులకు కూడా సినిమాను చూపించాలని కల్వీ కోరారు పద్మావత్ చిత్రం విడుదల విషయంలో ఇచ్చిన తీర్పును పునరాలోచించాలని కోరుతూ మధ్యప్రదేశ్, రాజస్థాన్ ప్రభుత్వాలు సుప్రీం కోర్టులో పిటిషన్ వేసిన సంగతి తెలిసిందే. దీనిపై మంగళవారం విచారణ చేపట్టిన అత్యున్నత న్యాయస్థానం ఆయా రాష్ట్రాల విన్నపాన్ని కొట్టిపారేసింది. శాంతి భద్రతల సమస్యల దృష్ట్యా సినిమా విడుదలను అడ్డుకోవడం సబబు కాదని, పాత ఆదేశాల్లో ఎలాంటి మార్పులు చేయబోమని పేర్కొంది. కావాలంటే సినిమా చూడొద్దని ప్రజలకు చెప్పుకోండి కానీ, విడుదలను అడ్డుకునే హక్కు లేదని కర్ణిసేన, మధ్యప్రదేశ్, రాజస్థాన్ ప్రభుత్వాలకు సుప్రీం కోర్టు సలహా ఇచ్చింది. దీంతో విడుదలను అడ్డుకోవడానికి ఆయా రాష్ట్రాలకు న్యాయపరంగా ఎలాంటి మద్దతు లభించకుండా పోయింది. మధ్యప్రదేశ్, రాజస్థాన్లతో పాటు గుజరాత్, హర్యానాలు కూడా ఈ సినిమా విడుదలపై నిషేధం విధించిన సంగతి తెలిసిందే. గురువారం విడుదల కాబోతున్న ఈ చిత్రం గురించి ఇప్పటికే థియేటర్ యాజమాన్యాలకు హెచ్చరికలు కూడా వెళ్తున్నాయి. సినిమాను ప్రదర్శిస్తే థియేటర్లు తగలబెడతామని, ఉద్రిక్త పరిస్థితులు సృష్టిస్తామని రాజ్‌పుత్, కర్ని సేనలు హెచ్చరిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వాలు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటాయో మరి!

సగం రేటుకు 'అమ్మ' బైక్

జయలలిత జయంతి సందర్భంగా సగం ధరకే బైకులు



చెన్నై: వచ్చేనెల తమిళనాడు దివంగత ముఖ్యమంత్రి జయలలిత జయంతిని పురస్కరించుకుని, తమిళనాడు రాష్ట్రంలో ప్రైవేటు ఉద్యోగాలు చేస్తున్న అమ్మాయిలకు సగం ధరకే ద్విచక్ర వాహనాలను అమ్మ బైక్‌ల పేరిట అందించే వినూత్న పథకానికి శ్రీకారం చుట్టగా, స్పందన కరవైంది. టూ వీలర్ ల కోసం దరఖాస్తు చేసుకునేందుకు వచ్చిన అమ్మాయిలు.. అక్కడి అధికారులు పెట్టిన నిబంధనలు చూసి తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్న పరిస్థితి తలెత్తింది. ఫిబ్రవరి 5 వరకూ దరఖాస్తులను అధికారులు తీసుకోనుండగా, ప్రతి జిల్లా, మండలాల్లో దరఖాస్తులు స్వీకరించే శిబిరాలు ఏర్పాటయ్యాయి. అయితే, దరఖాస్తు చేసుకునే అమ్మాయికి డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలన్న నిబంధన పలువురి ఆగ్రహానికి కారణమైంది. దీనికితోడు ప్రైవేటు కంపెనీలో పనిచేస్తున్నట్టు సర్టిఫికెట్, 40 ఏళ్లలోపు వయసున్నట్టు ధ్రువీకరణను అధికారులు అడుగుతున్నారు. బండ్లే లేని తాము డ్రైవింగ్ లైసెన్సులు ఎందుకు తీసుకుంటామని ప్రశ్నిస్తున్న అమ్మాయిలు, అసలు బైకులను ఎవరికి ఇవ్వాలని చూస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు.

ఏడుస్తూ కూడా అద్భుతంగా డ్యాన్స్ చేసిన చిన్నారి

బీజింగ్: ఐదేళ్ల ఓ పాప వేదికపై ఏడుస్తూ డ్యాన్స్ చేసిన ఘటనకు సంబంధించిన ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఏడుస్తూ ఇష్టం లేకుండా డ్యాన్స్ చేసినప్పటికీ తోటి పిల్లలతో కలిసి ఆ డ్యాన్సును కొంచం కూడా తప్పుగా చేయలేదు. ఈ ఘటన ఉత్తర చైనాలోని గయోయి సిటీలో చోటు చేసుకుంది. మనం బాధలో ఉన్నప్పుడు కూడా మన పనిని మనం సక్రమంగా చేయాలని ఆ పాప నేర్పుతోందని నెటిజన్లు కితాబిస్తున్నారు. ఆమెను చూసి మనం నేర్చుకోవాల్సింది ఎంతో ఉందని అంటున్నారు.

సూర్య
హైదరాబాద్
బుధవారం
24 జనవరి 2018
12
సూర్య స్పోర్ట్స్

ఆస్ట్రేలియా ఓపెన్‌లో మరో సంచలనం నమోదు

మెల్‌బోర్న్: ఆస్ట్రేలియా ఓపెన్ గ్రాండ్ స్లామ్‌లో మరో సంచలనం నమో దైంది. బల్గేరియాకు చెందిన మూడో సీడ్ ఆటగాడు దిమిత్రోవ్.. అన్ సీడెడ్ క్రీడాకారుడిగా బరిలోకి దిగిన బ్రిటీష్ యువ ఆటగాడు ఎడ్మండ్ చేతిలో ఘోర పరాజయం చవిచూశాడు. పురుషుల సింగిల్స్‌లో భాగంగా మంగళ వారం జరిగిన క్వార్టర్ ఫైనల్ పోరులో ఎడ్మండ్ 6-3, 3-6, 6-3, 6-4 తేడాతో దిమిత్రోవ్‌ను ఓడించి సెమీ ఫైనల్‌కు చేరాడు. దాంతో గ్రాండ్ స్లామ్ టోర్నీలో తొలిసారి సెమీస్‌కు చేరిన ఘనతను సొంతం చేసుకున్నాడు. మరో కవైవు గ్రాండ్ స్లామ్ ఓపెన్ ఎరాలో సెమీస్‌కు చేరిన ఆరో బ్రిటీష్ క్రీడాకారు డిగా ఎడ్మండ్ గుర్తింపు సాధించాడు. ఎడ్మండ్‌తో హోరా హోరీగా సాగిన పోరులో దిమిత్రోవ్ తీవ్రంగా శ్రమించినప్పటికీ ఫలితం లేకుండా పో యింది. తొలి సెట్‌ను కోల్పోయి వెనుకబడిన దిమిత్రోవ్.. రెండో సెట్‌లో గెలిచి పోరులో నిలిచాడు. అయితే కీలకమైన మూడో సెట్‌ను కాపాడుకోవడంలో విఫలమైన దిమిత్రోవ్ మళ్లీ వెనుక బడ్డాడు. ఆపై నాల్గో సెట్‌లో సైతం బల్గేరి యా స్టార్ ఆటగాడు ఆకట్టు కోలేకపోవడంతో టోర్నీ నుంచి నిష్క్రమించాడు. సోమవారం జరిగిన మ్యాచ్‌లో సెర్బి యా స్టార్ ఆటగాడు నొవాక్ జొకోవిచ్ ఓటమి పాలైన సంగతి తెలిసిందే. ప్రిక్వార్టర్ ఫైనల్లో దక్షిణకొరియా ఆటగా డు హెయాన్ చుంగ్ చేతిలో జోకర్ ఓటమి పాలై టోర్నీ నుంచి వైదొలిగాడు.



ఆంధ్ర బ్యాడ్మింటన్ లీగ్-2కు సన్నద్ధం



ఒంగోలు, సూర్య ప్రతినిధి, : లార్డ్ కృష్ణా షటిల్ అకాడమీ బ్యాడ్మింటన్ క్రీడకు...పెద్ద పీట వేస్తోంది. సంస్థ ఛైర్మన్ శిద్ధా సుధీర్ కుమార్, అకాడమీ అధ్యక్షులు అద్దంకి మురళీ కృష్ణా నేతృత్వంలో జిల్లాలో షటిల్ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వారిలో దాగి ఉన్న ప్రతిభను బయటకు వెలికితీస్తున్నారు. షటిల్ పట్టణానికి, నగరానికే కాకుండా గ్రామ స్థాయి నుంచి ఈ క్రీడకు ప్రత్యేక గుర్తింపు తీసుకరావాలన్న సంకల్పంతో శిద్ధా సుధీర్ కుమార్ సారథ్యంలో సంస్థ తరుపున ఆడిటోరియం నిర్వాహణ జరుగుతోంది. జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో షటిల్ బ్యాట్మింటన్ లీగ్‌లు జరిపి జిల్లాకే గర్వకారణంగా నిలిచింది. క్రీడాకారుల్లో ఉన్న క్రీడా స్పూర్తిని బయటకు తీయాలన్న సంకల్పంతో స్థాపిన లార్డ్ కృష్ణ షటిల్ అకాడమీ అనుకున్న కొద్ది రోజుల్లోనే ప్రజలకు, క్రీడాకారులకు చేరువ అయ్యింది.

లార్డ్ కృష్ణా షటిల్ అకాడమీకి రాష్ట్ర స్థాయి గుర్తింపు: లార్డ్ కృష్ణా షటిల్ అకాడమీకి రాష్ట్ర స్థాయిలో మంచి గర్తింపు ఉంది. ఇప్పటికే జిల్లా, రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ లీగ్‌లు జరిపారు. మంగమూరు రోడ్డులో ఉన్న లార్డ్ కృష్ణా అకాడమీ ఆడిటోరియంలో ఇప్పటికే రెండు బ్యాడ్మింటన్ లీగ్‌లు, రాష్ట్ర స్థాయి లీగ్‌లు రెండు సార్లు నిర్వహణ జరిగింది. ఆడిటోరియంలో వసతులు, క్రీడాకారులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా మౌళిక సదుపాయాలు సమకూర్చారు. అంతే కాకుండా ప్రశాం తమైన వాతావరణంలో ఆడిటోరియం ఉండటం క్రీడాకారులకు ఫ్రీగా ఆట ఆడేందుకు అవకాశం ఉంది.

25న టీజీవి భరత్ ఆంధ్ర బ్యాడ్మింటన్ లీగ్: టీజీవి భరత్ ఆంధ్ర బ్యాడ్మింటన్ లీగ్ సీజన్ – 2 లార్డ్ క్రిష్ణా షటిల్ బ్యాడ్మింటన్ ఆడిటోరియం రెడీ అయ్యింది. టీజీవి భరత్ ఆంధ్ర బ్యాడ్మింటన్ లీగ్ సీజన్ – 2 పోటీలు ఈనెల 20వ తేదీన విశాఖ పట్నంలో ఘనంగా ప్రారంభం అయ్యాయి. 28వ తేదీ వరకు జరిగే ఈ లీగ్‌లో మొత్తం ఆరు ఫ్రాంచైజీలు పాల్గొంటాయి. గుంటూరు, ప్రకాశం, కృష్ణా, విజయనగరం, విశాఖపట్నం, రాజమండ్రి పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ లీగ్‌లో ముఖ్యమైన లీగ్ దశ పోటీలు ఈనెల 25వ తేదీన లార్డ్ క్రిష్ణా షటిల్ అకాడమీ ఆడిటోరియంలో జరగనున్నాయి. ఫైనల్స్ కర్నూల్ నిర్వహణ జరుగుతున్నట్లు తెలిపారు.

ఆడిటోరియంలో క్రీడాకారులు ముమ్మర ప్రాక్టీస్

నేడు గుంటూరులో జరిగే లీగ్‌లో విజయం కోసం ఒంగోలు క్రీడాకారులు ప్రాక్టీసు ముమ్మరం చేశారు. గుంటూరు క్రీడాకారులతో తలపడనున్నారు. లార్డ్ కృష్ణా అకాడమీ నుంచి షటిల్ క్రీడాకారులు మెన్స్ డబుల్స్ జీ కృష్ణా ప్రసాద్, కె చైతన్య, మిక్స్‌డ్ డబుల్స్ ఆర్ సంతోణి హాషిణి, అక్షిణి, మెన్స్ సింగల్ కె జగధీష్, ఎం శ్రీకాంత్ బరిలోకి దిగనున్నారు. లార్డ్ కృష్ణా అకాడమీ ఆటోరియంలో ఈ ప్రాక్టీసు చేస్తున్నారు.

25న సభకు మంత్రి శిద్ధా హాజరు ఈనెల 25వ తేదీన ఈ లీగ్‌లో ముఖ్యమైన లీగ్ దశ పోటీలు ఈనెల 25వ తేదీన ఒంగోలు లార్డ్ క్రిష్ణా షటిల్ అకాడమీ ఆడిటోరియంలో జరుగనున్నాయి. ఈ ముగింపు పోటీల్లో మంత్రి శిద్ధా రాఘవరావు, జేసీ నాగలక్ష్మీ పాల్గొననున్నట్లు అకాడమీ ఛైర్మన్ శిద్ధా సుధీర్ కుమార్, అధ్యక్షులు అద్దంకి మురళీ కృష్ణ తెలియజేశారు. సాయంత్రం 6 గంటల నుంచి 9 గంటల వరకు జరుగుతాయి. తదనంతరం జరిగే ఈ ముగింపు కార్యక్రమంలో విజేతలకు జాయింట్ కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ మెమెంటోలు అందజేయనున్నారు.

ఇక వ్యవసాయ భారతం

- వ్యవసాయేతర రంగంలో పెట్టుబడులకు ఆహ్వానం
- పారిశ్రామిక వేత్తల సదస్సులో మాట్లాడిన కేంద్రమంత్రి గడ్కరీ
- ఉపాధి అవకాశాల కోసం మౌలిక వసతులు అత్యవసరం
- ఏకీకృత పన్ను విధానంతో ప్రజలందరికీ లాభం
- ఈ వే బిల్స్ విధానంతో సరుకురవాణా వేగవంతం
- జిఎస్టీ అమలులో సమస్యలు ప్రాథమికం మాత్రమే
- సమస్యలు అధిగమించేలా ఇప్పటికే ఆదేశాలు

ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం దేశీయ వ్యవసాయాన్ని ఆదుకుంటుందని, రైతులు పండించే పంటలకు మెరుగైన ధరలు అందించేందుకు కృషి చేస్తుందని చెప్పారు కేంద్ర రహదారి రవాణా, హైవేలు, షిప్పింగ్, నీటి వనరుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ. దేశీయ బడ్జెట్ ఈ వారంలోనే ప్రవేశ పెట్టేందుకు సన్నాహాలు పూర్తయిన తరుణంలో భారత దేశ నూతన ఆర్ధిక వ్యవస్థ బలోపేతంపై పలువురు వాణిజ్యవేత్తలు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని తన మనసులోని భావాలను పంచుకున్నారు. గ్రామీణ ఆర్ధిక వ్యవస్థను మరింతగా పెంచేందుకు వీలుగా గ్రామీణ భారతంలో అందునా వ్యవసాయం, మౌలిక వసతులు, నిర్మాణరంగాలతో పాటు అనుబంధ పరిశ్రమలలోనూ ప్రైవేటు పెట్టుబడులకు ప్రాముఖ్యత ఇవ్వనున్నట్టు చెప్పారు. వాణిజ్య అవసరాలతో పాటు మార్కెటింగ్ వ్యవస్థను వ్యవసాయ రంగంతో అనుసంధానించడం వల్ల మెరుగైన ఫలితాలను సాధించగలమని చెప్పారు. ఈ సందర్భంగా కేంద్రం బడ్జెట్‌పై పారిశ్రామికవేత్తలు, సీనియర్ బ్యాంకర్లు, మార్కెట్ నిపుణులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం చెప్పారు మంత్రి. కేంద్ర ప్రభుత్వం గత ఏడాది తీసుకువచ్చిన దేశ వ్యాప్తంగా ఏకీకృత పన్ను విధానంతో సరుకు రవాణా వేగవంతం అయిందని భావిస్తున్నారా?

గడ్కరీ: అవును. జిఎస్టీ అమలుతో, మేము ఇప్పటికే రాష్ట్రాలు విధిస్తున్న 22 పనున్నలతో పాటు మరి 17 పన్నులను రద్దు జరిగింది. దీంతో ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా మారింది. గతంలో వివిధ రాష్ట్రాల మధ్య ఉన్న పన్నుల భేదాలతో పాటు ఇతర మార్కెటింగ్ వ్యవస్థల కారణంగా కేవలం సరుకు రవాణ రంగంలోనే సంవత్సరం రూ .1 లక్ష కోట్లు ఆదాయాన్ని కోల్పోవలసి వచ్చేది. ఉదాహరణగా కేవలం ఢిల్లీకి ముంబై రహదారిపై వాహన రవాణ తీసుకోంటే, ఒక ట్రక్ ప్రయాణానికి కనీసంగా 40 గంటలు పడుతుంది. కానీ జిఎస్టీ తదుపరి ఈ వే బిల్స్ అందుబాటులోకి వచ్చాయి. టోల్ బూత్‌లలో ఏర్పాటు, ఎలక్ట్రానిక్ చెల్లింపులు ఏర్పాటు చేసాక వాహనాల నిలుపుదల జరగకపోవటంతో రవాణా సమయం బాగా తగ్గింది. సరుకు రవాణ వేగవంతం కావటం వల్ల అటు వాణిజ్య వర్గాలకు, ఇటు వినియోగదారులకు ప్రయోజనాలుంటాయి.

ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన ఈ వే బిల్లు విధానాన్ని అవగాహన చేసుకునేలోగా పాత విధానం కొనసాగించవచ్చుగా?

గడ్కరీ : లేదు ! అది సరికాదు. ఓ కొత్త విధానం తీసుకు వచ్చామంటే, ప్రారంభంలో కొన్ని సమస్యలు ఉంటాయి. వాటిని అధిగమించుకుంటూ



పోవాలి. జిఎస్టీ కౌన్సిల్ అన్ని వర్గాల నుండి వస్తున్న సలహాలను సూచలను, ముఖ్యంగా సమస్యల తీవ్రంగా పరిగణించి, పరిశీలిస్తుంది. అన్ని సమస్యలను పరిష్కరించడానికి కొంత సమయం పడుతుంది. ఇప్పటికే ఈ ప్రక్రియ ప్రారంభమైంది. నోట్ల రద్దు, జిఎస్టీలు గత ఏడాది కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన అతి పెద్ద ఆర్థిక సంస్కరణలు. వీటిని ప్రజల భాగస్వామ్యం తోనే విజ యవంతంగా సాధించగలిగామని నేను భావిస్తున్నాను. ఇంకా ఇది తొలి ప్రయత్నం మరిన్ని మెరుగులు దిద్దుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఉంది.

మహీంద్ర అండ్ మహీంద్ర మేనేజింగ్ డైరెక్టర్ పవన్ గోంక : సర్, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత మెరుగుపర్చడానికి తక్షణ మే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇవి దీర్ఘకాలిక చర్యలు కావట ం వల్ల అందరికీ ప్రయోజనకరం. మీరు బడ్జెట్ లో వీటిని ఎలా సమతు ల్యం చేస్తారు?

గడ్కరీ: గ్రామీణ భారతావనిలో ముఖ్యంగా వ్యవసాయ సంబంధిత ప్రాజెక్టులలో పెట్టుబడులు భారీగా రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇందుకు ప్రభుత్వ బడ్జెట్‌తో పాటు ప్రైవేట్, పబ్లిక్ భాగస్వామ్యం కూడా పెరగాల్పిన అవసరం ఉంది. వ్యవసాయ అనుబంధ పరిశ్రమలకు సరుకు రవాణ అత్యంత కీలకం. ఉత్పత్తుల సేకరణ కూడా ఓ పెద్ద పరిశ్రమ స్థాయిలోనే ఉంటుంది. . దీనిని సేకరించి పరిశ్రమకు రవాణా చేయాలి. ఇప్పటికే ప్రాథమికంగా 1,000 పరిశ్రమలు ప్రారంభమయ్యాయి. ప్రతి పరిశ్రమ కనీసంగా 200–250 కోట్ల రూపాయలు పెట్టుబడులుంటాయి. వీటి వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా కనీసం 5 మిలియన్ల మందికి కొత్తగా ఉద్యోగాలు, ఉపాధి కలుగుతుంది. ఈ తరహా పరిశ్రమలు వేగవంతంగా మరిన్ని వస్తే, ఖచ్చితంగా దేశంలో పెరిగిన దిగుమతులకు ప్రత్యామ్నాయం అవుతుంది., ఖర్చులు తగ్గటంతో పాటు కాలుష్యం–లేని పరిశ్రమగా ఉపాధి అవకాశాలు మెరుగు పరచుకుంటూ ముందుకు సాగవచ్చు.ఇక దేశంలో అత్యంత ప్రతిష్టా కరంగా కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న భారీ ప్రాజక్టులలో సాగర్ మాల ప్రాజెక్టు ఒకటి. ఇందుకు రూ 1.6 లక్షల కోట్లు కనీసంగా ఖర్చు అవుతాయి. గడచిన రెండు సంవత్సరాలలో తన పరిధిలోని శాఖల ద్వారా 40,000 మంది ప్రజలకు ఉపాధి కల్పించగలి గాం. ఇక రెండో దశలో మరో 60,000 మందికి ఉపాధి చూపించే ప్రక్రియ ప్రారంభమైంది. కేవలం జెన్పిటి లో రూ. లక్షల కోట్ల పెట్టుబడులను అం దుకుంటామన్న నమ్మకం నాకుంది. సాగర్ మాల ప్రాజెక్టు కింద అనేక పథ కాల ద్వారా, ఆధునిక ట్రౌలర్లు ప్రవేశపెట్టడంతో సహా, ఫిషింగ్ ఉత్పత్తి కనీ సం 5–6 సార్లు పెరుగుతుంది. సమస్యలను ఎక్కడికక్కడ గుర్తించి సత్వర పరిష్కారాలు తీసుకునే వీలూ కలుగుతుంది.

నిలీస్ షా, మేనేజింగ్ డైరెక్టర్, కోటాక్ మహీంద్రా బీఎస్ఈ : సరుకు రవాణా నౌక యజమాని భారతదేశానికి తన ఓడను తీసుకురావడానికి 5 శాతం జిఎస్టిని చెల్లించాల్సిన అవసరం ఉంది, కానీ ఇదే జిఎస్టీ విదేశీ ఓడ యజమానుల నుంచి మాత్రం వసూలు చేయటం లేదు. ఇది దేశీయ వాణిజ్యంపై అదనపు భారంగా పరిగణించాల్సిందే. ఇక రెండవ ప్రశ్న నిర్మాణ రంగంలోని కార్మికులు వివిధ ప్రాజెక్టులు మూసివేత కారణంగానో, వివాదాలతో ప్రారంభ జాప్యం కారణంగా చాలా నష్టపడ్డారు. వీటిని సరిదిద్దాల్సిన అవసరం ఉంది కదా?

గడ్కరీ: అవును మీరు చెవుతున్న మొదటి పాయింట్ సరైనది. నేను (ఫైనాన్స్ సెక్రటరీ హస్ముఖ్) ఆదియా–జీ మరియు ఓడల యజమాన్య కంపెనీలతో సమావేశమైనప్పుడు ఈ సమస్య నా దృష్టికి వచ్చింది. ఇక నేను మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటికి నిలిచిపో యిన ప్రాజెక్టులు 403 ఉన్నాయి. దీనికి 3.85 లక్షల కోట్ల రూపాయల ఖర్చు అవసరం. వివిధ జాతీయ బ్యాంకుల నుంచి మూడు లక్షల కోట్ల రూపాయలు రుణం జాతీయ ప్రధాన రహదారుల శాఖ రుణాల సేకరణ చేసింది. వీటిని 10 లక్షల కోట్లకు పెంచు కోవటం ద్వారా దేశంలో మెరుగైన రహదారుల నిర్మాణం చేయాలన్నది లక్ష్యంగా నిర్ణయించుకున్నాం. ఇందుకు ప్రజా భాగస్వామ్యం కోరాలని భావిస్తున్నానని, ఈ ప్రోజక్టులలో జర్నలిస్టులు, పోలీసులు ఇలా ఏవర్గ ప్రజలైనా పెట్టుబడులు పెట్టేందుకు ఆస్కారం ఉంది. ప్రజలు పెట్టే పెట్టుబడులకు బ్యాంకులు సాలుకు కేవలం 6% వడ్డీని మాత్రమే ఇస్తుండగా తాము 8% వడ్డీని ఇచ్చేందుకు నిర్ణయం తీసుకు న్నామన్నారు.

జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్, జెఎస్‌డిబ్ల్యు స్టీల్: ప్రభుత్వం, జి.టి.టి రిఫండ్స్, కాంట్రాక్టులకు చెల్లింపులు, వ్యాట్ రీఫండ్లు చెల్లింపులు జరిగాయికదా? ఈ ప్రభావం పాక్షికంగా అయినా బడ్జెట్‌పై ప్రభావితం చేసే అవకాశాలున్నాయి. మరి ఈ విషయంలో . బడ్జెట్‌లో మరిన్ని సరళీకరణలకు అవకాశం ఉందా?

గడ్కారీ: నిజానికి ఈ చెల్లింపులకు బడ్జెట్ కు ఎలాంటి సంబంధం లేదు. బిల్లు సమర్పించిన ఏ కాంట్రాక్టర్‌కయినా 24 గంటల్లో చెల్లింపులో 75% చెల్లించవలసి ఉంటుందని ఇప్పటికే ఆదేశాలు జారీ చేయటం జరిగింది. పారదర్శకంగా, అవినీతి రహితంగా నిర్ధిష్ట కాలవ్యవధిలో పనులు పూర్తి కావాలన్నది నా అభిలాష. కానీ ఒక్కోసారి నిధులు మంజూరైనా, ఇతర విషయాలకు అధికారులు ప్రాధాన్యత ఇవ్వడం వల్ల పెద్ద సమస్యలు వస్తుంటాయి. . దీంతో ఒకోసారి తీసుకున్న నిర్ణయానికి ట్రిబ్యునల్ లేదా కోర్టు నుండి తీర్పులను అందుకుంటే తప్ప పనులు ప్రారంభించలేని నిస్సహాయం. ప్రస్తుత చెల్లింపు విధానం సంపూర్ణంగా లేదని నేను అర్థం చేసుకున్నాను, ఈ విషయాన్ని నిశితంగా పరిశీలించి, చట్టంకు లోబడి, పనులు పూర్తయిన పెట్టుబడిదారులకు మరియు కాంట్రాక్టర్లకు సహాయం చేయడానికి ప్రయత్నించమని మా అధికారులకు ఆదేశాలిచ్చానని మీరు గమనించాలి.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044